
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

3-8-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 184 పేజీలు : 10+4 వెల : 6.50




మహిళా సాధికారతతోనే ప్రపంచ ఆర్థిక సమృద్ధి: మోడీ 5లో

మణిపూర్‌లో 3 నెలల్లో 30 మంది అదృశ్యం


ఇంత గందరగోళమా! సభ జరగనివ్వరా?

ఎంపీల ప్రవర్తనలో మార్పు వచ్చేదాకా లోక్‌సభలో అడుగుపెట్టబోనంటూ ఆవేదన వ్యక్తం చేసిన స్పీకర్ ఓం బిర్లా

# ఈ సభకు నేను రాను!



**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** మణిపూర్ అంశంతో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముందుకు సాగడం లేదు. ఈ తరుణంలో బుధవారం కూడా ఆందోళనలు కొన సాగాయి. అయితే ఈ వ్యవహారాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తీవ్రంగా పరిగణిం చారు. ఎంపీల ప్రవర్తనలో మార్పు వచ్చేంత వరకు తాను సభలో అడుగుపెట్ట బోనంటూ ప్రకటించారు ఆయన. ఓ వైపు అధికార పక్షం, మరోవైపు విపక్ష సభ్యు లపైనా స్పీకర్ ఓం బిర్లా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సభ కార్యకలాపాలు జరగకుండా ఇరు పక్షాలు వ్యవహరిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఈ క్రమంలో బుధవారం సెషన్‌కు కూడా ఆయన హాజరుకాలేదు. ఎంపీలు సభ గౌరవానికి అనుగుణంగా నడుచుకున్నప్పుడే తాను తిరిగి సభలో ≫2

# ఎమ్మెల్యేల ఆస్తులు 55 వేల కోట్లు పైనే..



అందరూ బిలియనీర్లే..

మొత్తం బిజెపి ఎమ్మెల్యేల ఆస్తులు 16,234 కోట్లు

కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 15,789 కోట్లు

వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు 3,379 కోట్లు

బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు 1,443 కోట్లు

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** దేశంలోని సంపన్నులైన ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు సుమారు 4వేలమందికిపైగా ఉన్న సంగతి తెలిసిందే. ఇపుడు వీరందరి వద్ద ఉన్న ఆస్తుల విలువ అక్షరాలా 55 వేల కోట్లరూ పాయలని తేలింది. ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఎడిఆర్ నేషనల్ ఎలక్షన్‌వాచ్, ఎన్ఇడబ్ల్యు సంస్థలు సంయుక్తంగా అధ్యయనంచేసిన నివేదికను తాజాగా విడుదలచేసారు. ఈ ఎమ్మెల్యేల్లో ఒక్క కర్ణాటక ఎమ్మెల్యేల ఆస్తుల విలువలే దేశంలోని మూడు రాష్ట్రాల వార్షిక బడ్జెట్ మొత్తం కలిపినా కూడా ఎక్కువగానే ఉన్నాయి. ఇక బిజెపి కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఎమ్మెల్యేల ≫2

# నేటి నుంచి మళ్లీ రైతు రుణమాఫీ



## నెలన్నరలోగా పూర్తి చేయాలని సిఎం కెసిఆర్ ఆదేశం

### మరో రూ.19 వేలకోట్లు రుణమాఫీ చేస్తాం

### కేంద్ర కక్షపూరిత వైఖరి వల్లే అమలులో జాప్యం

### స్పష్టం చేసిన ముఖ్యమంత్రి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు2:** తెలంగాణ రైతులకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు శుభవార్త తెలిపారు. రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని గురువారం(ఆగస్టు 3వ తేదీ) నుంచి పునః ప్రారంభించాలని ఆయన నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రైతాంగ సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఎన్ని కష్టాలొచ్చినా రైతులు సంక్షేమం కోసం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. కేంద్రం తీసుకున్న నోట్లరద్దు నిర్ణయం వల్ల ఏర్పడిన మందగమనం, కరోనా వల్ల సంభవించిన ఆర్థిక సమస్యలు,ఎఫ్ఆర్‌బిఎం నిధులను విడుదల చేయకుండా కేంద్రం, తెలంగాణ పట్ల అనుసరించిన కక్షపూరి త చర్యలు... తదితర కారణాల వల్ల ఆర్థికలోటుతో ఇన్నాళ్లు కొంత ఆలస్యమైందని సిఎం కెసిఆర్ తెలిపారు.తిరిగి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చక్కదిద్దుకున్న నేపథ్యంలో,రాష్ట్రంలో రైతు రుణమాఫీ కార్యక్రమానిన పునఃప్రారంభించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రగతి భవన్‌లో బుధవారం సిఎం కెసిఆర్ ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం, రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని కొనసాగించామని, కరోనా వంటి అనుకోని ఉపద్రవాల వల్ల.. కేంద్ర ప్రభుత్వం ఎఫ్ఆర్‌బిఎం నిధులో ఏకపక్షంగా కోత విధించడం,తెలంగాణకు విడుదల చేయాల్సిన నిధుల విషయంలో కక్షపూరితంగా వ్యవహరించడం వల్ల రైతు రుణమాఫీ కార్యక్రమంలో కొంతకాలం పాటు జాప్యం జరిగిందని వివరించారు. రైతులకు అందించాల్సిన రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ సాగునీరు వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం చిత్తశు ద్ధితో నిరాఘాటంగా కొనసాగిస్తూనే వస్తున్నదని తెలిపారు. ఇప్పటికే చెప్పినట్లు ఎన్ని కష్టాలు,నష్టాలు వచ్చినా ఆరునూరైనా రైతుల సంక్షే మాన్ని వ్యవసాయాభివృద్ధి కార్యాచరణను విస్మరించే ప్రసక్తేలేదన్నారు. పైగా వ్యవసాయాభివృద్ధి కోసం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ఏర్పాటు వంటి ఆదర్శవంతమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నామన్నారు. తద్వారా రైతు సాధికారత సాధించే వరకు వారిని ఆర్థికంగా ఉన్నతంగా తీర్చిదిద్దే వరకు విశ్రమించే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు. ఇప్పటికే అందించిన రుణమాఫీ పోను మరో 19వేల కోట్ల రూపాయల రుణమాఫీని రైతులకు అందించాల్సి ఉందని సిఎం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆగస్టు 3వ తేదీ నుంచి పునఃప్రారంభించాలని ఆర్థిక మంత్రి హరీశ్‌రావును,కార్యదర్శిరామకృష్ణారావును సిఎం ఆదేశించారు. రైతుబంధు తరహాలో విడతల వారీగా కొనసాగిస్తూ నెల 15 రోజుల్లో, సెప్టెంబర్ రెండో వారం వరకు,రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని సంపూ ర్ణంగా పూర్తి చేయాలని సిఎం కెసిఆర్ స్పష్టమైన ఆదేశాలిచ్చారు. సిఎం కెసిఆర్ వద్ద జరిగిన సమీక్షా సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు, సిఎం ముఖ్య సలహాదారు సోమేశ్‌కుమార్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, హెచ్ఎండిఏ ప్రిన్సిపల్ సెక్రటరీ అర్వింద్ కుమార్,వ్యవసాయ శాఖ మంత్రి రఘునందన్‌రావులు పాల్గొన్నారు. 2018 ఎన్నికల సందర్భంగా రూ.లక్ష లోపు రైతు రుణాలను మాఫీ చేస్తామని సిఎం కెసిఆర్ హామీ ≫2

# నేడు మోడీతో సంజయ్ భేటీ

## రేపు బాధ్యతల స్వీకారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు2:** ప్రధానమంత్రి నరేంద్రమోడీని బిజెపి నేత,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కలవనున్నారు. ఢిల్లీలో గురువారం ఉదయం 11 గంటలకు ఆయన మోడీతో భేటీ అవుతారు.4న ఉదయం ఢిల్లీలోని బిజెపి కేంద్ర కార్యాలయంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సంజ య్ బాధ్యతలు స్వీకరించారు, అనంతరం అదే రోజు మధ్యాహ్నం హైదరాబాద్‌కు వస్తారు. శంషాబాద్ విమానాశ్రయంలో బండి సంజయ్‌కు పార్టీ నేతలు,కార్యకర్తలు ఘనస్వాగతం పలుకుతారు. ఆ తర్వాత శంషాబాద్‌లోని ఓఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్‌లో ఆయన పాల్గొంటారు. ఈ కార్యక్ర మానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు,కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో పాటు పలువురు ముఖ్యనేతలు హాజరవుతారు.

# బిజెపిలోకి జయసుధ

## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన తరుణ్‌చుగ్



బుధవారం న్యూఢిల్లీలో జయసుధకు బిజెపి సభ్యత్వాని అందజేస్తున్న తరుణ్‌చుగ్, కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** ప్రముఖ నటి, మాజీ ఎమ్మెల్యే జయసుధ బిజెపిలో చేరారు. బుధవారం ఢిల్లీలో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్ జయసుధకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ ఉన్నారు. ఈ సందర్భంగా జయసుధ మాట్లాడుతూ గత యేడదిగా బిజెపి నేతలతో సంప్రదింపులు జరుపుతున్నానని ≫2



## కాంగ్రెస్‌లో 'జూపల్లి' చేరిక

# వాయిదా

## అధిష్ఠానం బిజీయే కారణం!


**హైదరాబాద్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** న్యూఢిల్లీలో కాంగ్రెస్ పార్టీలో జూపెల్లి కృష్ణారావు చేరిక వాయి దా పడింది.బుధవారం ఆయన ఢిల్లీలో లాంఛ నంగా చేరడానికి సిద్ధమైనారు. ఆయన అను చరులకు ఈమేరకు సమాచారం అందించిది. కొల్లాపూర్‌లో బహిరంగసభ పెట్టి అట్టహాసంగా చేరాలని జూపల్లి కృష్ణారావు భావించారు. ఖమ్మంలో పొంగులేటి చేరిక, భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు సభలో చేరాలని తొలుత ఎఐసిసి జూపల్లిని కాంగ్రెస్ అధిష్ఠానం సూచిం చింది.ఈ ప్రతిపాదనకు ఆయన ససే మిరా అన్నారు. కొల్లాపూర్‌లో సభ పెట్టి ≫2

# నేటి నుంచి అసెంబ్లీ

## వ్యూహ, ప్రతివ్యూహాలతో అధికార, విపక్షాలు రెడీ

### ఆర్టీసీ విలీనం, టిమ్స్ బిల్లులను ప్రవేశపెట్టనున్న సర్కార్

### కౌన్సిల్‌లో వరదలపై నేడు ప్రత్యేక చర్చ




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు2:** తెలంగాణ శాసనసభ, శాసనమండలి సమావేశాలు గురువారం(ఆగస్టు 3వ తేదీ) నుంచి ప్రారంభం కానున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ సభలో ఇరుకున పెట్టేందుకు అధి కార,ప్రతిపక్ష పార్టీలు ఎత్తుకు పైఎత్తులతో సిద్ధమవుతున్నాయి. ఈ విడత.... మూడు... నాలుగు రోజులు సమావేశాలు ఉండొచ్చని భావిస్తున్నారు. బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 12న ముగిశాయి. ఆరు నెలల్లో కనీసం ఒకసారి సమావే శాలు నిర్వహించాల్సి ఉన్నందున... గురువారం నుంచి జరిపేందుకు ఏర్పాట్లు చేశారు. గురువారం ఉదయం 11-30 అసెంబ్లీ,మండలి సమావేశాలు ప్రారం భం కానున్నాయి. గురువారం ఉదయం అసెంబ్లీలో కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే జి.సాయన్నకు సంతాపం వ్యక్తం చేయనున్నారు. ఈ సంతాప తీర్మా నాన్ని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సభలో ప్రవేశపెట్టనున్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం బిఏసీ సమావేశం జరగనుంది. అందులో సమావేశాలు ఎన్ని రోజులు జరపాలనే అంశం ఖరారు కానుంది. మూడు,నాలుగు రోజులు అసెంబ్లీ సమావేశాలు ఉండొచ్చని భావిస్తున్నారు. ఎన్నికలు నవంబర్ లేదా డిసెంబర్‌లో జరిగే అవకాశం ఉంది. ఫలితంగా ఇవే చివరి సమావేశాలని భావిస్తున్నారు. ఇప్పటికే రాజకీయ వ్యూహాలతో ప్రజల్లోకి వెళ్తున్న బిఆర్ఎస్,కాంగ్రెస్,బిజెపి..అసెంబ్లీ,మండలిలోనూ దూకుడుగా వెళ్లేం దుకు కసరత్తు చేస్తున్నాయి. వివిధ అంశాలపై ప్రభుత్వాన్ని నిలిదీసి ఇరుకున పెట్టాలని కాంగ్రెస్,బిజెపి వ్యూహరచన కాగా... విపక్షాల ఎత్తులను తిప్పికొట్టడం తో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సభా వేదికగా ప్రజలు ముం దుంచాలని అధికార పార్టీ ప్రతివ్యూహం రూపొందించుకుంది. భారీ వర్షాలు, వరదలకు ప్రాణ,పంట నష్టం, ధరణి,డబుల్ బెడ్ రూం ఇళ్ల కేటయిం పు వంటి అంశాలను ప్రస్తావించాలని ప్రతిపక్షాలు ప్రణాళిక ≫2

# ముందస్తు 'మందు'

## ఆగస్టులోనే మద్యం షాపుల 'డ్రా'

### గౌడలకు15%, ఎస్సీలకు 10%, గిరిజనులకు 5% దుకాణాలు

### ఎన్నికల ప్రకటనలోగా షాపుల కేటాయింపు పూర్తి



**హైదరబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త :** ముందస్తు ఎన్నికలు తరుచూ అంటూ వుంటాం.. ఎన్నికలకు ఇంధనం గా ఉండే మద్యం కూడా ముందస్తుగా సిద్ధమైంది.శాసనసభ ఎన్నికల దృష్ట్యా ఆగస్టులోనే మద్యం షాపుల టెండర్ నిర్వహిస్తున్నారు.2023-25 సంవత్సరంకు గాను తెలంగాణలో మద్యం దుకాణాల లైసెన్సుల జారీకి ముందస్తుగా శుక్రవారం నోటిఫికేషన్ వెలువడుతున్నది. మద్యం షాపులు జనరల్ కేటగిరితో పాటు కొన్ని సామాజిక వర్గాలకు రిజర్వేషన్ ప్రాతిపదికన ఎ4 షాపులుగా గుర్తించి కేటాయింపు కోసం షెడ్యూల్ ను చీఫ్ సెక్రటరీ అండ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ టు గవర్నమెంట్ విడుదల చేశారు. గురువారం జిల్లా కలెక్టర్లు డ్రా ద్వారా గౌడ, ఎస్సీ ఎస్టీ వారికి కేటాయించే దుకాణాలను గుర్తిస్తారు. గౌడ కులంకు 15శాతం ఎస్సీలకు 10శాతం గిరిజనులకు 5శాతం దుకాణాలు కేటాయిస్తూ జివో ఎం ఎస్ 88 ని బుధవారం రాష్ట్రప్రభుత్వం విడుదల చేసింది. ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లైసెన్స్‌గడువు నవంబర్ 30తో ముగి సిపోనున్నది. డిసెంబర్‌లో కొత్త మద్యం దుకాణాల ఏర్పాటుకు కొత్తలైసెన్స్‌దారులను లాటరీ విధానంలో ఎంపిక చేయనున్నది. రాష్ట్రంలో 2620 మద్యం దుకాణాలు ప్రస్తుతం వ్యాపారాలను నిర్వహిస్తున్నాయి. శాసనసభ ఎన్నికల ప్రకటన వస్తే టెండర్ ప్రక్రియ నిర్వహించడం కష్టంగా మారుతుందని అధికారులు ముందుగా మద్యం దుకాణాల కేటాయింపు చేస్తున్నారు.రిటైల్ షాపులు ఐదు వేల జనాభాకలిగి ఉన్న జనవాసంలో నిర్వహిస్తే 50 లక్షల రూపాయలు ఎక్సైజ్ టాక్స్ కట్టాలి. 50వేల జనాభాలోపు వుండే వూళ్ళలో షాపు నిర్వహించే వాళ్ళు సంవత్సరానికి 55 లక్షల రూపాయలు ఎక్సైజ్ పన్ను ≫2

# బాధితులను ఆదుకుంటాం



వరంగల్‌లో బుధవారం వరద బాధితులను ఓదార్చుతున్న గవర్నర్ తమిళిసై

### వరంగల్, హన్మకొండలో ముంపు ప్రాంతాలను పరిశీలించిన గవర్నర్ తమిళిసై

### రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా సహాయ, సహకారాలు

**ప్రభాతవార్త-హన్మకొండ:** వరంగల్ జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలను తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళిసైసౌందర్యరాజన్ బుధవారం ముంపు ప్రాంతాలను పర్యటించి పరిశీలించారు. గవర్నర్ పరిశీలించిన ప్రాంతాలు జవహర్ నగర్, నయీమ్ నగర్, భద్రకాళీ బండ్, ఎన్టీఆర్ నగర్,ఎన్ఎన్‌నగర్ ప్రాంతాలను పర్యటించి ≫2

# 57 క్రికెట్ క్లబ్బులపై వేటు

## హెచ్‌సిఎలో ప్రక్షాళన షురూ

### అవినీతి చిట్టాను లాగిన జస్టిస్ లావు నాగేశ్వరరావు కమిటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు2:** గత కొంతకాలంగా తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న హైదరాబాద్ క్రికెట్ అసోసియే షన్‌లో ప్రక్షాళన మొదలైంది. ఇందులో భాగంగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి,హెచ్‌సిఏ ఏకసభ్య కమిటీ సభ్యుడు లావు నాగేశ్వరరావు తన పని ప్రారంభించారు. బహుళ క్లబ్‌లతో హెచ్‌సిఏను శాసిస్తున్న క్రికెట్ పెద్దలకు సుప్రీంకోర్టు గట్టిగానే షాక్ ఇచ్చింది. ఇందులో భాగంగా.. పరస్పరవిరుద్ధ ప్రయోజనా లు ఉన్న హెచ్‌సిఏ పరిధిలోని 57 ≫2



గురుగ్రామ్‌లో ఆందోళనకారుల ఆగ్రహానికి దగ్ధమైన దుకాణాలు

# ఎమ్మెల్యేల ఆస్తులు 55 వేల కోట్లు పైనే..

≫ ఆస్తుల మొత్తం విలువలు 32 వేలకోట్లకుపైగానే ఉనర్నాయి. దేశంలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఎన్నికల సంఘానికి అందించిన అఫిడవిట్‌లలో పొందుపరిచిన సమాచారం ఆధారంగానే ఈ నివేదికలనుక్రోడీకరించారు. మొత్తం 28 రాష్ట్రాలు, అసెంబ్లీలు ఉన్న రెండు కేంద్రపాలితప్రాంతాల్లోని ఎమ్మెల్యేల సమాచారంతో ఈ నివేదిక విడుదలయింది. మొత్తం 84 రాజకీయ పార్టీలకు చెందిన 4033 మంది ఎమ్మెల్యేల్లో సిట్టింగ్‌లుగా ఉన్న 4001 మంది అఫిడవిట్లను పరిశీలిస్తే ఆశ్చర్యకరమైన ఆస్తులవివరాలు వెల్లడి అయ్యాయి. వీరి మొత్తం ఆస్తులు విలువ 54,545 వేలకోట్లుకాగా ఎమ్మెల్యేల సగటు ఆస్తివిలువలు 13.63 కోట్లుగా ఉంది. మొత్తం ఎమ్మెల్యేల ఆస్తుల్లో సగానికిపైగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, విపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీల ఎమ్మెల్యేలవేనని తేల్చింది. ఈ రెండుపార్టీలకు చెందిన ఎమ్మెల్యేలకు మొత్తం 32,032 కోట్ల ఆస్తులున్నాయి. మొత్తం ఎమ్మెల్యేల ఆస్తుల్లో 58.73 శాతం బిజెపి,కాంగ్రెస్ పార్టీలవేకాగా బిజెపి కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఆస్తుల విలువ సిక్కింలో బడ్జెట్ 11,807 కోట్లు, మిజోరమ్‌బడ్జెట్ 14,210 కోట్లు బడ్జెట్లు కంటే ఎక్కువ ఉన్నట్లు తేలింది. ఇక మొత్తం ఆస్తుల విలువను చూస్తే నాగాలాండ్, మిజోరమ్, సిక్కిం రాష్ట్రాల్లోని తాజా బడ్జెట్‌కంటే ఎక్కువ ఉంది. ఈ మూడు రాష్ట్రాల వార్షిక బడ్జెట్ మొత్తం కలిపినా 49,103 కోట్లుమాత్రమేనని ఎడిఆర్ స్పష్టంచేసింది. దేశంలో అత్యధిక ఆస్తులున్న ఎమ్మెల్యే రాష్ట్రంగా కాంగ్రెస్‌పాలిత కర్ణాటక ఎక్కువగా ఉంది.మొత్తం 14,359 కోట్లుగా ఎమ్మెల్యేల ఆస్తులున్నాయి. ఇక త్రిపురలో అతితక్కువ ఆస్తులు ఉన్న ఎమ్మెల్యేల రాష్ట్రంగా నిలిచింది. ఇక్కడ మొత్తం 90 కోట్లుమాత్రమే ఉన్నట్లు తేల్చింది. ఇక కర్ణాటక ఎమ్మెల్యేల ఆస్తుల విలువలు మిజోరం, సిక్కిం రాష్ట్రాల బడ్జెట్‌కంటే ఎక్కువ ఉన్నట్లు ఎడిఆర్ నివేదికలోపొందుపరిచారు. ఎమ్మెల్యేల మొత్తం ఆస్తుల్లో కర్ణాటక సభ్యుల వాటాయే 26శాతంగా ఉంది. ఇక రాజస్థాన్, పంజాబ్, బీహార్,బెంగాల్, అరుణాచల్‌ప్రదేశ్, ఢిల్లీ, ఒడిశా, అస్సాం ఛత్తీస్‌గఢ్, కేరళ, హిమాచల్‌ప్రదేశ్, గోవా, ఉత్తరాఖండ్, మేఘాలయ సిక్కిం, నాగాలాండ్, జార్ఖండ్, మిజోరమ్, మణిపూర్, త్రిపుర, పుదుచ్చేరి వంటి 21 రాష్ట్రాల ఎమ్మెల్యేల మొత్తం ఆస్తులకంటే కర్ణాటక ఎమ్మెల్యేల ఆస్తులే ఎక్కువ అని తేలింది. 21 రాష్ట్రాల ఎమ్మెల్యేల ఆస్తుల విలువ 13,976 కోట్లు మాత్రమేనని నిర్ధారించింది.

కర్ణాటకలో 223 మందిఎమ్మెల్యేలుంటే 14,359 కోట్లు ఆస్తులతో అగ్రస్థానంలో ఉంది.రెండోస్థానంలో 284 మంది ఎమ్మెల్యేలున్న మహారాష్ట్ర 6679 కోట్లుతో ఉంది.యమూడోస్థానంలో ఉన్న 175 మంది ఎమ్మెల్యేల ఆర్ధప్రదేశ్ 4914 కోట్లతో ఉంది. ఇక చివరి మూడు స్థానాల్లో మణిపూర్, మిజోరం, త్రిపురలునిలిచాయి. 60స్థానాలున్న మణిపూర్‌లో ఎమ్మెల్యేల మొత్తం ఆస్తులు రూ.225 కోట్లు, 40 మంది స్థానాలున్న మిజోరమ్ ఎమ్మెల్యేల ఆస్తులు 190 కోట్లు, 59 స్థానాలున్న త్రిపుర ఎమ్మెల్యేల ఆస్తులు 90 కోట్లుగా ఉన్నట్లు ఎడిఆర్ వెల్లడించింది.

దేశంలో ఉన్న పార్టీల ఆధారంగా ఎమ్మెల్యే లెక్కలు కూడా ఎడిఆర్ విడుదలచేసింది. వీటిలో 1356 మంది ఉన్న బిజెపి ఎమ్మెల్యేల ఆస్తులు 16,234 కోట్లుగా ఉంది. 719 మంది ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఆస్తులు 15,798 కోట్లుగా ఉన్నాయి. ఇక146 మంది వైసిపి ఎమ్మెల్యేల ఆస్తులు 3379 కోట్లుకాగా 131 మంది ఎమ్మెల్యేలున్న డిఎంకెపార్టీ సభ్యుల ఆస్తులు 1663 కోట్లు అని తేల్చింది. 103 మంది ఉన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేల మొత్తం ఆస్తులు 1443 కోట్లుగా ఉన్నట్లు ఎడిఆర్నివేదిక వెల్లడించింది.

# నేటి నుంచి మళ్లీ రైతు రుణమాఫీ

≫ ఇచ్చారు. ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నామని, కొంత మేర రుణాలు మాఫీ చేశామని ఈ సందర్భంగా సిఎం స్పష్టం చేశారు.

**ప్రతిపక్షాల మాటలను రైతులు విశ్వసించలేదు: మంత్రి నిరంజన్‌రెడ్డి**

రుణమాఫీ విషయంలో రైతులను మభ్యపెట్టేంద ుకు విపక్షాలు ప్రయత్నించినా తమకు ఇన్ని చేసిన సిఎం కెసిఆర్ రుణమాఫీ చేస్తారని, వారి మాటలను విశ్వసించలేదని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఆగస్టు 3వ తేదీ నుంచి రుణమాఫీ ప్రక్రియ పునఃప్రారంభించాలని సిఎం కెసిఆర్ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో మంత్రి స్పందించారు. రైతుల రుణమాఫీకి ఆదేశాలిచ్చిన సిఎం కెసిఆర్ రైతుబిడ్డగా... రైతుల మంత్రిగా... రైతుల పక్షాన ఓ ప్రకటనలో హృదయ పూర్వక ధన్యవాదలు తెలియజేశారు.ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో రుణమాఫీ ఆలస్యమైందన్నారు. కరోనా మూలంగా లక్ష కోట్ల రూపాయల ఆదాయం రాష్ట్రం నష్టపోయిందని చెప్పారు.

## 'రుషికొండ' తవ్వకాలపై

# హైకోర్టు విచారణ

**విజయవాడ,ఆగస్టు 2,ప్రభాత వార్త ప్రతినిధి:** విశాఖలోని రుషికొండ అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో ఈ రోజు విచారణ జరిగింది.రుషికొండ అక్రమ తవ్వకాల అభియోగంపై విచారణకు నియమించిన కమిటీ నివేదికను పరిశీలించిన తరువాతనే ఉల్లంఘన జరిగిందనే అంశంపై స్పష్టత వస్తోందని హైకోర్టు అభిప్రాయపడింవది.ఈ నివేదిక ఆధారంగా పరిశీలించి ఉల్లంఘన జరిగితే సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కేంద్ర పర్యావరణ అటవీ,మం త్రిత్వ శాఖను ఆదేశిస్తామమని ధర్మాసనం తెలిపింది.రుషికొండలో నిర్మాణాలు పరిమితం కావాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ వ్యవహారంపై తగిన ఉత్తర్వులు ఇచ్చేందుకు విచారణను ధర్మాసనం వాయిదా వేసింది.

# నేటి నుంచి అసెంబ్లీ

≫ చేసుకున్నాయి. మరోవైపు ఉచిత విద్యుత్‌పై కాంగ్రెస్ వైఖరి, రాష్ట్రానికి కేంద్ర సాయం వంటి అంశాలను లేవనెత్తి విపక్షాలపై ఎదురుదాడికి అధికార పార్టీ సిద్ధమవుతోంది. మూడు,నాలుగు రోజుల పాటు గత సమావేశాలకు భిన్నంగా వాడివేడిగా జరిగే అవకాశం కనిపిస్తోంది. గవర్నర్ తప్పి పంపిన నాలుగు బిల్లులను మళ్లీ సభలో పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ చర్చ సందర్భంగా కేంద్రం,బిజెపి వైఖరిపై ధ్వజమెత్తాలని బిఆర్ఎస్ భావిస్తోంది. వరదలు,వర్షాల పరిస్థితులపై గురువారం శాసనమండలిలో స్వల్పకాలిక వ్యవధి కింద చర్చ జరుగనుంది.

**ఆర్టీసి విలీనం, టిమ్స్ ఆసుపత్రుల బిల్లులను ప్రవేశపెట్టనున్న సర్కార్**

ప్రభుత్వంలో ఆర్టీసి విలీనం, టిమ్స్ ఆసుపత్రుల బిల్లులను కూడా ఈ సమావేశాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. సమావేశాల నిర్వహణపై అసెంబ్లీ స్పీకర్, శాసనమండలి చైర్మన్ అధికారులతో ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. ఉన్నతాధికారులు అందుబాటులో ఉండాలని, సభ్యులు అడిగిన వివరాలను వీలైనంత త్వరగా ఇవ్వాలని స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వానికి మంత్రివర్గ సమావేశాలు మళ్లీ జరగడానికి అవకాశం ఉన్నా...గురువారం నుంచి జరిగే శాసనసభ సమావేశాలే చివరివి కానున్నాయి. సెప్టెంబర్ రెండు లేదా మూడో వారం నుంచి ఎన్నికల ప్రక్రియ పూర్తి స్థాయిలో ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆగస్టు 18 తర్వాత ఏ రోజైనా బిఆర్ఎస్ తన మొదటి విడత అభ్యర్థులను ప్రకటించవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. 85 నుంచి 90 స్థానాలకు ఒకేసారి అభ్యర్థులను ప్రకటించనున్నారు. నిర్ణయం తీసుకోలేకమ కొంతకాలం వేచి చూసే స్థానాలు తప్ప.... మిగిలిన నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది.

# ముందస్తు 'మందు'

≫ ప్రభుత్వంకు చెల్లించాల్సి వుంటుంది. లక్షల లోపు జనభా వుండే పట్టణాలలో మద్యంషాపు యజమాని 60 లక్షల రూపాయలు టాక్స్ చెల్లించాలి. ఐదులక్షల జనాభాలోపు వుండే పట్టణాలలో రూ 65 లక్షల టాక్స్ చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. 20లక్షలలోపు జనాబా వుండే నగరాలలో రూ .85 లక్షల టాక్స్ చెల్లించాలి. 20లక్షలకు పైగా జనాభా ఉండే నగరాలలో కోటి పదిలక్షల రూపాయల ఎక్సైజ్ పన్ను చెల్లించాలని ప్రభుత్వం నిర్దేశించింది. దరఖాస్తు చేసుకొనే వారు విధిగా రెండు లక్షల రూపాయలు దరఖాస్తు రుసుము చెల్లించాల్సి వుంటుంది. ఆగస్టు 4 తేదిన నోటిఫికేషన్ విడుదల టెండర్ నోటిఫికేషన్ విడుదల కాగానే దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం అవుతుంది. ఆగస్టు 18 సాయంత్రం 6 గంటల వరకు ప్రభుత్వపనిదినాలలో దరఖాస్తులు సమర్పించాల్సి వుంటుంది.21న డ్రా తీసి షాపుల లైసెన్స్ ఇస్తారు. 21నుంచి 22లోగా రీటైల్‌షాపు ఎక్సైజ్ పన్ను చెల్లించాల్సి వుంటుంది. నవంబర్ 30న కొత్తగా దుకాణాలు పొందినవారికి మద్యం విడుద చేస్తారు.డిసెంబర్ 1న కొత్త దుకాణాలు వ్యాపారం చేసుకోవచ్చును. గత నోటిఫికేషన్‌లో తిరిగి ఇవ్వని దరఖాస్తు ఫీజు కింద రూ1350 కోట్లు, దుకాణాల లైసెన్స్ ఫీజుకింద దాదాపు రూ 3500 కోట్లు ప్రభుత్వంకు ఆదాయం వచ్చింది. ఈ సారి అంతే మొత్తం ఆదాయం వచ్చే అవకాశం వుంటుందని ఎక్సైజ్ అధికారులు భావిస్తున్నారు.పొరుగు రాష్ట్రాలతో పోల్చితే తెలంగాణలో మద్యం ధరలు 20 నుంచి 30శాతం అధికంగా వుండటంతో పొరుగు రాష్ట్రాలనుంచి మద్యం అక్రమంగా వస్తున్నది. కొంత మంది మద్యంను అక్రమంగా తీసుకొచ్చిఇక్కడ విక్రయిస్తున్నారు . దీనితో ఆదాయం పడిపోతున్నదని ఎక్సైజ్ అధికారులు అంటున్నారు. ఇటీవల ఎక్సైజ్ మంత్రి కూడా పొరుగు రాష్ట్రాలనుంచి క్వార్టర్ బాటిల్ తీసుకొచ్చిన కూడా కఠినంగాశిక్షలు వేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో రోజుకు సగటున 103 కోట్ల రూపాయల విలువగల మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. అక్రమ మద్యం, గుడుంబా యథేచ్ఛగా వస్తుండటంతో మిగితాది అటువైపు వెళ్ళతున్నదని నిఘావర్గాల అంచనా. అక్రమమద్యంరాష్ట్రంలోకి ప్రవహిం చకపోతే రోజుకుసగటున రూ. 125 కోట్ల మద్యం విక్రయాలు జరిగేవని ఎక్సైజ్ అధికారులు అంటున్నారు. గుడుంబానుపొరుగురాష్ట్రం మద్యం, గంజాయి, డ్రగ్స్ కట్టడి చేస్తే మద్యం అమ్మకాలు అభిలాషణీయమైన రీతిలో పెరిగే అవకాశం వుంటుంది. ప్రభుత్వ ఖజానాకు ఆదాయం కూడా పెరుగుతుంది. ప్రభుత్వ ఆదాయంకు గండి కొట్టే వారి పట్ల కఠినంగా వుండాలని డిజిపితో జరిగిన సమీక్షలో కూడా నిర్ణయించారు. 2014 నుంచి ఇప్పటి వరకు 27883 మందిపై అక్రమ మద్యం రవాణా కేసులు నమోదు చేవారు. ఇందులో 161 మంది పొరుగు రాష్ట్రాల వారు వున్నారు. 15 మంది పై పిడి చట్టం ప్రయోగం చేశారు.

# ఈ సభకు నేను రాను!

≫ అడుగుపెడతానంటూ ప్రటించారాయన. ఇక మణిపూర్ నినాదాల మధ్యే బుధవారం లోక్‌సభ జరగలేదు. గురువారానికి సభ వాయిదా పడింది. మణిపూర్ అంశంపై సుదీర్ఘ చర్చ జరగాలని రూల్ 267 ప్రధాని మోడీ మాట్లాడాలని విపక్ష సభ్యులు డిమాండ్ చేస్తుండగా, స్వల్ప కాలిక చర్చతో రూల్ 176 సరిపెడతామని, అదీ కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడతారంటూ కేంద్రం చెబుతోంది. మణిపూర్ అల్లర్లపైనా, హర్యానా హింసాకాండపైనా ప్రతిపక్షం పట్టుబడుతున్న సంగతి తెలిసిందే.ప్రత్యేకించి మణిపూర్ హింసాకాండపై ప్రధాని మోడీ నోరువిప్పాలని, ఆయన సభకు వచ్చి మాట్లాడాలని విపక్ష కూటమి ఇండియా డిమాండ్‌చేస్తోంది. వర్షాకాల సమావేశాలుప్రారంభం అయినప్పటినుంచి సభా సమావేశాలు సజావుగా సాగిన సందర్భాలు లేవు. దీనితో తీవ్ర అసహనం, ఉద్వేగానికి లోనయిన స్పీకర్ సభలో సామరస్య వాతావరణం ఏర్పడేంతవరకూ తాను సభకు హాజరుకానని స్పష్టంచేసారు. అందుకు తగినట్లుగానే బుధవారం లోక్‌సభ సమావేశాలకు స్పీకర్ హాజరుకాలేదు. బిగ్గరగా నినాదాలు కొనసాగాయి. దీనితో మధ్యాహ్నం రెండు గంటలవరకూ సభను వాయిదావేసారు. మళ్లీ అదేపరిస్థితి కొనసాగించడంతో చివరకు గురువారానికి వాయిదాపడింది. మణిపూర్ సంఘటనలపైనే విపక్షాలు ప్రభుత్వపరంగా సమగ్ర చర్చకు అనుమతించాలని, ప్రధానిమోడీ ప్రకటన చేయాలని పట్టుబడుతున్నాయి. బిజెపి సభ్యుడు కిరిట్‌సోలంకి మాట్లాడుతూ ప్రతిపక్ష సభ్యులు సభ హుందా తనాన్ని గౌరవాన్ని పరిరక్షించాలని పదేపదే కోరారు. అయినా కూడా నిరసనల హోరు కొనసాగడంతో సభను వాయిదావేసారు. వాస్తవానికి ఢిల్లీ ప్రభుత్వ సేవలు అధికారుల బదలీలకు సంబంధించిన సవరణ బిల్లు ఆమోదం పొందాల్సి ఉంది. సభ వాయిదాపడటంతో వోటింగ్, బిల్లుపై చర్చ జరగలేదు. అధికార, విపక్ష సభ్యుల వైఖరికి స్పీకర్ ఓంబిర్లా మనసు నొచ్చుకున్నారని తెలుస్తోంది. బిల్లుల ఆమోదంపరంగా మంగళవారం లోక్‌సభలో జరిగిన సంఘటనలపై ఆయన కలతచెందారని నాయకులు చెపుతున్నారు. గతజులై 20వ తేదీనుంచి సమావేశాలుప్రారంభించినప్పటినుంచి విపక్ష సభ్యులు, ఆఅధికార పక్ష సభ్యుల వైఖరిపై ఓంబిర్లా ఎంతో వ్యాకులత చెందారని ఈ సమాచారం ఉభయులకు కూడా చేరవేసినట్లు లోక్‌సభ సెక్రేరియట్ వర్గాలు తెలిపాయి. నిరసనలు ఎంతకీ తగ్గకపోవడం సభ్యుల వైఖతికి అసహనం వ్యక్తంచేసిన ఓంబిర్లా సభ్యుల వైఖరి మారనంతవరకూ కూడా తాను సభా కార్యక్రమాలకు హాజరుకానని స్పష్టంచేసారు.



వరంగల్‌లో బుధవారం వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న గవర్నర్ తమిళిసై

# బాధితులను ఆదుకుంటాం

≫ నష్టం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జవహర్ నగర్‌లో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గవర్నర్ డాక్టర్ తమిళ సౌందర్య రాజన్ మాట్లాడుతూ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు వరంగల్,హనుమకొండ ప్రాంతాలలో అనేక లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యాయని ఈ ప్రాంతాలలోని ప్రజలు ఆదుకునేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని స్థానిక రెడ్ క్రాస్ సొసైటీ అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలియజేశానని ఆమె అన్నారు.ఇది చాలా దురదృష్టకరం అనేక ముంపు ప్రాంతాలలో దెబ్బతిన్న రోడ్డు,డ్రైనేజీ వ్యవస్థ వెంటనే పునరుద్ధరించుటకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ ప్రాంతంలోని ప్రజలకు రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని ఆమె అన్నారు.అయితే భారీ వర్షాలకు ముంపు గురికాకుండా ఈ ప్రాంతాలలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి తగిన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వానికి సూచించనున్నట్లు ఆమె అన్నారు.వరదలు వచ్చినప్పుడు లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసే విధంగా,వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించుటకు స్వచ్ఛంధ సంస్థలు ముందుకు రావాలని ఆమె కోరారు.ప్రజలకు నిత్యవసర సరుకులు ఆహారం అందించడానికి రెడ్‌క్రాస్ సొసైటీ స్థానిక అధికారులు తగిన చర్యలు చేపట్టనున్నట్లు గవర్నర్ తెలిపారు.ముంపు ప్రాంతాలలో ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ముంపు ప్రాంతాలలో ఇప్పటికే కేంద్ర బృందం పరిశీలించినట్టు ఆమె తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో కమిషనర్ రిజ్వానా భాషా, వరంగల్ రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, ఈవి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**గవర్నర్‌కు ఘన స్వాగతం**

తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళ సౌందర్య రాజన్ బుధవారం వరంగల్ పర్యటన సందర్భంగా ఉదయం 8:30 గంటలకు స్థానిక నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎన్ఐటి)కి చేరుకున్నారు.ఈ సందర్భంగా గవర్నర్‌కు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రవీణ్య, కమిషనర్ షేక్ రిజ్వానా భాషా, ఆర్డీవోలు రమేష్ కుమార్, వాసు చంద్ర గవర్నర్‌కు ఘన స్వాగతం పలికారు.

## వారం - వర్జ్యం

**3-8-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పుష్యమి
విదియ రా.07-39; ధనిష్ఠ మ.01-38
వర్జ్యం రా.08-20 ల 09-49
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** రుణాలు తీరుస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**వృషభం:** కుటుంబ ఖర్చులు అధికం. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం.

**మిథునం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. రుణాలు లభిస్తాయి.

**కర్కాటకం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**సింహం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థికాభివృద్ధి బాగుంటుంది.

**కన్య:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. కొత్త విషయాలు తెలుసుకుంటారు.

**తుల:** విలువైన వస్తువులు కొనుగోలు. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**వృశ్చికం:** ఆకస్మిక ధన యోగం. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**ధనుస్సు:** సామాన్యంగా ఉంటుంది. ప్రతికూలతలున్నా పనులు పూర్తి.

**మకరం:** దేశ సంచారం చేస్తారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కుంభం:** ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి. ప్రయాణ సూచనలున్నాయి.

**మీనం:** కొన్ని చోట్ల స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి. సామాన్యంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 57 క్రికెట్ క్లబ్బులపై వేటు

≫ క్రికెట్ క్లబ్స్‌పై వేటు వేసింది. పలు అక్రమాలకు పాల్పడ్డ నేపథ్యంలో ఈ క్లబ్స్‌పై కమిటీ వేసింది. 80 క్లబ్బులను తమ ఆధీనంలో పెట్టుకున్న 12 మంది గుర్తించి.... ఆ 12 మందితో పాలు వారి కుటుంబ సభ్యులు హెచ్‌సిఏ ఎన్నికలను ప్రభావితం చేస్తున్నట్లు గుర్తించారు. అందుకోసమే... హెచ్‌సిఏ ఎన్నికల్లో పోటీ చేయకుండా ఆయా క్లబ్స్,ఎగ్జిక్యూటీవ్ కమిటీలపై నిషేధం విధించింది. జిహెచ్ఎంసీకి చెందిన 21 క్లబ్బులు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లినట్లు కమిటీ గుర్తించింది. క్లబ్స్ అరాచకాలు,అవినీతి చిట్టాను బయటకు జస్టిస్ లావు నాగేశ్వర్‌రావు కమిటీ లాగుతోంది. వచ్చే నెలలో జరుగనున్న ఎన్నికల్లో పాల్గొనకుండా... ఓటు హక్కు వినియోగించకుండా నిషేధం విధించింది. నిషేధానికి గురైన వారిలో శేష్ నారాయణ, పురుషోత్త అగర్వాల్, సురేందరక్ష్ అగర్వాల్, ప్రకాశ్ చంద్ జైన్,అర్షద్ అయూబ్, వంకా ప్రతాప్, విక్రమ్ మాన్‌సింగ్, స్వరూప్,విజయా నంద్,జాన్ మనోజ్ సహా పలువురు ఉన్నారు.

# 'జూపల్లి' చేరిక వాయిదా

≫ ప్రియాంక సమక్షంలో చేరాలని నిర్ణయించారు.ప్రియాంక పర్యటనకు జులై 20 ముహుర్తం ఖరారు అయింది వర్షాలు మొదలైనాయి. వర్షంతో తెలంగాణ అతలాకుతం అయింది. జులై 25కు 30కి బహిరంగసభ తేదిలు మార్చినారు. వర్షంతో ఆసభలు కూడా వాయిదా పడినాయి. దీనితో ఆయనఢిల్లీలో లాంఛనంగా బుధవారం చేరేందుకు వెళ్ళారు. అధిష్ఠానం పార్లమెంటు సమావేశాలు, మణిపూర్ అల్లరుల వల్ల బ్యాజిగా వుంది. మణిపూర్ అంశంపై రాష్ట్రపతిని కలిసేందుకు ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖార్గే సన్నాహాలు చేసుకోవడంతో జూపలి కృష్ణారావు చేరిక మళ్ళీ వాయిదా పడింది. ఆగస్టు 5లోగా పక్కాగా చేరిక వుంటుందని ఆయన అనుచరులు చెబుతున్నారు.

# బిజెపిలోకి జయసుధ

≫ అన్నారు. క్రైస్తవుల ప్రతినిధిగా తన స్వరం వినిపించనున్నట్లు తెలిపారు. ప్రధాని మోడి నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందిందన్నారు. మతం, కులం పరంగా కాకుండా ప్రజలకు సేవ చేయాలని బిజెపిలో చేరానని జయసుధ తెలిపారు. అంతకుముందు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశం అయ్యారు. పార్టీలో చేరే అంశంతో పాటు పలు కీలక అంశాలపై చర్చించారు. అన్ని వర్గాలకు బిజెపి అండగా ఉంటుందని జయసుధకు అమిత్ షా చెప్పినట్లు తెలుస్తుంది.

జయసుధకు మనస్ఫూర్తిగా ఆహ్వానం పలుకున్నామని, జయసుధ చేరికతో పార్టీ మరింత ఉత్సాహం పెరుగుతుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో కుటుంబ అవినీతి, నియంతృత్వ పాలన పోవాలని, ప్రజస్వామ్య పాలన రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే బిఆర్ఎస్ ఓడిపోవాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. బస్తీలలో అభివృద్ధిపై జయసుధకు చిత్తశుద్ధి ఉందన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:02/08/23

DAY - SINGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 155539
2nd Prize Rs.7000/- 07073
3rd Prize Rs.3500/-
23950 30623 32374 32518 33314
35355 45536 51247 62893 69327
4th Prize Rs.200/-
2380 2898 3823 4975 5345 5975 6131
7390 9521 9651
5th Prize Rs.100/-
0916 1283 1721 2314 3981 4145 5210
8160 8179 9809
6th Prize Rs.50/-
0063 1453 2263 3985 5469 7029 8623
0131 1504 2684 4026 5604 7049 8715
0269 1516 2836 4306 5628 7084 8725
0273 1552 3303 4373 5663 7143 8750
0297 1638 3396 4398 5726 7246 8980
0317 1682 3420 4417 5752 7261 8991
0596 1723 3454 4555 5821 7400 9122
0615 1771 3516 4603 5953 7544 9348
0687 1788 3555 4720 6048 7608 9454
0729 1939 3596 4778 6140 7655 9788
0835 1981 3651 4876 6376 8101
0887 1984 3661 4962 6534 8127
0941 2021 3702 5108 6739 8408
0961 2064 3776 5251 6825 8515
1163 2098 3936 5466 6995 8542

DAY - KUIL SERIES Dr No:198
1st Prize Rs.100000/- 587293
2nd Prize Rs.7000/- 88015
3rd Prize Rs.3500/-
22503 60536 62204 63320 65460
70537 73039 77377 81209 81520
4th Prize Rs.200/-
0037 1231 3402 3964 4379 4598 5592
5855 6862 8071
5th Prize Rs.100/-
0095 3799 4261 4836 5049 5244 6506
7030 7410 9199
6th Prize Rs.50/-
0090 2369 3403 4848 6618 7560 8812
0103 2456 3750 4946 6620 7577 8840
0311 2462 4122 5061 6630 7623 8878
0893 2495 4138 5076 6641 7717 8991
1235 2679 4223 5106 6703 7786 9025
1262 2751 4290 5211 6761 7824 9204
1359 2769 4366 5549 6772 7961 9371
1604 2809 4466 5697 6887 8360 9765
1606 2899 4480 5719 6932 8366 9862
1641 2910 4487 5784 7007 8407 9911
1669 2963 4527 6179 7024 8449
1692 3035 4577 6220 7335 8620
1784 3058 4658 6227 7354 8645
2155 3178 4714 6245 7464 8698
2206 3283 4721 6497 7548 8720

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:02/08/23

DAY - ROSA SERIES Dr No:198
1st Prize Rs.100000/- 539825
2nd Prize Rs.7000/- 07277
3rd Prize Rs.3500/-
17463 30891 32186 33631 34341
36432 50864 62456 77531 86720
4th Prize Rs.200/-
0410 0841 1295 1342 3829 4102 5982
7592 8394 9497
5th Prize Rs.100/-
0065 2139 4369 6327 6674 8361 8640
8822 9401 9864
6th Prize Rs.50/-
0218 2067 3451 4598 5807 7221 9136
0704 2302 3473 4812 5993 7347 9241
0801 2330 3491 4895 6010 7584 9410
0869 2352 3608 5100 6064 7638 9415
0980 2359 3625 5104 6210 7698 9556
0981 2669 3674 5175 6329 7801 9615
1130 2872 3931 5244 6339 7894 9706
1219 2976 3935 5270 6412 7959 9749
1347 3053 3944 5285 6474 8317 9952
1423 3094 4089 5428 6598 8598 9955
1494 3106 4246 5469 6679 8807
1779 3140 4288 5620 6756 8892
1859 3177 4512 5682 6783 8893
1871 3297 4526 5713 6821 8942
1900 3398 4565 5726 6856 9073

DAY - DEAR SERIES Dr No:198
1st Prize Rs.100000/- 445457
2nd Prize Rs.7000/- 80072
3rd Prize Rs.3500/-
02768 04419 06565 16063 26424
33715 45235 78301 86752 88378
4th Prize Rs.200/-
4564 6031 6049 6056 6660 6738 7717
8254 8934 9029
5th Prize Rs.100/-
1477 2932 3120 3363 3403 5902 6371
6972 8295 9883
6th Prize Rs.50/-
0302 1498 2835 4578 6016 7521 9333
0308 1712 2886 4678 6053 7527 9448
0465 1736 3116 4787 6193 7821 9504
0572 2105 3213 4806 6197 7932 9626
0717 2162 3369 4934 6241 8150 9698
0807 2216 3528 4952 6250 8458 9712
0906 2315 3633 4977 6429 8494 9731
1051 2461 3644 5107 6497 8642 9828
1072 2503 3655 5417 6502 8719 9835
1144 2525 3657 5434 6517 8953 9853
1283 2531 3703 5448 6524 8991
1302 2554 4139 5460 7167 9000
1322 2609 4216 5654 7300 9083
1331 2662 4220 5834 7485 9089
1362 2663 4395 5936 7506 9258

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:02/08/23

DAY - THANGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 831156
2nd Prize Rs.7000/- 43171
3rd Prize Rs.3500/-
02173 07621 37529 39789 44981
52043 52559 83511 87560 90803
4th Prize Rs.200/-
1026 1150 1544 1702 2496 4772 6095
7145 8365 8600
5th Prize Rs.100/-
0027 0765 2575 4288 4813 5661 6216
8064 8976 9462
6th Prize Rs.50/-
0009 0948 2815 3928 5597 7151 9283
0052 0993 2896 3961 5682 7210 9288
0214 1096 2906 4110 5705 7636 9307
0300 1130 3198 4309 5740 7970 9380
0319 1148 3220 4517 5855 8304 9534
0489 1335 3256 4552 5871 8310 9555
0494 1925 3502 4652 6285 8405 9750
0495 2210 3558 4859 6392 8458 9773
0535 2425 3638 5040 6505 8511 9811
0545 2443 3712 5055 6751 8547 9961
0613 2611 3759 5204 6826 8669
0716 2618 3835 5360 6897 8791
0866 2621 3839 5425 7006 9013
0874 2704 3869 5546 7044 9064
0915 2769 3925 5591 7084 9119

DAY - VAIRAM SERIES Dr No:57
1st Prize Rs.50000/- 795728
2nd Prize Rs.7000/- 78912
3rd Prize Rs.3500/-
01058 08473 09868 19243 30547
32809 35456 83271 83745 90979
4th Prize Rs.200/-
0666 1001 1107 1744 4029 4360 4491
5348 7136 9698
5th Prize Rs.100/-
0878 1215 2017 2535 2842 4663 5097
6679 8063 9931
6th Prize Rs.50/-
0034 1498 2830 4470 5855 7222 8861
0075 1505 2879 4593 5874 7253 9034
0241 1531 2929 4630 5956 7459 9036
0301 1553 3282 4761 5984 7480 9245
0357 1560 3430 4881 6370 7485 9387
0566 1722 3488 4893 6640 7703 9584
0591 1880 3519 4928 6834 7805 9715
0728 2131 3570 5047 6869 7825 9746
0788 2132 3644 5138 6886 7861 9790
0929 2182 3649 5160 6988 7878 9861
1152 2295 3704 5454 6993 7993
1228 2391 3794 5571 7021 8061
1237 2439 4301 5731 7070 8108
1263 2464 4310 5771 7124 8599
1307 2791 4467 5822 7151 8638

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:02/08/23

DAY - NALLANERAM SERIES Dr No:198
1st Prize Rs.50000/- 763938
2nd Prize Rs.7000/- 79295
3rd Prize Rs.3500/-
13477 18720 34008 36475 40003
48651 73231 79780 84354 92100
4th Prize Rs.200/-
0917 1069 1151 1448 3963 4887 6313
7237 8784 9666
5th Prize Rs.100/-
0239 0245 1039 1519 3494 3697 4294
4839 6399 7893
6th Prize Rs.50/-
0006 2374 3414 4904 6318 7560 8869
0111 2381 3484 5087 6561 7773 8895
0249 2519 3699 5135 6575 7793 9004
0280 2652 3750 5195 6590 8086 9102
1083 2726 3919 5408 6685 8123 9261
1263 2773 3932 5487 6699 8130 9301
1286 2806 4057 5563 6768 8166 9540
1302 2817 4098 5653 6786 8181 9758
1436 2849 4351 5774 6852 8182 9782
1485 2870 4423 5828 7118 8199 9800
1492 2957 4471 5883 7186 8590
1656 2958 4502 5952 7270 8689
2167 3068 4538 5967 7290 8743
2177 3378 4809 5969 7368 8773
2324 3413 4901 6269 7386 8814

DAY - MANI SERIES Dr No:57
1st Prize Rs.50000/- 816638
2nd Prize Rs.7000/- 13529
3rd Prize Rs.3500/-
02697 04665 14906 17270 28794
30305 31068 34153 46274 81758
4th Prize Rs.200/-
0541 1768 3294 4623 5136 5278 6469
8737 9315 9794
5th Prize Rs.100/-
1276 1544 3005 4048 4715 6910 7035
7556 7583 7803
6th Prize Rs.50/-
0002 1952 3749 5135 6216 7599 8747
0011 2019 3790 5152 6251 7638 9087
0130 2099 3843 5175 6257 7719 9116
0432 2162 3879 5180 6492 7752 9126
0486 2186 3957 5195 6522 7779 9168
0543 2202 4038 5310 6542 7953 9365
0924 2328 4079 5408 6687 8004 9550
0936 2358 4195 5428 6778 8021 9707
1009 2656 4462 5469 7072 8102 9917
1082 2869 4643 5515 7131 8131 9991
1136 2902 4719 5567 7390 8321
1611 2997 4886 5606 7394 8547
1636 3350 4935 5623 7454 8551
1878 3448 4997 5640 7544 8600
1881 3556 5112 5958 7548 8609

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:02/08/23

DAY - KUMARAN SERIES Dr No:198
1st Prize Rs.50000/- 923847
2nd Prize Rs.7000/- 33724
3rd Prize Rs.3500/-
11870 11988 17799 18465 33520
35710 50658 54772 73719 86646
4th Prize Rs.200/-
0843 1087 1933 2746 3485 4731 5088
6008 6842 8682
5th Prize Rs.100/-
0151 0178 0534 0713 3010 4299 4879
5435 7505 8860
6th Prize Rs.50/-
0025 1453 2945 4635 6097 7358 8924
0085 1642 2984 4705 6142 7405 8986
0139 1779 3040 4865 6263 7564 9037
0144 1868 3041 5067 6274 7771 9358
0162 2009 3092 5123 6384 7775 9395
0170 2309 3151 5154 6411 7886 9439
0236 2409 3183 5258 6547 8061 9571
0254 2438 3358 5359 6580 8117 9581
0313 2478 3671 5397 6780 8178 9693
0337 2577 3809 5438 6811 8254 9998
0498 2588 4118 5767 6982 8358
0669 2663 4170 5864 7085 8783
0676 2755 4558 5915 7213 8823
0717 2890 4617 5943 7214 8876
1208 2920 4621 5980 7235 8896

DAY - VISHNU SERIES Dr No:198
1st Prize Rs.50000/- 963504
2nd Prize Rs.7000/- 46916
3rd Prize Rs.3500/-
11655 22003 22600 38058 38799
39337 47874 53444 61316 96612
4th Prize Rs.200/-
0626 0922 2590 3035 4676 4952 5785
6407 6920 7747
5th Prize Rs.100/-
0728 1146 5245 5598 6244 6401 7077
7165 7577 8115
6th Prize Rs.50/-
0224 1509 3311 4756 6092 7391 9007
0281 1514 3594 4849 6190 7397 9185
0449 1635 3630 4922 6493 7707 9187
0501 1801 3639 4976 6530 7733 9276
0551 1842 3666 5135 6536 7863 9306
0572 2079 3820 5249 6541 7905 9458
0612 2522 3850 5318 6574 8094 9543
0679 2622 3968 5419 6691 8129 9630
0793 2720 4132 5456 6766 8176 9854
0952 2802 4202 5730 6786 8402 9884
1183 3058 4242 5733 6891 8518
1262 3104 4305 5875 6946 8766
1358 3155 4426 5885 6956 8836
1449 3180 4618 5999 7207 8879
1463 3260 4622 6081 7353 8948

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:02/08/23

SWARNALAXMI SERIES Dr No:198
1st Prize Rs.50000/- 241802
2nd Prize Rs.7000/- 74861
3rd Prize Rs.3500/-
17258 28433 41171 52480 52726
63820 74303 85616 96118 96719
4th Prize Rs.200/-
1580 1708 2650 4019 4178 4416 4682
6383 6503 8641
5th Prize Rs.100/-
0164 0610 3919 3978 5014 5054 8796
9075 9228 9450
6th Prize Rs.50/-
0048 1363 2309 4005 5525 6707 9067
0200 1390 2660 4068 5636 6758 9200
0268 1444 2788 4077 5655 6772 9493
0526 1465 2910 4213 5778 7075 9600
0620 1486 2955 4235 5840 7495 9624
0701 1614 3016 4289 6024 7857 9636
0755 1633 3446 4320 6077 7865 9719
0760 1640 3469 4328 6165 8054 9777
0805 1654 3508 4706 6306 8401 9868
0899 1803 3568 4799 6487 8558 9950
1000 1815 3635 4851 6622 8702
1100 1907 3748 5079 6645 8869
1130 1914 3809 5415 6669 8932
1225 1990 3813 5498 6674 8965
1324 2294 3970 5523 6682 9041

DAY - LION SERIES Dr No:57
1st Prize Rs.50000/- 527289
2nd Prize Rs.7000/- 49525
3rd Prize Rs.3500/-
16678 27738 38614 38782 49815
51540 62448 73470 84375 95641
4th Prize Rs.200/-
1047 3171 3712 5982 7317 7598 7640
7754 8946 9896
5th Prize Rs.100/-
0225 0880 1188 1192 4387 5108 5261
6007 6648 6873
6th Prize Rs.50/-
0111 1704 3073 4247 5777 7362 8702
0180 1763 3175 4280 5801 7410 8752
0309 1822 3265 4294 5854 7426 8925
0452 2020 3361 4391 5857 7564 9148
0627 2065 3492 4577 5910 7796 9320
0776 2163 3504 4990 6224 7887 9442
0982 2208 3620 5017 6281 7895 9555
1123 2414 3675 5038 6350 7918 9602
1351 2500 3676 5443 6507 7973 9638
1394 2587 3692 5481 6621 7982 9983
1400 2660 3699 5538 6841 8000
1404 2695 3765 5567 6937 8052
1429 2722 3814 5580 7123 8080
1533 2841 4056 5687 7137 8324
1657 2972 4100 5753 7234 8534

# తలసరి ఆదాయంలో తెలంగాణది అగ్రస్థానం: మంత్రి కెటిఆర్

## ఎల్‌బినగర్‌లో జిఓ 118 కన్వీనియన్స్ డీడ్‌ల పంపిణీ



బుధవారం కన్వీనియన్స్ డీడ్‌లను అందజేస్తున్న మంత్రి కెటిఆర్. చిత్రంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**హైదరాబాద్ (సైదాబాద్), ఆగస్టు 2 ప్రభాతవార్త:** తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలోనే అగ్ర స్థానంలో ఉందని మంత్రి కెటిఆర్ అన్నారు. ఎల్‌బినగర్ నియోజకవర్గంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న స్థల రిజిస్ట్రేషన్ల సమస్యను పరిష్కరిస్తూ జిఓ 118 ద్వారా స్థల యజమానులకు కన్వీనియన్స్ డీడ్‌లను హస్తినాపురంలోని జివిఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ ఎల్‌బి నగర్‌లోని 18 వేల కుటుంబాలకు సంబంధించిన స్థల రిజిస్ట్రేషన్ సమస్యను పరిష్కరిస్తేనే తాను బిఆర్ఎస్ లోకి వస్తానని ఆనాడే సుధీర్‌రెడ్డి కండిషన్ పెట్టడం జరిగిందన్నారు. సమస్య పరిష్కారంలో ఆలస్యం జరగడంతో ఎమ్మెల్యే పదవిని సైతం వదులు కోవడానికి సిద్ధపడ్డారని, అయితే తానే సర్ది చెప్పడం జరిగిందన్నారు. జిఓ 58, 59 ద్వారా ఎల్‌బినగర్‌లో 11 వేలకు పైగా పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. లక్ష డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తయిందని, ఆగస్టు 15 నుంచి లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. నగర విస్తరణను, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని మెట్రోను విస్తరిస్తున్నామని, దీనిలో భాగంగా ఓఆర్ఆర్ చుట్టూ మెట్రో రానుందన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాళేశ్వరంను అయిదు ఏళ్లలోనే పూర్తి చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఇంటింటికి నీటిని అందించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనని అన్నారు. నగరానికి నాలుగు వైపులా 2 వేల పడకల ఆసుపత్రుల నిర్మాణం చేపడుతున్నామని, జిల్లాకో మెడికల్ కాలేజి రానుందన్నారు. మూసీపై 14 బ్రిడ్జిలు రానున్నాయని అన్నారు. దీర్ఘకాలంగా ఉన్న ఎన్నో ప్రజా సమస్యలను పరిష్కరించడం జరిగిందని, పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు వదులు కోరన్న విశ్వాసం తమకుందని, మరోసారి విజయం సాధించి హ్యాట్రిక్ సిఎంగా కెసిఆర్ మరోసారి ప్రమాణ స్వీకారం చేయనున్నారని అన్నారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి విజనరీ ఉన్న నాయకుడని, ఆయన చెప్పిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.

**18 వేల కుటుంబాలకు లబ్ధి: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి**

జిఓ 118 ద్వారా 18 వేల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల గుండె చప్పుడు కెటిఆర్‌కు తెలుసని, అందువల్లే ఎన్ని అడ్డంకులు వచ్చినా ప్రత్యేక చొరవ తీసుకుని రిజిస్ట్రేషన్ల సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. చివరి వ్యక్తి వరకు ప్రొసీడింగ్ కాపి అందుతుందని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కన్వీనియన్స్ డీడ్‌లను ఆయా కాలనీలలో కేంద్రాలు ఏర్పాటు చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎస్ఎన్ డిపి కింద రూ.115 కోట్లను కేవలం ఎల్‌బినగర్‌కే కేటాయించడం జరిగిందన్నారు. ఎస్ఎన్‌డిపి పనుల వల్ల 70శాతం వరదముంపు సమస్య తొలగి పోయిం దన్నారు. రిజిస్ట్రేషన్ల సమస్య, ప్రాపర్టీ టాక్స్ సమస్యలను పరిష్కరించడం జరిగిందని, గ్రీన్‌పార్క్ కాలనీ ఎఫ్‌టిఎల్ సమస్య ఒక్కటే మిగిలిందన్నారు. ఎల్‌బినగర్‌ను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్సీలు దయానంద్ గుప్తా, ఎగ్గె మల్లేశం, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్, మేడ్చల్ కలెక్టర్ అమోయ్ కుమార్, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రాస్, జిహెచ్‌ఎంసి మేయర్ విజయలక్ష్మి, రాచకొండ కమిషనర్ చౌహాన్, వివిధ శాఖల అధికారులు, మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

బంగాళాఖాతంలో మళ్లీఅల్పపీడనం

## రాష్ట్రానికి వర్ష సూచన
### పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన వర్షాలు తెలంగాణను అతలాకుతలం చేశాయి. రెండు రోజులు గ్యాప్ ఇచ్చి మళ్లీ ఆదివారం రోజున భారీగా వర్షం కురిసింది. తదుపరి రెండు రోజులపాటు తెరిపినిచ్చింది. అయితే మళ్లీ ఇప్పుడు రెండురోజుల పాటు వర్షాలు పడే చాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, వికారాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజిగిరి జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. ఈ మేరకు దీనికి సంబంధించి ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఈశాన్య బంగాళాఖాతంలో తాజాగా ఏర్పడిన అల్పపీడనం తీవ్ర అల్పపీడనంగా బలపడింది. ఇది బుధవారం తీవ్ర అల్పపీడనంగా మారింది.ఇది ప్రస్తుతం బంగ్లాదేశ్ తీరంలో కేంద్రీకృతమై ఉంది. ఈ తీవ్ర వాయుగుండం గంటకు 25 కిలోమీటర్ల వేగంతో ఉత్తర వాయువ్య దిశగా కదులుతోంది. పశ్చిమ దిశ నుంచి గంటకు 8 నుంచి 12 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. దీని ప్రభావంతో హైదరాబాద్‌తో సహా తెలంగాణ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో రెండు రోజుల పాటు తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరక్టర్ డాక్టర్ నాగరత్న తెలిపారు. ఇక హైదరాబాద్‌లో ఆకాశం మేఘావృతమై ఉంటుందని, తేలికపాటి జల్లులు కురిసే వీలుందని తెలియచేసింది. కనిష్ట ఉష్ణోగ్రతలు 29 నుండి 23 డిగ్రీల వరకూ ఉండే అవకాశం ఉందని వెల్లడించారు.

## కునోలో మరో చీతా మృతి.. ఐదు నెలల్లో తొమ్మిదో ఘటన



**భోపాల్, ఆగస్టు 2:** మధ్య ప్రదేశ్‌లోని కునో జాతీయ పార్కులో చీతాల మరణాలు ఆగడం లేదు. బుధవారం ఉదయం మరో చీతా చనిపోయింది. తాజాగా ధాత్రి అనే మరో ఆడ చీతా మృతి చెం దిందని పార్కు అధికారులు వెల్లడించారు. అలాగే పోస్టుమార్టం అనంతరం ఈ మరణం వెనక గల కారణాలు తెలుస్తాయని చెప్పారు. ఐదు నెలల వ్యవధిలో ఇప్పటి వరకు తొమ్మిది చీతాలు ప్రాణాలు కోల్పోయాయి. 'ప్రాజెక్టు చీతా'లో భాగంగా నమీబియా, దక్షిణాఫ్రికాల నుంచి రెండు విడతల్లో 20 చీతాలను భారత్‌కు రప్పించారు. పులులు, సింహాలు సంచరిస్తున్న స్థాయిలో చీతాలు కూడా వాటి సంతతితో స్వేచ్ఛగా తిరగాలనే 'ప్రాజెక్టు చీతా' ప్రధాన ఉద్దేశం. భారత వాతా వరణ పరిస్థితులకు అలవాటు పడే వరకు వాటిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఈ యేడాది చివరికల్లా మొత్తం చీతాలను బహిరంగ ప్రదేశాల్లోకి విడిచిపెట్టాలని ప్రణాళిక రచించారు. అన్ని చీతాల కదలికలు ఎప్పటికప్పుడు తెలుసు కునేలా వాటికి రేడియో-కాలర్స్‌ను అమర్చారు. ఇంతలోనే వరుసగా చీతాల మరణాలు సంభవిస్తున్నాయి. రేడియో కాలర్ వల్లే ప్రాణాలు కోల్పోతున్నట్లు వార్తలొచ్చాయి. ఈ క్రమంలోనే ఆరు చీతాల రేడియో కాలర్లను తొలగించారు. చీతాల కదలికలను పసిగట్టేందుకు వీలుగా వాటి మెడకు రేడియో కాలర్లను అమర్చారు. అయితే వాటి వల్ల చీతాలకు గాయాలైనట్లు అధికారులు గుర్తించారు. ఇకపై వాటి కదలికలను పసిగట్టేందుకు రేడియో కాలర్ బాదులు డ్రోన్‌లను ఉపయోగించే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

## సాధువును చంపిన మరో సాధువు
### ఇద్దరూ తెలంగాణకు చెందినవారే..

**గోపేశ్వరం(ఉత్తరాఖండ్):** ఉత్తరాఖండ్‌లోని బద్రీనాథ్ పట్టణంలోని ఒక ఆశ్రమంలో నివసిస్తున్న సాధువు ఒకరు మరొకసాధువును హత్యచేసిన సంఘటన వెలుగు చూసింది. సుత్తితో కొట్టి హత్యచేసి ఆతని మృతదేహాన్ని తాను పడుకుంటున్న మంచం కింద నిక్షిప్తంచేసాడని పోలీసులు తెలిపారు. నిందితుడు మల్‌రెడ్డి నవీన్‌రెడ్డిని అరెస్టుచేసామని, నేరాన్ని నిందితుడు అంగీకరించాడని ఆశ్రమ్ మేనేజర్ పూరన్‌సింగ్‌రాణా వెల్లడించారు. సంత్ కుటియాలోని 14వ నంబరు కాటేజిలో నిందితుడు నివసిస్తున్నట్లు తేలింది. సుంకర రామ్‌దాస్ అనే వ్యక్తి పక్కనే ఉన్న 15వ నంబరు కాటేజిలో ఉంటు న్నాడు. రెండు రోజులక్రితం ఈ హత్య జరిగిందని, దర్యాప్తులో నేరం అంగీ కరించిన నిందితుడు శవాన్ని పడకకింద దాచిపెట్టినట్లు చెప్పాడని పోలీసులు తెలిపారు. మేనేజర్‌రాణా వద్దకు వెళ్లి తాను రామ్‌దాస్‌కు తనకు జరిగిన ఘర్షణలో ఆతడిని చంపివేసినట్లు చెప్పాడు. తనకు సొమ్ములు అవసరం అయ్యాయని, ఉత్తరాఖండ్‌లోని గోపేశ్వర్‌పట్టణానికి సమీపంలో ఉన్న తన స్థలాన్ని అమ్మదలిచానని, అయితే రామ్‌దాసు అందుకు అడ్డంకులు సృష్టిస్తున్నాడని తెలిపాడు.నిందితుడు మల్‌రెడ్డి నవీన్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేసారు.హత్యకు వినియోగించిన సుత్తిని కూడా హత్యా స్థలంనుంచి స్వాధీనం చేసుకున్నారు.తెలంగాణలోని నాల్గుడ చెరుపల్లికి చెందిన వారని 2013నుంచి వీరిద్దరికి స్నేహ సంబంధాలున్నాయని పోలీసులు తెలిపారు.

## ప్రతి వ్యక్తికి రక్షణ కల్పించడం కష్టమే...
### హార్యానా సీఎం మనోహార్‌లాల్ ఖట్టర్



**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** రాష్ట్రంలోప్రతి వ్యక్తికి రక్షణ కల్పించడం కష్టమైన పని అని హర్యానా ముఖ్యమంత్రిమనోహర్‌లాల్ ఖట్టర్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. ప్రజలు శాంతి సామరస్యాలతో కొనసాగాలని ఆయన పిలుపునిచ్చారు. మతపరమైన ఘర్షణల్లో ఇప్పటివరకూ హర్యానాలో గడచిన రెండురోజులనునంచి ఆరుగురుచనిపోయారు. హింసాకాండ మరింత తీవ్రస్థాయిలోనమోదయింది. అంతేకాకుండా దేశరాజ ధానికి సైతం ఈ హింసాకాండ ఉద్రిక్తతలు పాకాయి. ప్రతి ఒక్కరూ ఒకరిపై ఒకరు ఇలా వ్యతిరేకించుకుంటూ పోతే భద్రత ఎక్కడ ఉంటుందని, పోలీసులకు అయినా ఆర్మీకి అయినా ప్రతి ఒక్కరినీ రక్షించడం అంటే సాధ్యమయ్యేపనికా దని హర్యానా సీఎం పేర్కొన్నారు. భద్రతకు స్పష్టమైన అనువైన వాతావరణం కల్పించాలని మంచి సంబంధాలుం డాలని, భిన్న మతాలమధ్య స్నేహపూర్వక వాతావరణంఉండాలని, ఏక్కడయిన సమస్యలుంటే మేం నివారణ, కట్టడి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రపంచంలో ఎక్కడికయినా వెళ్లండి పోలీసులు ప్రతి ఒక్కరినీ రక్షించలేరని, మనకు రెండులక్షలమంది ఉంటే 50వేల మంది పోలీసులు న్నారన్నారు. మౌనూ మనేసర్ గురించి తమకు సమాచారం లేదని, రాజ స్థాన్‌ప్రభుత్వం అతనిపై కేసునమోదుచేసినట్లు తెలుస్తోందనిఅ న్నారు. అక్కడి ప్రభుత్వాన్ని ఆతడిని వెంటనే గాలించి పట్టుకోవాలని కోరామని, ఇపుడు ఆరాష్ట్రపోలీసులు గాలింపుచేపట్టారన్నారు. సిసిటివి ఫుటేజిల ఆధారంగా ఇప్పటి వరకూ 116 మందిని అరెస్టు చేసామని, మరో 190 మందిని అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు.

# షేర్ మార్కెట్ వ్యాపారం పేరిట అమాయకులకు టోకరా

### సైబర్ క్రైం పోలీసులకు పట్టుబడ్డ ఎపి నేరగాళ్ల ముఠా



నేరగాళ్ల నుంచి జప్తు చేసిన లాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్లను మీడియాకు చూపుతున్న సైబర్ క్రైం డిసిపి స్నేహా మెహ్రా.

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** షేర్ మార్కెట్ వ్యాపారం పేరిట అమాయకులను నిండా ముంచిన ఓ ముఠా బాగోతాన్ని నగర సైబర్ క్రైం పోలీసులు రట్టు చే శారు. ఈ సందర్భంగా ఎపిలోని పీలేరుకు చెందిన ఐదుగురు నేరగాళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 31 లాప్‌టాప్‌లు, ఆరు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబ ంధించిన వివరాలను సైబర్ క్రైం డిసిపి స్నేహా మెహ్రా బుధవారం మీడియాకు వెల్లడించారు. పీలేరుకు చెందిన తిప్పనగిరి సాయిచరణ్ కుమార్ రెడ్డి ఎనిమిది నెలల క్రి తం ఇంటిగెయర్ కన్సల్టన్సీ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట ఓ గోల్‌మాల్ కంపెనీని ఏర్పాటు చేశాడు. షేర్ మార్కెట్‌లో వ్యాపారం చేసేవారికి సలహాలు ఇచ్చేందు కోసం దీనిని ఏర్పాటు చేశాడు. ఈ కంపెనీకి సెబి నుంచి లైసెన్స్ తీసుకోవాల్సి వుండగా అలాంటిది ఏమీ చేయలేదు. దీంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా ఎలాంటి అను మతి పొందలేదు. ఇదే సమయంలో పీలేరులో తన కంపెనీని ప్రారంభించి 38 మంది టెలికాలర్స్‌ను ఉద్యోగులుగా చేర్చుకున్నాడు. దీంతో పాటు తన కంపెనీలో సహాయంగా వుండేందుకు తానుండే ప్రాంతానికే చెందిన కొత్తల మహేష్‌ను మేనేజర్‌గానూ, రెడ్డివారి హరిబాబు యాదవ్, కొర్రు అజిత్‌లను ఫ్లోర్ మేనేజర్లుగానూ మాదిగ దివాకర్‌ను టీం లీడర్‌గానూ నియమించుకున్నాడు. దీని తరువాత సాయిచరణ్ కుమార్‌రెడ్డి తన కార్యాలయంలో పనిచేసే టెలికాలర్స్ సహాయంతో దేశ వ్యాప్తంగా ఆయా ప్రాంతాలకు చెందిన షేర్ మార్కెట్ వ్యాపారం చేసే వారి సెల్ నంబర్లను వెబ్‌సైట్‌ల ద్వారా సేకరించడం ప్రారంభించాడు. వీరందరికి ఫోన్‌లు చేస్తూ మీ షేర్ మార్కెట్ వ్యాపారం బాగా సాగాలంటే మా సలహాలు తీసుకోండని నమ్మిం చేవాడు. ముందుగా వారి వద్ద నుంచి కొంతమేర నగదు తీసుకుని లాభాలు వచ్చినట్లు వారిని నమ్మించి వారి ఖాతాల్లో కొంత డబ్బులను వేసేవాడు. ఆ తరువాత తన ను నమ్మిన షేర్ మార్కెట్‌వ్యాపారుల డి..మ్యాట్ బ్యాంకు ఖాతాల వివరాలను తీసుకుని వాటిని తనకు ఇవ్వాలని కోరేవాడు. వీటిని తానే నిర్వహిస్తామని నమ్మించే వాడు. అనంతరం తనను నమ్మిన వారి నుంచి ఫోన్ పే, గూగుల్ పే ద్వారా లక్షరూపాయల నుంచి మూడులక్షల రూపాయల వరకు నగదు తీసుకుని ఆ తరువా త ఫోన్‌లను స్విచాఫ్‌చేసేవాడు. ఈ క్రమంలో ఇతని వద్ద ఉద్యోగులుగా పనిచేసే టెలికాలర్స్ సిం కార్డులను మార్చేసేవారు. ఇలా ఇప్పటివరకు 140 మందికి పైగా షేర్ మార్కెట్ వ్యాపారులను నిండాముంచి వారి వద్ద నుంచి కోటీ ఎనిమిది లక్షల రూపాయలను కాజేశారు. హైదరా బాద్‌కు చెందిన ఓ వ్యక్తి రెండు లక్షల 60 వేల రూపాయలు ఇలా సమర్పించుకుని మోసపోయాక గత జూలై నెల 11వ తేదీన సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుపై రంగంలో దిగిన సైబర్ క్రైం పోలీసులు సాయిచరణ్ కుమార్ రెడ్డి గోల్‌మాల్‌బండారాన్ని రట్టు చేశారు.ఇదేక్రమంలో పీలేరులో అతని కార్యాలయంపై దాడిచేసి అతని సహచరులుగా వున్న నలు గురుఉద్యోగులను కూడా అరెస్టుచేశారు. దీంతో పాటు ఆరు సెల్‌ఫోన్లు, 31 లాప్‌టాప్‌ల ను జప్తుచేశారు. కాగా ఈ మోసకారి ముఠా తమ లావాదేవీల కోసం తాముండే ప్రాంతంలోనే ఐదు బ్యాంకు ఖాతాలను నిర్వహించింది.ఈ ఖాతాలను పోలీసులు జప్తుచేశారు. ఈ సంస్థలో టెలికాలర్స్‌గా పనిచేసిన 38మంది మహిళా ఉద్యోగులకు సిఆర్‌పిసి 41 కింద నోటీసులు జారీ చేసి విచారణకు రావాలని కోరారు. ఈసంస్థ ఇప్పటి వరకు మోసాలకు పాల్పడి నట్లు రికార్డులు లేవని డిసిపి స్నేహ మెహ్రా తెలిపారు. ఇప్పటి వరకు 140మందిని మోసం చేసినట్లుగా తేలినాఈసంఖ్య ఇంకాఎక్కువగానే వుండే వీలుందని ఆమె తెలిపారు. బాధితులు ఏ ఏ ప్రాంతాలకు చెందినవారన్నది ఇంకా తెలియరాలేదని ఆమె చెప్పారు. ఈ వివరాలు సేకరిస్తు న్నామని,దీంతోపాటు ఈ కంపెనీ అధిపతి సాయిచరణ్ కుమార్ రెడ్డి అతని అనుచరులు ఇంతకు ముందు ఏమైనానేరాలకు పాల్పడ్డారా.?అనే విషయమైకూడా ఆరా తీస్తున్నామని ఆమె తెలిపారు.సమావేశంలో ఎసిపి శివమారుతితో పాటు ఇన్‌స్పెక్టర్‌హరిభూషణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నిన్నటి గుడుంబా అడ్డాలే నేటి గంజాయి డెన్‌లు!

### రెచ్చిపోతున్న గంజాయి మాఫియా
### విద్యార్థులను స్మగ్లర్లుగా మారుస్తున్న వైనం



**హైదరాబాద్ ఆగస్టు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గంజాయి మాఫియా మరోసారి రెచ్చిపోసాగింది. నిన్నటివరకు గుడుంబా అడ్డాలుగా వున్న ప్రాంతాలు నేడు గంజాయి డెన్‌లుగా మారిపోయాయి. విద్యార్థులు, వ్యసనపరులే లక్ష్యంగా సాగుతున్న గంజాయి మాఫియా కార్యకలాపాలను నివారించడంలో పోలీసు, అబ్కారీ శాఖ సమిష్టిగా పోరు సాగించక పోవడంతో యువత మత్తులో జోగుతూ తమ జీవితాలను చేతులారా పాడుచేసుకుంటోంది. విద్యార్థులను, యువతను ఒక పథకం ప్రకారం మొదట వ్యసనపరులుగా మారుస్తూ ఆనక వారిని స్మగ్లర్లుగా తయారు చేస్తున్న నేరగాళ్ల హల్‌చల్ ఇటీవల కాలంలో మరింత పెరిగింది. ఎపి, ఒడిషా, ఛత్తీస్‌గడ్ రాష్ట్రాల నుంచి కొందరు విద్యార్థులు గంజాయిని హైదరాబాద్‌కు స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడిన ఉదంతాలు మాఫియా డాన్‌ల బరితెగింపుకు అద్దం పడుతోంది.

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు మరికొన్ని పట్టణాలు గంజాయి మాఫియా డాన్‌లకు సురక్షిత స్థావరాలుగా మారుతున్నాయి. ఇటీవల కాలంలో హైదరాబా ద్‌తో పాటు వరంగల్ సహా మరికొన్ని ప్రాంతాలలోని గంజాయి స్మగ్లర్లు వరుసగా పట్టుబడుతుండడం, ఇందులో అత్యధికులు ఇంటర్, డిగ్రీ విద్యార్థులే వుండడం కలకలం రేపుతోంది. గతంతో పోలిస్తే ప్రస్తుతం గంజాయి విక్రయాలు భారీగా పెరిగినట్లు పోలీసు గణాంకాలు చెబుతున్నాయి. ఇదివరకు గుడుంబా మహమ్మారి యువతతోపాటు మధ్య తరగతి ప్రజలను పాడు చేయగా ఇప్పుడు ఆ స్థానాన్ని గంజాయి ఆక్రమించిందని చెప్పాలి. గతంలో గుడుంబా అడ్డాలుగా వున్న ప్రాంతాలుగా పేరు పొందిన ధూల్‌పేట్, శివార్లలోని నానక్‌రాంగూడ సహా ఇంకొన్ని బస్తీలు నేడు గంజాయి స్మగ్లర్ల కార్యకలాపాలకు కేరాఫ్‌గా మారడం చెప్పుకోదగ్గ అంశం. రాష్ట్రంలో గంజాయి ఎపి, ఒడిషాల నుంచి రోడ్డు, రైలు మార్గాలలో రవాణా అవుతోంది. ఎపి నుంచి కిలో వెయ్యి రూపాయల నుంచి 1500 రూపాయలకు గంజాయి కొంటున్న ఇక్కడి స్మగ్లర్లు దీనిని కిలో నాలుగు వేల రూపాయల నుంచి ఐదు వేల రూపాయల వరకు అమ్ముతున్న స్మగ్లర్లు దండిగా సంపాదిస్తున్నారు. అల్లం, వెల్లులితో పాటు బెల్లం, ఉల్లిపాయలు ఇతర వస్తువుల మధ్య గంజాయిని చక్కగా ప్యాకింగ్ చేసి ఇక్కడకు తరలిస్తున్నారు. దీనిని విద్యార్థులు, గంజాయి వ్యసనపరుల కోసం పది గ్రాముల ప్యాకెట్‌లను తయారు చేస్తున్న స్మగ్లర్లు వీటిని 80 రూపాయల నుంచి వంద రూపాయల వరకు అమ్ముతున్నారు. ఈ గంజాయి ప్యాకెట్లు ఎక్కువగా విద్యార్థులు, వ్యసనపరులు కొంటున్నారు. ఇదే సమయంలో ఈ గంజాయి ప్యాకెటు మురికి వా డల్లో కూడా బాగానే అమ్ముతుండడం గమనార్హం. ఇక గంజాయి రవాణ మొదట హైదరాబాద్‌కు ఆ తరువాత రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాలకు రవాణా అవుతోంది. గంజాయి డెన్‌లకు బాస్‌లుగా వున్న వారు గతంలో గుడుంబా వ్యాపారం చేసిన వారే కావడం గమనార్హం. ఇదే సమయంలో కొత్తవారు కూడా ఇందులో పాలు పంచు కుంటున్నారు. నగరంలోని ధూల్‌పేట్, నానక్‌రాంగూడ, విద్యానగర్, కాటే దాన్, హైటెక్ సిటీతో పాటు అన్ని పారిశ్రామిక వాడలు, భవిష్యత్ ఐటి నగరంగా పేరొందిన వరంగల్, ఇతర నగరాలలో కాలేజీల ప్రాంగణాలలో గంజాయి విక్రయాలు ఇటీవల కాలంలో చాలా వరకు పెరిగినట్లు పోలీసు, అబ్కారీ శాఖ అధికారులు అంగీకరి స్తున్నారు. వరంగల్‌లోని నిట్ సహా రాష్ట్రంలోని పేరుగాంచిన కాలేజీలు, గురుకుల కాలేజీలలో ఇటీవల గంజాయి సేవిస్తూ పట్టుబడుతున్న విద్యార్థుల సంఖ్య పెరిగిపోతుండడం గమనార్హం. రాష్ట్రంలో మాదకద్రవ్యాలపై పోరుకు సర్కారు టి.నాబ్ పేరిట కొత్త విభాగం ఏర్పాటు చేసిన తరువాత కొన్నిరకాల డ్రగ్స్ విషయంలో మంచి ఫలితాలు వున్నా గంజాయి విషయంలో ఆశించిన మేరకు ప్రయోజనాలు వుండడం లేదనే అభిప్రాయాలు వున్నాయి.

**గంజాయి మాఫియాను నివారించకుంటే యువత ప్రమాదంలో పడే అవకాశం**

ఇదిలావుండగా గంజాయి స్మగ్లర్లపై కఠినంగా వ్యవహరించడంలో సర్కారీ విభాగాలు విఫలమవుతున్నట్లు విమర్శలు వున్నాయి. వాస్తవం చెప్పాలంటే పోలీసులు, అబ్కారీ అధికారులకు నెలలో కనీసం పది కేసులైనా గంజాయి స్మగ్లింగ్‌కు సంబంధించి వుంటాయంటే సందేహం లేదు. గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న వారిపై వీటిని అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ తరహా ఘటనలు తరచూ వెలుగు చూస్తున్నట్లు చెప్పాలి. నార్కోటిక్ బ్యూరో నిబంధనల ప్రకారం పట్టుబడిన వారికి బెయిలు రాకుండా చేసి, ఆరు నెలలలోపు విచారణ పూర్తి చేసి ఐదు నుంచి పదేళ్ల వరకు జైలుశిక్షలు పడేలా చేయగలిగితే ఈ వ్యాపారంలో వున్న వారికి భయం వుంటుందని న్యాయ నిపుణులు అంటున్నారు. కానీ వాస్తవ పరిస్థితులు దీనికి భిన్నంగా వున్నాయి. గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న వారు పోలీసులు లేదా అబ్కారీ అధికారులకు పట్టుబడిన సమయంలో నెల రెండు నెలల వ్యవధిలోనే బెయిలు పొందుతూ తప్పించుకుంటున్నారు. ఇలా పారిపోతున్న వారు మళ్లీ కనిపించక పోవడం లేదా ఇతర ప్రాంతాలలో నేరాలకు పాల్పడడం జరుగుతోంది. యువతను ముఖ్యంగా విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్న గంజాయి మాఫియాపై సర్కారు వెంటనే ఉక్కుపాదం మోపాలని నిపుణులు కోరుతున్నారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో మెజారిటీ యువత పంజాబ్‌లో వున్నట్లుగా గంజాయికి బానిసలుగా మారే ప్రమాదం వుంది.

## చిత్ర పరిశ్రమ తలెత్తుకుని నిలిచేలా ఫిల్మ్ చాంబర్ పనిచేయాలి
### జనసేన అధ్యక్షులు, సినీ హీరో పవన్‌కల్యాణ్

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** తెలుగు చలన చిత్ర పరిశ్రమ తలెత్తుకుని నిలిచేలా ఫిల్మ్ చాంబర్ నూతన కార్యవర్గం పనిచేయాలని సినీ హీరో, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్‌కల్యాణ్ సూచించారు. ఇటీవల ఫిల్మ్ చాంబర్ కార్యవర్గానికి ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి పవన్‌కల్యాణ్ బుధవారం అభినందనలు తెలిపారు. ఒక సినిమా నిర్మితమవుతోందంటే వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కలుగుందన్నారు. కోట్ల రూపాయల సంపద సృష్టి జరుగుతుందని, పన్నులు చెల్లిస్తారని తెలిపారు. తెలుగు సినిమా స్థాయి వాణిజ్యపరంగా రోజు రోజుకూ విస్తృత మవుతోందని చెప్పారు.కాబట్టిపరిశ్రమ తలెత్తుకుని నిలిచేలా నూతన కార్యవర్గం వ్యవహారించాలని సూచించారు. తెలుగు చలనచిత్ర వాణిజ్యమండలి నూతన కార్యవర్గానికి నా హృదయపూర్వక అభినందన అని అన్నారు. అధ్యక్షులుగా ఎన్నికైన నిర్మాత దిల్ రాజు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సంయుక్త కార్యద ర్శులు, కోశాధికారి, సెక్టార్ కౌన్సిల్ చైర్మను,కార్యనిర్వాహఖ కమిటీ సభ్యులు ఫిల్మ్ చాంబర్ కార్యకలాపాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

## పరువునష్టం కేసులో రాహుల్‌కు స్వల్ప ఊరట



**ముంబయి, ఆగస్టు 2:** రాహుల్‌గాంధీపై దాఖలయిన పరువునష్టం కేసులో ఆయనకు బాంబే హైకోర్టు స్వల్ప మినహాయింపునిచ్చింది. ప్రధాని మోడీని కమాండర్ఇన్‌ఛీఫ్ అంటే గజదొంగ అని వ్యాఖ్యలుచేసారని మహేశ్ శ్రీశ్రీమల్ అనే బిజెపి కార్యకర్త గిర్‌గావ్‌నుంచి కేసు దాఖలుచేసారు. బిజెపిలోని అందరు సభ్యులను కూడా రాహుల్ కించపరిచారని, ప్రధానిని కమాండం 'ఇన్‌ఛీఫ్‌గా పోల్చి బిజెపి కేడర్‌ను వమానించారనిపేర్కొంటూ రాహుల్‌పై మున్సిఫ్ మేజిస్ట్రేట్‌కోర్టులో పరువునష్టం కేసు దాఖలుచేసారు. దీనిపై రాహుల్ బాంబే హైకోర్టును ఆశ్రయించడంతో ఆయనకు సెప్టెంబరువరకూ కోర్టుకు హాజరవసరం లేదని మినహాయింపునిచ్చింది. ఒక ప్రజాప్రతినిధిగా తనపై తప్పుడు ఆరోప ణలు, స్వార్థప్రయోజనాలతో వ్యాఖ్యాలు వేస్తున్నారని, వారి పొలిటికల్ అజెండా కోసమే ఇదంతాచేస్తున్నారని, మేజిస్ట్రేట్‌కోర్టులో తనపై కేసు తనను వేధించేం దుకు మాత్రమేనని వాదించారు. ఇందుకు ప్రతిగా బిజెపినేత శ్రీశ్రీమల్ తనవద్ద పటిష్టమైన ఆధారాలున్నాయని, మేజిస్ట్రేట్ కోర్టు వీటిఆధారంగానే సమన్లు జారీ చేసిందని, కేసులో ఆధారాలుంటేనే సమన్లు జారీ అవుతాయని వాదించారు. అంతేకాకుండా రాహుల్ సెషన్‌సకోర్టులో కూడా రివిజన్ పిటిషన్ వేసారని, మేజిస్ట్రేట్ ఉత్తర్వులపై అప్పీలుచేయాలని అందుకు ప్రతిగా నేరుగా హైకోర్టును ఆశ్రయించి పిటిషన్ కొట్టివేయాలని కోరడం అర్థరహితమని వాదించారు. అంతకుముందు విచారణలో హైకోర్టు గిర్‌గామ్ మేజిస్ట్రేట్‌కోర్టును కేసు విచారణ వాయిదా వేయాలని హైకోర్టు తదుపరి విచారణవరకూ వాయిదా వేసుకోవాలని సూచించింది. ఇదేవిధంగా అనేకపర్యాయాలు పొడిగింపునిచ్చింది. తాజాగా రాహుల్ గాంధీకి సెప్టెంబరు 26వరకూ హాజరుకానవసరం లేదని మినహాయిం పునిచ్చింది. 2018లో రాజస్థాన్‌లోని ఎన్నికల రాలీలో ఆయన ఈ వ్యాఖ్యలుచే సారని, అదే వ్యాఖ్యలను తిరిగి 2018 సెప్టెంబరులో ట్విట్టర్‌లో పోస్టుచేసారని పిటిషనర్ వాదించారు.

## ఇద్దరు మహిళలను రాజ్యసభకు నామినేట్ చేయండి..
### రాష్ట్రపతిని కోరిన ఇండియా కూటమి



**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** గత మూడు నెలలుగా ఆందోళనలతో అట్టుడుతున్న మణిపూర్ నుంచి ఇద్దరు మహిళలను రాజ్యసభకు నామినేట్ చేయాలనీ ఇండియా' కూటమి సభ్యులు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు విజ్ఞప్తి చేశారు. ఈ చర్య రాష్ట్రంలో మహిళలపై జరిగిన దాడులను సరిదిద్దేందుకు సహాయపడుతుందని వారు అభిప్రాయపడ్డారు. మణిపూర్ పర్యటనలకు వెళ్లి వచ్చిన 21 మంది ఇండియా కూటమి సభ్యులు బుధవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిశారు. మణిపూర్‌లో హింసాత్మక ఘటనల సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాలని ఆమెను కోరారు. రాష్ట్రపతిని ఇండియా కూటమి ఎంపీలు కలిసినప్పుడు తృణమూల్ కాంగ్రెస్ సభ్యురాలు సుస్మితా దేవ్ మణిపూర్ మహిళలను రాజ్యసభకు నామినేట్ చేయాలిని అభ్యర్థించారు. అలాగే మణిపూర్ ఘటనలపై పార్లమెంట్‌లో ప్రకటన చేయాలని ప్రధాని మోడీని అడగాలని ప్రతిపక్ష నేతలు రాష్ట్రపతిని కోరారు.' మణిపూర్‌లో వేర్వేరు వర్గాలకు చెందిన ఇద్దరు మహిళలను రాజ్యసభకు నామినేట్ చేయాలని రాష్ట్రపతికి సూచించాం. ఈ చర్య రాష్ట్రంలోని మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను సరిదిద్దేందుకు ఉపయోగకరంగా ఉంటుంది' అని సుస్మితా దేవ్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రపతిని కలిసిన వారిలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఎన్‌సిపి అధినేత శరద్ పవార్, జెడియు నాయకుడు రాజీవ్ రంజన్, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా, శివసేన నాయకులు అర్వింద్ సావంత్, సంజయ్ రౌత్, టిఎంసి నాయకులు సుదీప్ బంధోపాధ్యాయ, డెరెక్ ఒబ్రెయిన్‌లు ఉన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
కమిషనర్ ఆఫ్ పోలీస్ యొక్క కార్యాలయం, సైబరాబాద్

టెండర్ ప్రకటన. రిఫరెన్స్ నం: R&T-3/568/FMS/Cyb/2023, తేది: 16.07.2023

సైబరాబాద్ పోలీస్ కార్యాలయాల వద్ద ఫెసిలిటీ మేనేజిమెంట్ సర్వీస్‌లు (హౌస్ కీపింగ్ సర్వీస్‌లు) ఏర్పాటు నిమిత్తం పేరొందిన ఏజెన్సీల నుండి సీల్ బిడ్స్ కోరబడుతున్నవి. ఇతర వివరాలకు www.cyberabadpolice.gov.in దర్శించండి మరియు హార్డ్ కాపీల దాఖలుకు చివరి తేదీ: 10.08.2023న సా.5.00గం. లేదా ముందుగా.

సం/-. కమిషనర్ ఆఫ్ పోలీస్
DIPR.No.1185-DP/CL/Advt/1/2023-24 తేది: 02.08.2023



తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం రంగారెడ్డి జిల్లా
ఇంటి నెంబర్ 6-3-1219, బ్లాక్-సి, వార్డు నెంబర్ 91, రెండవ అంతస్తు, ఉమనగర్, కంట్రీ క్లబ్ వెనుకాల, బేగంపేట్, హైదరాబాద్-500 016.

ప్రకటన

కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, రంగారెడ్డి జిల్లా యొక్క ఆదేశాల ప్రకారం, M/s. ఎస్.ఆర్. మినరల్, సర్వే నం.185, అనంతారం గ్రామము, చేవెళ్ల మండలము, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం నందు 10.886 హెక్టార్ల విస్తీర్ణంలో లేటరైట్ ఉత్పత్తి సామర్థ్యం 3,00,888 టన్నులు/సంవత్సరానికి, తేది: 03.08.2023న ఉదయం 11.00 గంటలకు జరుగు ప్రతిపాదిత పర్యావరణ పబ్లిక్ హియరింగ్ అనివార్య కారణాల వల్ల వాయిదా వేయబడింది. ప్రాజెక్టు యొక్క తదుపరి ఎన్విరాన్‌మెంటల్ పబ్లిక్ హియరింగ్ తేదీ తర్వాత ప్రచురించబడుతుంది.

స్థలం: హైదరాబాద్ సం/- పర్యావరణ ఇంజనీర్, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి
తేది: 02.08.2023 ప్రాంతీయ కార్యాలయం, రంగారెడ్డి జిల్లా
DIPR.No.4944-PP/CL/Advt/1/2023-24, తేది: 02.08.2023



తెలంగాణ ప్రభుత్వం
జల్‌పల్లి మునిసిపాలిటీ కార్యాలయం, రంగారెడ్డి జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

Lr.Roc.No.E1/JLPM/LRS/CC Road/370/01/2023-24 తేది: 01.08.2023

జల్‌పల్లి మునిసిపాలిటీలో రూ.66.50 లక్షల మొత్తంతో CC రోడ్ వేయడానికి నమోదిత కాంట్రాక్టర్ల నుండి టెండర్లు కోరబడుతున్నవి. ఆ మునిసిపల్ కమిషనర్ వారు 09.08.2023 మ.03.30 గం. వద్ద టెండర్లు స్వీకరించి, వాటిని సా.03.31 గం. వద్ద టెండరుదార్లు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో ఆ మునిసిపల్ కమిషనర్ లేదా వారి డిప్యూటీ తెరుస్తారు. పిలిచిన టెండర్ల షెడ్యూల్ ఈ క్రింది విధంగా: 1) టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ తేదీ: 02.08.2023, 2) ఇ-ప్రొక్యూర్‌మెంట్ పై టెండర్ల దాఖలు: 09.08.2023 మ.03.30 గం. వద్ద, 3) టెండర్లు తెరుచుట: 09.08.2023 మ.03.31 గం. వద్ద. తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్లాట్‌ఫాం https://tender.telangana.gov.in దర్శించండి. లేదా జల్‌పల్లి మునిసిపాలిటీ కార్యాలయం ఫోన్: 8074602033/8555870616/9652776588 సంప్రదించండి.

సం/- కమిషనర్, జల్‌పల్లి మునిసిపాలిటీ
DIPR.No.4908-PP/CL/Advt/1/2023-24, తేది: 02.08.2023



తెలంగాణ ప్రభుత్వం
శంషాబాద్ మునిసిపాలిటీ కార్యాలయం, రంగారెడ్డి జిల్లా

Lr.No.E1/120/SHBM/2023, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 01.08.2023

"శంషాబాద్ మునిసిపాలిటీలో రాళ్లగూడ రోడ్ వైపు RCC బాక్స్/స్లాబ్ కల్వర్ట్ నిర్మాణం" కొరకు నమోదిత కాంట్రాక్టర్ల నుండి టెండర్లు కోరబడుతున్నవి. ఆ మునిసిపాలిటీ కమిషనర్, 08.08.2023 మ.03.00 గం. వరకు టెండర్లు స్వీకరిస్తారు. మరియు వాటిని అదే తేదీన మ.03.15 గం.కు టెండరుదార్లు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో వారే తెరుస్తారు. పిలిచిన టెండర్ల షెడ్యూల్ క్రింది విధంగా: 1) టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ యొక్క తేది: 01.08.2023 మ.03.00 గం. వద్ద, 2) ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ల దాఖలు: 08.08.2023 మ.03.00 గం. వద్ద, 3) టెండర్లు తెరుచుట: 08.08.2023 మ.03.15 గం. వద్ద. తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్లాట్‌ఫాం https://tender.telangana.gov.in దర్శించండి లేదా శంషాబాద్ మునిసిపాలిటీ కార్యాలయం: 7337323577/7337336191 సంప్రదించండి.

సం/- కమిషనర్, శంషాబాద్ మునిసిపాలిటీ
DIPR.No.4911-PP/CL/Advt/1/2023-24, తేది: 02.08.2023

వార్త

ప్రకృతిని కాపీకొట్టే రచయిత ఉత్తమ రచనను ఉత్పత్తి చేయలేడు.

- రేనాల్డ్స్

# వాయిదాల పర్వం!

ఎన్నో ప్రజాసమస్యలు, ప్రభుత్వ విధానాలు కూలంకషంగా చర్చించి నిర్ణయాలు తీసుకొని దేశ ప్రజలకు దిశ,దశ నిర్దేశించాల్సిన, ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మగా, రాజ్యాంగానికి పుట్టినిల్లుగా భావిస్తున్న దేశ అత్యున్నత సభాసమావేశాలు జరుగుతున్న తీరు ప్రజాస్వామ్యవాదులు జీర్ణించుకోలేకపోతున్నారు. వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుండి నేటికీ వాయిదాల పర్వంలో కొనసాగుతున్నాయి. పార్లమెంటు ప్రతిష్ట ఇలా దిగజారిపోతే ప్రజాస్వామ్యం మంటగలిసిపోతుందని ప్రజాస్వామ్యవాదులు ఆవేదన చెందుతున్నారు. దేశంలో రాష్ట్రాలకు చెందిన ఎన్నో చట్టసభలకు, సమావేశాలకు ప్రజాప్రతినిధులకు అనుకరణీయంగా, ఆచరణీయంగా, ఆదర్శంగా ఉండాల్సిన దేశ అత్యున్నత వేదిక పార్లమెంటులోనే చర్చలకు అవకాశాలు లేకపోవడం అత్యంత దురదృష్టకరం.ఈ సభల నిర్వాకం ద్వారా ఎలాంటి సంకేతాలు ఇస్తున్నారో పెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి. ఒకటి,రెండు రోజులు కాదు. వారాల తరబడి సభలు చర్చలు లేకుండా వాయిదాలుపడుతుంటే ఏమనుకోవాలి? మణిపూర్‌లో జరిగిన అత్యంత దారుణమైన అమానవీయమైన సంఘటన పట్ల దేశవ్యాప్తంగా ఆమాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా ఆందోళనలు, ఆవేదనలు వ్యక్తమవుతున్నాయి. ఆసంఘటనపై పార్లమెంటులో చర్చించాలని విపక్షాలు ప్రారంభమైన మొదటి రోజునుంచే డిమాండ్ చేస్తున్నాయి. గతనెల 20వ తేదీన ఉదయం 11గంటలకు ఉభయసభలు ప్రారంభం కాగానే ఇటీవల మృతిచెందిన సిట్టింగ్ సభ్యులు మాజీ ఎంపిలకు ఉభయ సభలు సంతాపన ప్రకటించాయి. లోక్‌సభ తిరిగి సమావేశం కాగానే 'మణిపూర్, మణిపూర్' అంటూ ప్రతిపక్షపార్టీలు నినాదాలతో హోరెత్తించాయి. కొంతసేపు వాయిదాపడి తిరిగి సమావేశం అయినా ఇదే పరిస్థితి కొనసాగడంతో వాయిదాలపర్వానికి స్పీకర్ శ్రీకారం చుట్టారు. ఇక రాజ్యసభ మధ్యాహ్నం 12గంటలకు తిరిగి మొదలవ్వగానే అక్కడ కూడా అదే పరిస్థితి. మణిపూర్ అల్లర్లపై చర్చించాలని ప్రధానంగా ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనసభను కుదిపేసింది. ఆనాటి నుంచి ఉభయసభలు వాయిదాల మీద వాయిదాలు పడుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్వయంగా నోరువిప్పి మాట్లాడాలని ప్రతిపక్షాల డిమాండ్‌కు సానుకూలత వ్యక్తం కాకపోవడంతో ఉభయ సభల్లోనూ భారీ ఎత్తున నినాదాలు చేస్తూ ప్లకార్డ్ ప్రదర్శిస్తూ సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగిస్తున్నారు. అత్యంత కిరాతకమైన ఈ సంఘటనపై సమగ్రంగా చర్చిస్తే మరెన్నో వాస్తవాలు బయటకువచ్చే అవకాశాలున్నాయి. చర్చించకపోవడంతో అందుకు పాలకపెద్దలు ముందుకురాకపోవడం అనేక ఆరోపణలకు బలం చేకూర్చినట్లు అవుతుంది. వాస్తవంగా మణిపూర్‌లో సామాజికంగా, రాజకీయంగా ప్రాబల్య వర్గీయులైన మైతీలు తమను ఎస్టీలుగా గుర్తించాలని ఎంతోకాలంగా కోరుతున్నారు. వారి డిమాండ్‌ను అంగీకరిస్తే తమ అస్తిత్వం ప్రమాదంలో పడుతుందని కుకీలతోపాటు మరికొందరు ఆదివాసులు గట్టిగా వాదిస్తున్నారు. రక్షిత అటవీ ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపు పేరిట నిర్వాసితులను రాష్ట్రప్రభుత్వమే ఖాళీ చేయించడం, గిరిజన వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయింది. పాలకులు తమపై సవతితల్లి ప్రేమ కనబరుస్తున్నారని కుకీ విద్యార్థుల సంఘం చాలాకాలం క్రితమే గళమెత్తాయి. మైతీలను ఎస్టీజాబితాలో చేర్చడం కోసం కేంద్రానికి సిఫారసు చేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని మణిపూర్ హైకోర్టు కొద్దినెలల క్రితమే నిర్దేశించడంతో ఆదివాసుల్లో భయాందోళనలు పెరిగిపోయాయి. ఈ పరిస్థితుల్లో చోటు చేసుకున్న అమానుష సంఘటనల్లో దాదాపు 150 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.అరవైవేల మందికి పైగా నిర్వాసితులయ్యారు. మహిళలకు భద్రత లేకుండా పోయింది. సామూహిక అత్యాచారాలు, లైంగిక వేధింపులను అడ్డుకునేవారే లేకుండాపోయారు. పోలీసులు ఒక వర్గం వారికి చేయూతనిస్తున్నారనే ఆరోపణలే కాదు జరిగిన, జరుగుతున్న సంఘటనలను చూస్తే అవివాస్తవమనే నమ్మకం ఏర్పడుతున్నది. కేంద్ర సాయుధబలాలు,సైన్యం రంగంలోకి దిగినా పరిస్థితులు ఏమాత్రం మెరుగుపడలేదు. మణిపూర్‌లో శాంతిస్థాపనకు గవర్నర్ నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసినా ఆశించిన ప్రయోజనాలు చేకూరలేదు. స్థానిక పోలీసుయంత్రాంగం శాంతిభద్రతలు కాపాడడంలో ఘోరంగా విఫలమైందనేది వాస్తవం. సోమవారం దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ విషయంలో తీవ్రమైన ఆగ్రహం, అసంతృప్తి వ్యక్తంచేసింది. అత్యంత భయంకర పరిణామంగా పేర్కొన్నది. సాయుధమూకలకు మహిళలను పోలీసులే అప్పగించారన్న వార్తలు తమను తీవ్రంగా కలచివేశాయని ఆవేదన వ్యక్తం చేసింది. మే 4 తేదీన సంఘటన జరిగితే పద్నాలుగు రోజుల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ఏమిటని పోలీసులనే సూటిగా ప్రశ్నించింది. దేశవ్యాప్తంగా మహిళలకు వ్యతిరేకంగా నేరాలు జరుగుతున్న మాటవాస్తవమే అయినా మణిపూర్‌లో జరిగింది అసాధారణ సంఘటన అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.మరొకపక్క విపక్షాలు బుధవారం రాష్ట్రపతిని కలిసి విజ్ఞాపన పత్రం అందించారు. ఇప్పటికైనా పాలకపెద్దలు ఆలోచించాలి. పార్లమెంట్ సమావేశాల నిర్వహణకు కోట్లాది ప్రజాధనం ఖర్చు చేస్తున్నామనే విషయాన్ని పాలకపెద్దలు విస్మరించరాదు. మణిపూర్‌లో జరిగిన సంఘటనలు ప్రధానంగా శాంతిభద్రతలపై చర్చలకు అవకాశం ఇవ్వాలి.అలాగే దేశంలో ప్రజలు వరదలు, వానలు,ధరల మంటలు ఒకటేమిటి రకరకాల సమస్యలతో అల్లాడిపోతున్నారు. వాటిపై కూడా సమగ్రచర్చ జరిపి సమస్యలకు పరిష్కారంవైపు అడుగులు వేయాలి.

ఇది లేదని బాధలేనివాడు యోగి, ఎంతున్నా తృప్తి పడనివాడు భోగి.




అమ్మ

మర్రి విత్తనమంత చిన్న పద్యంలో మహావృక్షమంత అనుభవాన్ని ఇవ్వగలవాడు మహాకవి.



బైరన్

## ప్రజావాక్కు



### పిఆర్‌సి మీద ప్రకటన చేయని కేబినెట్

తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్‌సిమీద నిర్ణయం తీసుకుని ఐ.ఆర్ ప్రకటిస్తారని ఆశపడ్డ రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులునిరాశ, నిస్పృహలకు గురి అయినారు. వారం ముందు నుండే అన్ని పత్రికల్లో ఏజెండా అంశంగా పిఆర్‌సి ఉంటుందని కనీసం రెండు కరవు భత్యాలు ఇచ్చే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. తీరా కేబినెట్ సమావేశం తర్వాత టివీలకు అత్తుకుపోయి ఖుషీగా ఉన్న ఉద్యోగులకు తీపి కబురు లేకపోవడంతో నారాజు అయినారు. ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త చెప్పి, ఉద్యోగ, ఉపాధ్యాయులకు వరాలు ప్రకటించకపోవడం, పాత పెన్షన్ రద్దు పునరాలోచనగూర్చి చర్చించకపోవడం బాధాకరం.పిఆర్‌సి గడువు కూడా అయిపోయింది. నెల కూడా దాటింది. నాలుగు విడతల కరవు భత్యం బకాయి ఉంది. టీచర్లకు బదలీలు, పదోన్నతులు లేక అసంతృప్తిగా ఉన్నారు. కోర్టు కేసువల్ల వాయిదా పడుతూ ఉంది. ప్రభుత్వం మళ్లీ చర్చించి ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించి పిఆర్‌సి ప్రకటించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ప్రజలకు రక్షణ ఏది?

ఎన్నికల సమయంలో రాష్ట్రాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తున్న తమపార్టీ గెలుపుకోసం ప్రచారం చేసుకునే ప్రధాని గృహదహనాలు, పౌరుల మరణాలు, మహిళలపై అత్యాచారాలతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లో ఇంతవరకు పర్యటించలేదు. బాధితులను పరామర్శించలేదు. శాసనసభ ఎన్నికలు జరగబోతున్న రాజస్థాన్‌లో పర్యటించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఆ రాష్ట్రంలో పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.ఇది ఎంతవరకు సమంజసం.మణిపూర్‌లో శాంతి భద్రతలనునెలకొల్పి ఆ రాష్ట్రంలో నివసిస్తున్న ప్రజలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రధానికి లేదా?

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### దశాబ్దాలుగా అన్యాయమే

అసెంబ్లీ ఎన్నికలు దగ్గరకు వస్తున్న క్రమంలో అన్ని రాజకీయ పార్టీలు బిసిల పట్ల ఎప్పుడూ లేని ప్రేమను కనబరుస్తున్నాయి. దశాబ్దాలుగా బిసిలకు రాజకీయంగా అన్యాయం జరుగుతుంది. అన్ని రాజకీయ పార్టీలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిసిలకు జనాభా దామాషా ప్రకారం 50-60 సీట్లు కేటాయించాలి. బిసిలకు న్యాయం చేయాలి.

-రంగు శశిగౌడ్, సిద్ధిపేటజిల్లా

### నిద్రమత్తులో రోడ్డు ప్రమాదాలు

దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలురోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఎక్కడ చూసినా ఏదో చోట అత్యంత ఘోర దుర్ఘటనలతో మరణాల సంఖ్య పెరుగుతుంది. అయితే ఇవి ఎక్కువగా నిద్రమత్తు, మద్యంమత్తు, అతివేగంతో జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. డ్రైవర్‌లేదా వాహనదారుడు గంటలు, రోజుల తరబడి నడపడంతో అలసిపోతారు. అదే విధంగా ప్రయాణానికి ముందురోజు మద్యంసేవించడం వల్లవాహనం నడుపుతున్నప్పుడు నిద్రమత్తులోకి జారే అవకాశం ఉంటుంది. ఇటువంటి సమయాల్లో ఆగిఉన్న,కదులుతున్న బండిని ఢీకొడితే ప్రమాదం జరుగుతుంది. నిద్ర వస్తోందని అనుకున్నప్పుడు నడపకుండా పక్కనఆపేసికొంతసేపు పడుకోవాలి.వాహనాల వేగాన్ని నియంత్రణలో ఉంచుకోవాలి.మద్యం సేవించినడపరాదు. ఇవి పాటించడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చు.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రి జిల్లా

### ఆర్టీసీలో కొరవడిన అవగాహన

నగదురహిత లావాదేవీలు ప్రోత్సహించేందుకు ఎపిఎస్ఆర్టీసీ బస్సుప్రయాణాలలో యూనిఫైడ్ టికెటింగ్ సొల్యూషన్ సిస్టం విధానాన్ని2022లో ప్రవేశపెట్టింది.ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వారిమొబైల్స్ నుంచే నేరుగా టికెట్లు అందించేందుకు ఈ విధానం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఫోన్‌పే,గూగుల్‌పే, క్యూఆర్‌కోడ్,ఇతర యూపిఐ ద్వారా నగదు చెల్లించి టికెట్‌పొందే అవకాశం ఉండడం ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరం. డిజిటల్ చెల్లింపులతో చిల్లర సమస్య ఉండదు. డిజిటల్ విధానంపై ఆర్టీసీ సిబ్బందికి కూడా పూర్తి అవగాహన ఉండటం లేదు. దీంతో చాలా తక్కువ సంఖ్యలో మాత్రమే డిజిటల్ విధానంలో టికెట్లు పొందుతున్నారు. ఆర్టీసీ యాజమాన్యం ప్రకటనలు, పోస్టర్ల రూపంలో ఈ విధానంపై ప్రజలకు విస్తృతంగా ప్రచారం, అవగాహన కల్పించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

### విద్యార్థులకు సెలవులు తగ్గించాలి

కరోనావైరస్ కారణంగా విద్యార్థుల భవిష్యత్ దెబ్బతిన్నది. పాఠశాలలు మూసివేయడం వల్లవిద్యార్థులు విద్యకు దూరమయ్యారు. ఆన్‌లైన్ చదువులు అంతగా ఒంటబట్టలేదు. అలా రెండు విద్యాసంవత్సరాలు గడిచిపోయాయి. ప్రస్తుత పరిస్థితుల్లో కురుస్తున్న భారీ వర్షాల వలన విద్యార్థులకు ఎన్నడూ లేని విధంగా సెలవులు ఎక్కువగా వస్తున్నాయి. దీంతో విద్యాభ్యాసానికి కొంత ఆటంకంగా ఉండడంతో 2023-24 విద్యాసంవత్సరంలో సెలవులను తగ్గించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రాజకీయాల్లో ప్రజాస్వామ్య విలువల పతనం!

**తమపార్టీ గెలవటానికి ఎంత పెట్టుబడి కావాలి? భవిష్యత్తులో ఎంత మేరకు లాభాలు వస్తాయి అనే అంచనాలే తప్ప ప్రజాసంక్షేమం ఎవరికీ పట్టదు. ఇప్పుడు 'ప్రజాస్వామ్యం' అనేది ఏదో ఒక పార్టీ పేరుతో చెలామణి అవుతుంది. ఆ పార్టీ మొత్తం ఒక వ్యక్తి లేదా ఒక కుటుంబం చేతుల్లో బందీ అయిఉంది. గతంలో ఎన్నిక సమయంలో అభ్యర్థులను ఎంపిక చేసుకొనేటప్పుడు కొంతమేరకైనా కొన్ని విలువలు పాటించేవారు. విద్య సామాజిక సేవ, పార్టీలో కార్యకర్తలుగా నమ్మకంగా పనిచేసిన చరిత్ర, కుటుంబ నేపథ్యం, మొదలైన లక్షణాలను కొంతమేరకైనా చూసేవారు. ఇప్పుడు ఆ పాత పద్ధతులకు కాలం చెల్లింది. కులం, మతం, ప్రాంతం, డబ్బు, నియోజకవర్గంలో పలుకుబడి మాత్రమే అభ్యర్థుల ఎంపికకు అర్హతలుగా మారాయి. ఇందుకు ఏ పార్టీ కూడా అతీతం కాదు. అందుకే ఎన్నికల సమయంలో ఏ పార్టీలో గెలుపు అవకాశాలు ఉంటే ఆ పార్టీలోకి తేలిగ్గా పార్టీ ఫిరాయిస్తున్నారు.**

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

మరికొద్ది రోజుల్లో దేశంలో, వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు రానున్నాయి. అన్ని రాజకీయ పార్టీలు అప్రమత్తమై అంగబలాన్ని, అర్థబలాన్ని సమకూర్చుకుంటున్నాయి. దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలలో గెలవగలిగిన అభ్యర్థులనే ఎంపిక చేసుకుంటున్నాయి. వారికి కావలసిన లక్ష్యం ఒక్కటే. ఎలాగైనా అధికారంలోకి రావటం. అందుకు కావల్సిన అర్హతలతో కుటుంబ వారసత్వం, అవినీతి, నేరచరిత్ర, అక్రమ సంపాదన, పార్టీ ఫిరాయింపులు ఏమివున్నా అసలు పట్టించుకోవడం లేదు. పైగా ఇవి అదనపు అర్హతలని కూడా పార్టీలు భావిస్తున్నాయి. ఇప్పుడు రాజకీయ పార్టీలకు సిద్ధాంతాలు, విలువలు, గతంలో ఇచ్చిన హామీలు, ఎన్నికల ప్రణాళికలు అంత ముఖ్యం కాదు. అవి పేపర్లలో ప్రజల జ్ఞాపకాల అట్టడుగున మరుగునపడి ఉంటాయి. ఇప్పుడు ప్రజలు కూడా వాటిని అసలు పట్టించుకోవడం లేదు. రాజకీయ పార్టీలు, ప్రజలు కూడా తక్షణ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య పరస్పరం ఇచ్చి,పుచ్చుకునే సంబంధాలే నడుస్తున్నాయి. దీర్ఘకాలిక లక్ష్యాలు, ప్రయోజనాలు ఎవరికి పట్టడం లేదు. తమపార్టీ గెలవటానికి ఎంత పెట్టుబడి కావాలి? భవిష్యత్తులో ఎంత మేరకు లాభాలు వస్తాయి అనే అంచనాలే తప్ప ప్రజాసంక్షేమం ఎవరికీ పట్టదు. ఇప్పుడు 'ప్రజాస్వామ్యం' అనేది ఏదో ఒక పార్టీ పేరుతో చెలామణి అవుతుంది. ఆ పార్టీ మొత్తం ఒక వ్యక్తి లేదా ఒక కుటుంబం చేతుల్లో బందీ అయి ఉంది. గతంలో ఎన్నిక సమయంలో అభ్యర్థులను ఎంపిక చేసుకొనేటప్పుడు కొంతమేరకైనా కొన్ని విలువలు పాటించేవారు. విద్య సామాజిక సేవ, పార్టీలో కార్యకర్తలుగా నమ్మకంగా పనిచేసిన చరిత్ర, కుటుంబ నేపథ్యం, మొదలైన లక్షణాలను కొంతమేరకైనా చూసేవారు. ఇప్పుడు ఆ పాత పద్ధతులకు కాలం చెల్లింది. కులం, మతం, ప్రాంతం, డబ్బు, నియోజకవర్గంలో పలుకుబడి మాత్రమే అభ్యర్థుల ఎంపికకు అర్హతలుగా మారాయి. ఇందుకు ఏ పార్టీ కూడా అతీతం కాదు. అందుకే ఎన్నికల సమయంలో ఏ పార్టీలో గెలుపు అవకాశాలు ఉంటే ఆ పార్టీలోకి తేలిగ్గా పార్టీ ఫిరాయిస్తున్నారు. నిన్నటి దాకా చెడ్డ తిట్టిన పార్టీలోకే ప్రజలు ఏమనుకుంటారోననే వెరపు, జంకు లేకుండా తమ మందీమార్బాలంతో అట్టహాసంగా, బాజాబజంత్రీలతో పార్టీలు ఫిరాయిస్తున్నారు. అలాగే ఇతర పార్టీలు కూడా 'నవ్విపోదురుగాక నాకేమి సిగ్గు' అన్నట్లుగా వారికి స్వాగత, సత్కార్యాలు చేసి తమ పార్టీ కండువాలు కప్పుతున్నారు. పైగా చాటుమాటుగా కాకుండా బాజాప్తా బహిరంగ సభలుఏర్పాటు చేసి, తమ అనుచరులతో సహా మరీ పార్టీలు ఫిరాయిస్తున్నారు. ఈ నాయకుల గుణగణాలతో, గత చరిత్రకు అంత ప్రాధాన్యత లేదు.



వారు వచ్చిందే చాలు అన్నట్లు మరోపార్టీ వారిని తమలో కలిపేసుకుని పార్టీ పదవులు కట్టబెడుతున్నారు. ఒకప్పుడు ఏ పార్టీ అయినా, తమ పార్టీ సీనియర్ నాయకులతో చర్చించి, అభ్యర్థుల ఎంపిక కమిటీతో పలు విధాలు ఆలోచించి అధిష్టాన వర్గం నిర్ణయించేది. వారి సలహా, సూచనల మేరకు పార్టీ టికెట్ల పంపిణీ జరిగేది. ఇప్పుడు పరిస్థితులు మారాయి. ఎన్నికల వ్యూహరచన అంతా సాంకేతిక నిపుణులతో కూడిన ఎన్నికల కన్సల్‌టెన్సీలు చేస్తాయి. ఇటీవలే రంగప్రవేశం చేశాయి. ఈ సంస్థలకు పార్టీ పెద్దలు కోట్ల రూపాయల ఫీజులు చెల్లించి వారు చెప్పే సలహాలు పాటిస్తే చాలు. వారే నియోజకవర్గాలను శాస్త్రీయంగా అధ్యయనం చేసి గెలుపు గుర్రాలను నిర్ణయిస్తారు. ఈ కన్సల్‌టెన్సీలు చాలా ఖరీదైనవి. వీరి సలహాలను కేంద్రంలోని పార్టీ అధిష్టానం ఒప్పుకొని తీరాలి. లేకపోతే ఎప్పుడైనా వారు ఒప్పంద కాంట్రాక్టును రద్దు చేసుకుంటారు. వారు తమ సాంకేతిక నిపుణులతో సిబ్బందితో నియోజకవర్గాలను పోలింగ్ బూత్‌వైజ్‌గా విభజించుకొని, జల్లెడ పడతారు. వారు ఎన్నికల సర్వేలు చేయడంలో, సమస్యల అధ్యయనంలో శిక్షణ పొందిన నిపుణులు. వారు నియోజకవర్గంలో మొత్తం విస్తీర్ణంలో జనాభా స్త్రీ, పురుషులు, కులాలు, మతాలు, వర్గాలు టికెట్ ఆశించేవారు, గ్రూపు తగాదాలు, పార్టీలో అసంతృప్తులు వారి ఆర్థిక స్థితిగతులు, అనుకూల ప్రతికూల అంశాలు మొదలైన అన్ని విషయాలను స్పష్టంగా, క్షుణ్ణంగా, శాస్త్రీయంగా సర్వేలు నిర్వహించి ప్రతి చిన్న విషయాన్ని లోతుగా అధ్యయనం చేసి నియోజకవర్గాల వారిగా గెలవగల అభ్యర్థుల లిస్టును, పార్టీ అధిష్టానవర్గానికి లిఖిత రూపంలో, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తగిన విశ్లేషణలతో, గణాంకాల ఆధారాలతో గ్రూపులతో నిష్పాక్షిక నివేదిక తయారు చేసి ఇస్తారు. వారి సలహాలను పాటించిన పార్టీలు కేంద్రంలోనూ, రాష్ట్రాల్లోనూ గతంలో అధికారంలోకి వచ్చాయి. అందుకే ప్రశాంత్‌భూషన్ వంటి కన్సల్‌టెన్సీలకు ప్రాముఖ్యత, విశ్వసనీయత పెరిగాయి. వీరి సలహాలు, సూచనలు పార్టీ అధిష్టానం ఎంతమేరకు పాటిస్తాయి అనేది వారి ఇష్టం. ఇప్పుడు ఎన్నికలు చాలా ఖరీదైనవి. కోట్లు ఖర్చు పెట్టగలిగినవారే ఎన్నికల బరిలోకి దిగాలి. సిద్ధాంతాలు, విలువలుహుళక్కి వారికి అధికారం చేపట్టడమే అంతిమ లక్ష్యం. అభ్యర్థులు ఎంతగా దిగజారి, ఎన్ని బండబూతులు తిట్టగలిగితే సమాజంలో వారికి అంత పాపులారిటీ పెరుగుతుంది. ఈ రోజుల్లో ప్రచార, ప్రసార సాధనాలు, సోషల్ మీడియా గ్రూపులు అన్నీ తమ విశ్వసనీయతను కోల్పోయాయి. అవి కారుకూతలను యథాశక్తి ప్రచారం చేసి వాటిని వ్యాపార సరుకుగా అమ్ముకుంటున్నాయి. ఈ రోజుల్లో ప్రతి రాజకీయ పార్టీకి సొంత మీడియా సంస్థలు ఉన్నాయి. అవి అందించే సమాచారం ఆడియో, విడియోలు 90 శాతం బూటకం అని సామాన్య ప్రజలకు కూడా తెలుసు. ఫేక్‌న్యూస్, పేయిడ్ న్యూస్‌ను ప్రజలు గుర్తిస్తున్నారు. వాటిని ఆస్వాదిస్తున్నారు కూడా. టీవీల్లో రాజకీయ విశ్లేషకులు ముఖం చూడగానే ఆయన ఏ పార్టీకి కొమ్ముకాస్తున్నాడో, ఏం మాట్లాడతాడో ముందుగానే ప్రజలు అంచనా వేస్తున్నారు. టివీ చర్చల్లో పాల్గొనే రొటీన్ ఆస్థాన విద్వాంసులు విశ్లేషణలు వెగటు పుట్టిస్తున్నాయి. వారు ఎన్నడూ నిజాలు మాట్లాడరనీ, నిష్పాక్షికత పాటించరనీ ప్రజలు ముందుగానే నిర్ణయానికి వచ్చేశారు. ప్రస్తుతం మనదేశంలో రాజకీయ ముఖచిత్రం ఇలా ఉంది. భవిష్యత్తులో ఏమి కానుందో? ●

# పొత్తుల పంచాయతీ తెగేనా?

బొల్లం సునీల్ కుమార్

వచ్చే 2024 సార్వత్రిక లోక్‌సభ ఎన్నికలలో భారతీయ జనతాపార్టీ హ్యాట్రిక్ కొట్టకుండా నరేంద్ర మోడీని ప్రధాని కాకుండా నిలువరించడానికి దేశంలోని 26 పార్టీలు కలిసి ఇండియా ( ఇండియన్ నేషనల్ డెవలప్మెంట్ ఇంక్లూజివ్ అలియన్స్)గా జతకట్టాయి. భారత్ జోడోయాత్రతో నూతన ఉత్సాహంతో ఉండడమే కాకుండా ఇటీవల కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో సాధించిన విజయంతో మంచి ఊపు మీద ఉన్న కాంగ్రెస్ విపక్షాలన్నింటిని ఏకతాటిపై తెచ్చి జతకట్టే ప్రయత్నంలో కొంతవరకు సఫలీకృతమైందని అనొచ్చు. ఇండియా 26 జాతీయ, ప్రాంతీయ పార్టీల కలయిక ఏర్పడ్డ కూటమి మంచి రాజకీయ దురందరుల నేతృత్వంలో ప్రస్తుతానికి బలంగా కనబడుతుంది. ప్రస్తుతం ఈ కూటమి లోక్‌సభలో 143 సీట్లు కలిగి ఉంది. అలాగే రాజ్యసభలో 245 సీట్లకుగాను 98 సీట్లు కలిగి ఉంది. దేశం మొత్తంలోని 4036 అసెంబ్లీ స్థానాలకు గాను 1934 చోట్ల ప్రాతినిధ్యం వహిస్తుంది. దేశంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 11 చోట్ల అధికారంలో ఉంది. ఇక ప్రాంతాల వారీగా బలాలను బేరీజు వేసుకుంటే దక్షిణాదిన కేరళలో ముఖ్యమంత్రి పినరయ్ విజయ్ నేతృత్వంలోని ఎల్‌డిఎఫ్ కూటమి అలాగే కాంగ్రెస్ నేతృత్వంలోని మరో కూటమి యుడిఎఫ్ కూడా బలంగా ఉంది. తమిళనాడులోని స్టాలిన్ ప్రభుత్వం డిఎంకె 34 పార్లమెంటు స్థానాలను 24 లోక్‌సభ, 10 మంది రాజ్యసభ సభ్యులను కలిగి ఉంది. వైకోకు చెందిన ఎండిఎంకే కూడా మద్దతుగా ఉంది. కర్ణాటకలో కూడా కాంగ్రెస్ పార్టీయే ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణలో ముఖ్యమంత్రి కెసిఆర్ తెరాసను బారాసగా మార్చి దేశ రాజకీయాల్లో అడుగు పెట్టాలని చూస్తున్నా ప్రస్తుతానికి దక్షిణాదిలో ఇండియాకు సానుకూలంగానే ఉంది. ఇక ఉత్తరాది విషయానికి వస్తే ఇండియా కూటమికి పురుడు పోసి పేరు పెట్టిన మమత దీదీ తృణమూల్ కాంగ్రెస్ బెంగాల్‌లో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించి తన పట్టును కొనసాగిస్తుంది. అలాగే అక్కడ





సుదీర్ఘకాలం పాలించిన కమ్యూనిస్టు పార్టీ కూడా కూటమిలో భాగస్వామిగానే ఉండడం కలిసి వచ్చే అంశం. ఇక ఇండియా మొదటి సమావేశానికి వేదికైన బీహార్ విషయానికి వస్తే అప్రతిహతంగా విజయయాత్రను కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి నితీష్ కుమార్ జెడిపార్టీ లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన కుమారుడు తేజస్వి యాదవ్ నేతృత్వంలోని ఆర్జెడిలు బలంగా ఉన్నాయి. మహారాష్ట్రలో శరత్‌పవార్, ఎన్‌సిపి పార్టీ, ఉద్ధవ్ థాక్రేకు చెందిన శివసేన పార్టీలు జట్టుకట్టాయి. దేశ రాజకీయాల్లో పెనుమార్పులకు శ్రీకారం చుట్టిన కేజ్రీవాల్ హయాంలోని ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో బలీయశక్తిగా ఎదిగింది. అలాగే ఉత్తరప్రదేశ్‌లో అఖిలేష్ ఎస్పీ పార్టీ జమ్మూకాశ్మీర్‌లో ఫారుక్ అబ్దుల్లా, ముక్తి మహబూబ్ పార్టీలు కూటమికి ఊపిరి అందిస్తున్నారు. ఇండియా కూటమి మొత్తంగా చూస్తే బలంగా కనబడుతున్నప్పటికీ మెజార్టీ రాష్ట్రాలలో కూటమిలోని పార్టీలు గత ఎన్నికల్లో ప్రధాన పక్షాలుగా పోటీపడ్డాయి.బీహార్‌లో నితీష్ కుమార్, లాలూ తనయుడు తేజస్వి యాదవ్ నువ్వా నేనా అన్నట్లు మాటల యుద్ధంతో తలపడ్డారు. అలాగే పంజాబ్‌లో ఆమ్ ఆద్మీపార్టీ కాంగ్రెస్‌లు కుస్తీపడ్డాయి. ఇలా చాలా రాష్ట్రాల్లో హోరాహోరీగా తలపడ్డాయి. రాష్ట్రాలలో ఆయా పార్టీలు బలమైనవిగా ఉన్నాయి. ఇక్కడే అసలైన సమస్య ఉత్పన్నమవుతున్నది. రాజకీయాలలో శాశ్వత శత్రుత్వం శాశ్వత మిత్రుత్వం ఉండవు అనేది నానుడి. కానీ క్షేత్రస్థాయిలో విరోధి పార్టీ కార్యకర్తలతో ఒక్కసారిగా మిత్రుత్వం, సీట్ల పంపిణీ విషయంలో కూడా పేచీలు వచ్చే అవకాశం మెండుగా కనబడుతున్నది. ఇండియా కూటమికి వెన్నుముక ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ. కానీ ఆ పార్టీ ప్రస్తుత అధ్యక్షుడు మల్లిఖార్జున ఖార్గే. తాము అధ్యక్ష పదవికి, ప్రధాని పీఠానికి రేసులో లేమని ముందుగానే అస్త్ర సన్యాసం చేశారు. ఇక మిగిలిన వారిలో తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బలమైన అభ్యర్థిగా కనబడుతున్నప్పటికీ ఆమె అభ్యర్థిత్వాన్ని మిగిలిన పార్టీలు, ప్రధాని రేసులో తానుకూడా ఉన్నాను అంటున్నబీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ సమర్థిస్తారా? అలాగే మేధావి వర్గంలో మంచి పేరును సంపాదించుకున్న ఆమ్ ఆద్మీపార్టీ అధినేత కేజ్రీవాల్ వైపు మొగ్గు చూపుతారా లేక అన్ని పార్టీల సమన్వయంతో కాంగ్రెస్ అధ్యక్షులు దళిత సామాజిక వర్గానికి చెందిన మల్లిఖార్జున ఖార్గేనే ఎన్నుకొంటారా అనేది ముంబైలో జరిగే కూటమి మూడవ సమావేశం వరకు వేచి చూడాల్సిందే. ●

# మణిపూర్‌లో మంటలు చల్లారేదెలా?

డా.బుర్ర మధుసూదన్ రెడ్డి

ఈశాన్య భారతంలోని మణిపూర్ రాష్ట్రం జనాభా 3.22 మిలియన్ల వరకు ఉంటుంది. ఈ రాష్ట్రలోయ ప్రాంతంలో మెజారిటీ మైతీ హిందువులు, మైనారిటీలో కుకీలతో పాటు 30కిపైగా ఇతర గిరిజన తెగలు జీవనం గడుపుతున్నారు. గిరిజన తెగలు, లోయలోని మైతీలకు సంబంధించిన మిలిటెంట్‌గ్రూపుల మధ్య 1947 పూర్వం నుంచే తరుచుగా అనేక జాతి సంఘర్షణలు జరగడం, తాత్కాలికంగా సమసిపోవడం చూస్తున్నాం. దాదాపు 60 శాతం మైతీ మెజారిటీ కలిగిన మణిపూర్‌రాష్ట్రంలో మైతీల చేతిలో పాలనాపగ్గాలు కొనసాగుతుండడం, అల్పసంఖ్య 'కూకీ, నాగా, జో' (40 శాతం) ఇతర గిరిజనులకు ప్రభుత్వంలో సరైన ప్రాతినిధ్యం లేకపోవడంతో రెండు జాతుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గున మండుతున్నది. కుకీ మెజారిటీగా ఉన్న కొండ ప్రాంతంలో మైతీ వర్గం కుటుంబాలను, అదే విధంగా మెజారిటీ మైతీలు ఉన్న లోయ ప్రాంతంలో కుకీలను నిర్దాక్షిణ్యంగా కాల్చివేయడం, ప్రజలను హింసించడం, ఇండ్లు తగలబెట్టడం, మహిళల్ని వివస్త్రల్ని చేయడం, మానభంగాలకు కూడా వెనుకాడకపోవడం లాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయి. మైతీ వర్గానికి చెందిన మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్. బిరేంద్రసింగ్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘర్షణలను అదుపు చేసే ప్రయత్నాల్లో పూర్తిగా విఫలమయిందని పలువురు వాపోతున్నారు. గత మూడు నెలలుగా వర్గ విద్వేషాలతో మణిపూర్ పెను మంటల్లో కుతకుత ఉడుకుతోంది. పోలీసు స్టేషన్లు, పోలీసు దళాల క్యాంపుల నుంచి వేల సంఖ్యలో అత్యాధునిక ఆయుధాలను లాక్కెళ్లి వైరివర్గాలను కాల్చివేయడం, గృహదహనాలు, హత్యలు, అత్యాచారాలు, జుగుప్సాకర నేరాలు, మహిళలపై లైంగిక వేధింపులు యధేచ్ఛగా చేసే దుస్థితికి చేరడం అత్యంత హేయనీయం. కడు విచాకరం. అల్లరి మూకలపై ఉక్కుపాదం మోపడంలో ప్రభుత్వయంత్రాంగం, కేంద్ర సాయుధ బలగాలు కూడా విఫలం కావడంతో నేటికీ దారుణ దాడులు నిరాటంకంగా కొనసాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం తమపై సవతితల్లి ప్రేమను కుమ్మరిస్తున్నదని, అటవీ రక్షిత ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపుపై కుకీ వర్గీయులు గతం నుంచే నిరసన గళాలు వినిపించడం మనకుతెలుసు. ఈ సమయంలో సంకుచిత ప్రయోజనాలను మణిపూర్‌లోని అసాంఘిక శక్తులు మానవత్వానికి మంటలు పెడుతున్నారు. ప్రభుత్వాలు, బాధ్యతగల పౌర సంఘాలు ఇరుపక్షాల మధ్య నిలిచి ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని చూపని యెడల మణిపూర్ ఘటనలు ఇతర రాష్ట్రాలకు కూడా పాకడానికి ఎంతోదూరం లేదనే హెచ్చరికలు కూడా వింటున్నాం. ఇటీవల స్థానిక కోర్టు మైతీలకు షెడ్యూల్డ్ కాస్ట్ హోదా అనుమతించడంతో మైనారిటీ కుకీలు అగ్గి మీద గుగ్గిలం అయ్యారు. తమ కొండప్రాంతంలో మైతీలు భూములను కొనుగోలు చేయడం, కొంత ప్రాంత ఖనిజ సంపదపై కన్నేయడం, ఉద్యోగాలను కొల్లగొట్టి తమ ఉనికికే ప్రమాదకరంగా మారవచ్చని భావించి ఆ కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఘర్షణలు ప్రారంభించారు.



ఈ కోర్టు తీర్పుతో కుకీల ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు భూములను మైతీలు లాక్కుంటారని కుకీలు భావించడంతో జాతిపోరు తీవ్రస్థాయిలో సాగుతున్నది. 03మే 2023న ప్రారంభమైన ప్రస్తుత పోరు గత మూడు నెలలుగా భీకర యుద్ధంలా తలపిస్తున్నది. మెజారిటీ మైతీ పక్షాలు కుకీ తెగలను తీవ్రవాదులుగా భావించి వారి ప్రార్థనాస్థలాలను ధ్వంసం చేశారని కుకీలు ఆరోపిస్తున్నారు. ఇటీవల సుప్రీంకోర్టు చొరవ తీసుకొని రాష్ట్ర కోర్టు ఇచ్చిన రిజర్వేషన్ తీర్పుకు స్టేఇచ్చినప్పటికీ పరిస్థితులు అదుపులోకి రాకపోగా మరింత భీకరంగా కొనసాగడం కొంత భయాన్ని కలిగిస్తున్నది. కుకీ గిరిజన గ్రామాలకు నిప్పంటించడం, వేలమంది కుకీలను హింసించడంతో కుకీలు కూడా ప్రతిఘటిస్తూ హింసాత్మక ఘటనలకు పూనుకోవడంతో ఇరుపక్షాలకు చెందిన 140 మంది అమాయక ప్రజలు మరణించడం, వేలమంది గాయపడడం, కొన్ని మానభంగ కేసులు నమోదుకావడం లాంటి భయానక, అవమానకర పరిస్థితుల్లో తమ ఆవాసాలు వదిలి 60వేల మందిప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని సురక్షిత ప్రాంతాలకు వలస పరుగులు తీస్తున్నారు. నేటికీ మణిపూర్‌లో ఇంటర్నెట్ సౌకర్యాలను నిలిపివేత కొనసాగుతున్నది. కుకీవర్గ ఇద్దరు మహిళల్ని వివస్త్రలను చేసి హింసిస్తూ నడిరోడ్డు, పొలాల్లో నగ్నంగా నడిపించడమే కాకుండా సామూహిక మానభంగాలు చేశారని కాంగ్‌పోక్సి జిల్లాలో 04 మే 2023 జరిగిన దుర్ఘటన నాటి వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. దీంతో మణిపూర్ మంటలకు ఆజ్యం పోసినట్లయింది. మైతీ వర్గీయులు దాడులతో తాము అభద్రతకు లోనవుతున్నామని, తమకు ప్రత్యేక రాష్ట్రం లేదా పాలన కావాలని, తమకు పూర్తిగా న్యాయం జరగాలంటే కుకీలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని కుకీవర్గీయులు భీష్మించుకొని పోరాడుతున్నారు. కేంద్రంలో,రాష్ట్రంలో బిజెపి సర్కార్లు ఉండడంతో ఆ పార్టీ డబుల్ ఇంజన్ ప్రభుత్వాల మీద బాధ్యత ఎక్కువగా ఉందని, ఇటీవల హోంశాఖా మంత్రి అమిత్‌షా మణిపూర్ పర్యటన చేసి గవర్నర్ నేతృత్వంలో శాంతికమిటీని ఏర్పాటు చేసి చర్చలు జరిపినా పరిస్థితుల్లో ఏ మార్పురాకపోవడం, ప్రధాని ఈ పోరు పట్ల ఇప్పటివరకు మాట్లాడకపోవడం విమర్శలకు తావిస్తున్నది. మహిళల సామూహిక మానభంగాల ఘటనకు స్పందించిన ప్రధాని ఈ ఘటనకు కారణమైన వారిని వదిలేదిలేదని విశ్వాసం ప్రకటించడం చూశాం. ఈ అమానవీయ ఘటనలకు స్పందించిన సుప్రీం కోర్టు నేటి హింసాత్మక పరిస్థితులను అదుపులోకి తీసుకురావడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని హెచ్చరికలు చేయడం వరకు పరిస్థితులు దిగజారడం విచారకరం. సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా స్పందించి పాలకుల అలసత్వాన్ని ఎండగడితే ప్రత్యేక దర్యాప్తునకు ఆలోచిస్తున్నామని తెల పడం నేటి దుర్భరపరిస్థితులకు అద్దంపడుతున్నది. పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం పెట్టేవరకు మణిపూర్ పరిస్థితులు దిగజారడం సమైక్య భారతావనికి మంచిదికాదు. రాజకీయ పార్టీలకు ఓటు బ్యాంకు గెలవడం కావాలి. సమస్య పరిష్కారం కాదు. ఒకరిమీద మరొకరు బురదజల్లుకోవడం, వర్గాల వారీగా ప్రజలను విభజించడం అనాదిగా జరుగుతూనే ఉంది. నేడు వదంతుల వ్యాప్తిని అరికట్టాలనే నెపంతో అంతర్జాల సేవలను నిషేధించడం కూడా సమస్యకు శాశ్వత పరిష్కారం కాదని, చర్చలకు ద్వారాలు తెరిచే ప్రయత్నాలు చేయడమే సంక్షోభానికి చికిత్స అని పాలకులు నమ్మాలి. ఓటు రాజకీయాలతో ప్రజల ప్రాణాలను తాకట్టు పెట్టడం ఖండనీయం. ప్రత్యేక పాలనకు కుకీలు పట్టుబడటం, మైతీలు మణిపూర్ సమగ్రత పాటలు పాడంతో చర్చలు ఒక కొలిక్కి వచ్చేలా కనిపించడం లేదు. ●

# టోల్‌ప్లాజాల వద్ద ఇక ఆగక్కర్లేదు

## కేంద్ర రహదారుల శాఖ సహాయ మంత్రి వికెసింగ్





**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** దేశంలోని జాతీయ రహదారులపై టోల్‌ప్లాజాల వద్ద వాహనదారులు ఆగనవసరంలేకుండా త్వరలో కొత్త టోల్ వ్యవస్థను అమలు చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అధునాతన సాంకేతికతతో కూడిన ఈ వ్యవస్థ అమల్లోకి వస్తే ప్రయాణికులు ఇకపై టోల్ ప్లాజాల వద్ద ఆగనవసరం కూడా వేచి ఉండాల్సిన అవసరం ఉండదని కేంద్ర ఉపరితల రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ సహాయమంత్రి వికెసింగ్ తెలిపారు. బుధవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న ఫాస్టాగ్ సిస్టమ్ స్థానంలో అధునాతనమైన టోల్ వ్యవస్థ లేదా ఓపెన్ టోల్ సిస్టమ్ అమలుకు సంబంధించిన ట్రయల్స్ కొనసాగుతున్నాయన్న ఆయన ఇది విజయవంతం కాగానే అమల్లోకి తీసుకురానున్నట్లు చెప్పారు. ఈ నూతన వ్యవస్థ ద్వారా సామర్థ్యం మెరుగుపడటంతో పాటు ప్రయాణ సమయం తగ్గుతుందన్నారు. అలాగే కి.మీల ఆధారంగా చెల్లింపులు చేయవచ్చని తెలిపారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఫాస్టాగ్ వ్యవస్థతో టోల్ ప్లాజాల వద్ద వేచి ఉండే సమయాన్ని 47 సెకన్లకు తగ్గించగలిగామని ఆ సమయాన్ని 30 సెకన్ల కంటే తక్కువకు తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. ఉపగ్రహ, కెమెరాలు వంటి సాంకేతికత ఆధారితంగా పనిచేసే ఈ నూతన టోల్ వ్యవస్థను ప్రస్తుతం ఢిల్లీ, మీరట్ ఎక్స్‌ప్రెస్‌వేలో పైలట్ ప్రాజెక్టు కింద పరీక్షిస్తున్నట్లు చెప్పారు. జాతీయరహదారులపైకి ప్రవేశించినప్పుడు టోల్ ప్లాజా వద్ద వాహన రిజిస్ట్రేషన్ ప్లేట్‌ను కెమెరా స్కాన్‌చేసి డేటాను క్రోడీకరిస్తుంది. ప్రయాణించిన కిలోమీటర్లకు ఛార్జీలు విధిస్తుంది. టెలికాంతో పాటు అన్ని రంగాలలో ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న కృషి ఫలితంగానే ఇలాంటి పురోగతి సాధ్యమవుతోంది. టెలికమ్యూనికేషన్స్ రంగం అన్ని ఇతర రంగాలతో అనుసంధానంగా ఉంది అని మంత్రి తెలిపారు. మరోవైపు ఈ ఏడాది మార్చిలో ఢిల్లీలో సిసిఐ ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో కేంద్ర రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ ఇదే అంశంపై మాట్లాడిన విషయం తెలిసిందే. జాతీయ రహదారులపై టోల్ ఫీజు వసూలుకు జిపిఎస్ ఆధారిత వ్యవస్థను అమలుచేయాలనుకుంటున్నామని ప్రకటించారు. ప్రస్తుతం ఉన్న టోల్ ప్లాజాల స్థానే వీటిని ఏర్పాటు చేస్తామన్న ఆయన వీటివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడంతో పాటు, ప్రయాణించిన దూరానికే ఫీజు వసూలు చేయడం వీలుపడుతుందన్నారు.



## ఢిల్లీలో టమాటా

# ధరల మంటలు

## కిలో రూ.259కి విక్రయం

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** దేశరాజధాని ఢిల్లీలో టమోటా ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. మదర్‌డైరీ అధ్వర్యంలో టమోటాలను కిలో ఒక్కింటికి 259 రూపాయలకు విక్రయిస్తున్నారు. సఫల్ రిటైల్ స్టోర్లలో కూడా ఇవేధరలు కొనసాగాయి. నెలరోజులనుంచి టమోటాధరలకు రెక్కలు వచ్చినసంగతి తెలిసిందే. ఒకప్పుడు ధరలు లేక రోడ్లపైనే పారబోసిన సందర్భాల నుంచి ఇపుడు టమోటాలను అతిప్రియంగా భద్ర పరుచుకునే పరిస్థితి వచ్చింది. కేంద్రప్రభుత్వం జోక్యంతో టమోటాలధరలు సబ్సిడీ రేట్లకు విక్రయించారు. తగ్గినట్లే తగ్గి మళ్లీ ధరలు పుంజుకున్నాయి. వినియోగవ్యవహారాల మంత్రిత్వశాఖ గణాఈంకాలప్రకారం టమోటా రిటైల్‌ధరలు బుధవారం 203 నుంచి ప్రారంభం అయ్యాయి. మదర్‌డైరీకి చెందిన సఫల్ రిటైల్ స్టోర్లలో ఈ ధరలు కిలోకు 259రూపాయలుగా కొనసాగినట్లు తేలింది. దక్షిణాది రాష్ట్రాల్లో వర్షాలు, వరదలకు పంట దెబ్బతినడంతో ఉన్న పంటను ఇతర రాష్ట్రాలకు ఎగుతమలు చేస్తుండటంతో సరఫరా కొరత ఏర్పడి డిమాండ్ గణనీయంగా పెరిగింది. కొత్తపంట వచ్చేంత వరకూ ఇదే పరిస్థితి కొనసాగుతుందని అంచనా. ఆజాద్ పూర్‌ఖ మండికి కొత్త పంట తక్కువగా మాత్రమే వస్తోంది. ఢిల్లీ నగరానికి మొత్తంగా ఆజాద్ పూర్‌మండి నుంచే టమోటాలు సరఫరా అవుతాయి. సరఫరా కొరత కారణంగానే ధరలు మరింతగాపెరిగినట్లు మదర్‌డైయిరీ ప్రతినిధి వివరించారు. ఆజాద్‌పూర్‌మండిలో టోకుధరలు పరిశీలిస్తే కిలో ఒక్కింటికి 170 నుంచి 220 రూపాయలవరకూ పలికింది. ఆజాద్‌పూర్ టమోటా సంఘం అధ్యక్షుడు అశోక్‌కౌశిక్ మాట్లాడుతూ కొత్తపంట వచ్చినా సరఫరా లేమితో ధరలు పెరుగుతున్నట్లుచెప్పారు. పంట సాగుచేసే రాష్ట్రాల్లో భారీ వర్షపాతం వల్లనే దిగుబడి నశించిందన్నారు. కేవలం 15 శాతం టమోటా మాత్రమే ఆజాద్‌పూర్ మండికి వచ్చిందని ఆరు చిన్నసైజు ట్రక్కుల్లో వచ్చాయని, కర్ణాటక ఆంధ్రప్రదేశ్‌లనుంచి వచ్చినట్లు కౌశిక్ వివరించారు. పరిస్థితి వచ్చే పదిరోజుల్లో కొంత మెరుగవుతుందని ఆకాంక్షించారు.

# వారికి రాళ్లు, సిలిండర్లు ఎక్కడివి?

# 'నూహ్' హింస ముందస్తు ప్రణాళికే!

**గురుగ్రామ్, ఆగస్టు 2:** రెండు వర్గాల మధ్య చెలరేగిన ఘర్షణలతో హర్యానాలోని నూహ్ జిల్లాలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. అక్కడ చెలరేగిన హింసపై రాష్ట్ర హోం మంత్రి అనిల్ విజ్ మీడియాతో మాట్లాడారు. అది ముందస్తు ప్రణాళిక ప్రకారం జరిగిన హింసగా అనిపిస్తున్నట్లు చెప్పారు. 'ప్రస్తుత పరిస్థితులు అదుపులో ఉన్నాయి. ఘర్షణలు చెలరేగిన ప్రాంతాల్ని ఎనిమిది సెక్టార్లుగా విభజించి పోలీసులు పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. అలాగే సిసిటివి ఫుటేజ్‌లను పరిశీలిస్తున్నాం. ఇప్పటి వరకు 41 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశాం. 116 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నాం. గురుగ్రామ్, రేవారీ, సోహ్నా ప్రాంతాల్లో మరికొందరిని అరెస్టు చేశాం' అని చెప్పారు. అలాగే ఈ ఘటన వెనక ఉన్న సూత్రధారులను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 'ఈ హింసలో మేడల రాళ్ల దాడి, నిప్పంటించడం కనిపించింది. ఇది అప్పటికప్పుడు జరిగింది కాకపోవచ్చు. శాంతియుత పరిస్థితులను దెబ్బతీసేందుకు ముందస్తు ప్రణాళిక ప్రకారం జరిగినట్లు కనిపిస్తోంది. లేకపోతే ఇళ్ల మేడలపై అన్ని రాళ్లు ఎక్కడి నుంచి వచ్చాయి? సిలిండర్లు ఎక్కడివి? అక్కడ అన్ని సిద్ధంగా ఉన్నాయి. అందుకే ఇక్కడ చెలరేగిన హింస గంటల వ్యవధిలోనే పలు ప్రాంతాలకు వ్యాపించింది. ఫైరింగ్ కూడా జరిగింది. పోలీసు స్టేషన్‌కు కూడా నిప్పంటించారు. వారికి ఆయుధాలు ఎక్కడి నుంచి వచ్చాయి' అని ప్రశ్నించారు. అలాగే రాష్ట్రంలో ప్రజలందరికీ భద్రత కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పొరుగున ఉన్న హర్యానాలో హింస చెలరేగడంతో దేశ రాజధాని ఢిల్లీలోని సున్నిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. అదనపు బలగాలను మోహరించారు. నూహ్‌లో జరిగిన ఘర్షణలను వ్యతిరేకిస్తూ కొన్ని వర్గాలు నిరసనకు దిగాయి. ఈ ర్యాలీలు ఢిల్లీ వరకు చేరాయి. ఈ క్రమంలో ఈ ర్యాలీలపై స్టే విధించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఇదిలా ఉండగా, హర్యానాలో చెలరేగిన ఘర్షణలో మృతుల సంఖ్య ఆరుకు చేరిందని తెలిపారు.



# విహార యాత్రలో విషాదం

# నౌకలో అదృశ్యమైన మహిళ మృతి

**సింగపూర్, ఆగస్టు 2:** నడి సముద్రంలో క్రూజ్‌షిప్ నుంచి భారతీయ మహిళ అదృశ్యమైన ఘటన విషాదాంతమైంది. ఆమె మృతి చెందినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. సిసిటివి దృశ్యాలు పరిశీలించిన అనంతరం వారు ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల్లో తెలియచేశారు. రీటా సహానీ, జాకేశ్ సహానీ భార్యభర్తలు, నాలుగు రోజుల క్రూజ్‌షిప్ విహార యాత్రకు వెళ్లారు. ఇందులో భాగంగా చివరి రోజైన సోమవారం మలేషియాలోని పెనాంగ్ రాష్ట్రం నుంచి సింగపూర్ వస్తుండగా, 70యేళ్ల జాకేశ్ నిద్రలేచే సమయానికి 64 యేళ్ల రీటా గదిలో కనిపించలేదు. దాంతో ఆయన నౌకలోని సిబ్బందికి సమాచారం అందించారు. వారు వెంటనే అప్రమత్తమై తమ ఓవర్‌బోర్డ్ డిటెక్షన్ సిస్టమ్‌ను యాక్టివేట్ చేశారు. నౌక సింగపూర్ జలసంధిలో ప్రయాణిస్తున్న సమయంలో ఏదో సముద్రంలో పడిపోయినట్లు గుర్తించారు. రీటానే జలసంధిలో దూకినట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై రీటా కుమారుడు అపూర్వ సహానీ సామాజిక మాధ్యమాల వేదికగా స్పందించారు. తన తల్లి జాడ గుర్తించేప్రయత్నాల్లో భాగంగా ప్రధానమంత్రి కార్యాలయం, విదేశాంగ శాఖ సహాయాన్ని కోరారు. అనంతరం మరో పోస్టు చేసిన ఆయన, తన తల్లి మరణాన్ని ధృవీకరించారు.' నౌక నిర్వాహకులు మాకు ఫుటేజ్‌ను షేర్ చేశారని చెప్పారు. గాలింపు కూడా జరుగుతోంది. అలాగే ఆ ఫుటేజ్ ద్వారా మా అమ్మ చనిపోయిందని తెలిసింది' అని పేర్కొన్నారు. దీనిపై సింగపూర్‌లోని భారత కార్యాలయం కూడా స్పందించింది. ఈ ఘటనలపై తాము సహానీ కుటుంబం, సింగపూర్ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు.

# మహిళా సాధికారతతోనే ప్రపంచ ఆర్థిక సమృద్ధి

## జి20 సదస్సులో మోడీ వర్చువల్‌ప్రసంగం



**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** మహిళలు సుసంపన్నం అయినపుడే ప్రపంచం ఆర్థిక సమృద్ధి సాధిస్తుందని మహిళల ఆర్థిక సాధికారత అభివృద్ధికి ఊతంగా నిలుస్తుందని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. వారు మరింతగా విద్యావంతులయితే అదిప్రపంచం మరింత పురోగమించేందుకు దోహదంచేస్తుందని, మహిళల నాయకత్వం సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు పోవడాన్ని ప్రోత్సహిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జి20 మంత్రుల స్థాయి సమావేశంలో మహిళలకు సాధికారత కల్పనఅన్న అంశంపై జరిగిన సదస్సులో ప్రధాని వర్చువల్‌గా ప్రసంగించారు. మహిళలు వెల్లడించే అభిప్రాయాలు ఒక స్పష్టమైన మార్పునకు స్ఫూర్తినిస్తాయన్నారు. మహిళల సాధికారత కల్పనకు అన్నింటికంటేప్రభావవంతం అయినటువంటి మార్గం ఏదంటే అది మహిళల నాయకత్వంలో అభివృద్ధిని సాధించాలి అనే విధానమేనన్నిప్రధాని స్పష్టంచేసారు. ఇందులోభాగంగానే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్వయంగా ప్రేరణిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యానికి పుట్టినిట్లు అయినటువంటి ఈదేశంలో ఓటుహక్కు ఆదినుంచి రాజ్యంగం మహిళలుసహా పౌరులందరికీ సమానంగా అందిస్తోందన్నారు. అలాగే ఎన్నికల్లో పోటీచేసే హక్కును కూడా సమానత్వప్రాతిపదికన మహిళలకు అందుతున్నదని ప్రధాని పేర్కొన్నారు. ఎన్నికైన మహిళాప్రతినిధులు ఆర్థిక పరివర్తనకు పర్యావరణ సంబంధిత పరివర్తనకు సామాజిక పరివర్తనకు కీలకమైన ప్రతినిధులుగా ఉన్నారన్నారు. గ్రామ ప్రాంతాల స్థానిక సంస్థలలో ఎన్నికైన ప్రతినిధులలో 46శాతం మంది ప్రతినిధులు మహిళలే ఉన్నారని మోడీ గుర్తుచేసారు. వారి సంఖ్య ప్రస్తుతం 1.4 మిలియన్లుగా ఉందన్నారు. స్వయం సహాయకబృందాల్లో మహిళలకు ప్రేరణ అందించేవ్యవస్థ ఏర్పడిందని, ఒకశక్తివంతమైన వ్యవస్థగా మారుతున్నదన్నారు. కరోనా మహమ్మారి కాలంలో ప్రభుత్వ వ్యవస్థలకు వెన్నుదన్నుగా పనిచేసాయని ప్రధాని కొనియాడారు. మాస్కులు, శానిటైజర్ల తయారీ, వైరస్ కట్టడికి అమలుచేసిన ప్రతిచర్యలోను మహిళలు భాగస్వాములయ్యారని కొనియాడారు. ప్రధానమంత్రి ముద్రయోజనలో సూక్ష్మస్థాయి యూనిట్‌లకు సాయపడటం కోసం ఒక మిలియన్ రూపాయలవరకూ సుమారు 70శాతం రుణాలను మహిళలకు మంజూరుచేయడం జరిగిందన్నారు. స్టాండప్ ఇండియా లబ్ధిదారుల్లో 80శాతంమంది లబ్ధిదారులు మహిళలేనని, గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుల కోసం బ్యాంకులనుంచి రుణాలు పొందారని మోడీ వివరించారు. గ్రామీణ ప్రాంత మహిళలకు ఉజ్వలయోజన కింద కోటి కనెక్షన్లు పంపిణీ అయ్యాయని, 2014నుంచి ఐటిఐల్లోని సాంకేతిక విద్య విభాగంలో మహిళల సంఖ్య రెట్టింపు అయిందన,ఇ విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక విజ్ఞానం, ఇంజనీరింగ్; గణితం పట్టభద్రుల్లో దేశంలో 43శాతంమంది మహిళలేనని గుర్తుచేసారు. చంద్రయాన్, గగన్‌యాన్, మిషన్‌మార్స్ లవంటిప్రతిష్ఠాత్మక కార్యాచరణల వెనుక కూడా మహిళల శ్రమ ఉన్నదన్నారు. పౌరవిమానయానరంగంలో మహిళాపైలెట్లు పెరిగారని, వాయుసేనలో యుద్ధవిమానాలనుసైతం నడుపుతున్నట్లు ఆయన గుర్తుచేసారు. సాయుధ బలగాలన్నింటిలో మహిళా అధికారులకు నిర్వహణ భూమికలను ఇచ్చామని వారిని యుద్ధరంగాల్లో మొహరించడం కూడా జరుగుతోందని మోడీ చెప్పారు. పాడి రంగంలో ఒక్క గుజరాత్‌లోనే 3.6 మిలియన్ల మందివరకూ ఉన్నారన్నారు. భారత్‌లోని సుమారు 15శాతం యూనికార్న్ స్టార్టప్స్‌లో కనీసం ఒక మహిళ వ్యవస్థాపకురాలిగా ఉన్నారని మోడీ ప్రశంసించారు. మహిళల నేతృత్వంలోని యూనికార్న్‌ల ఉమ్మడి విలువలు 40 బిలియన్ డాలర్లకుపైబడిందని, మహిళలక ృషికి ఇదొక నిదర్శనమన్నారు. మహిళల్లో డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యతను వృద్ధిచేయడంకోసం టెక్ ఈక్విటీ ప్లాట్‌ఫార్మ్‌ను ప్రారంభించడంపట్ల సంతోషం వ్యక్తంచేసారు. జి20కి భారత్ అధ్యక్షత వహిస్తున్న ప్రస్తుత తరుణంలో మహిళలకు సాధికారత కల్పన అంశంపై కొత్తవర్కింగ్‌గ్రూప్ ఏర్పాటుచేసే సన్నాహాలుచేస్తున్నట్లు మోడీ వివరించారు.

# హాలీవుడ్ రేంజ్ దొంగతనం

## పట్టపగలే రూ.100 కోట్లకు పైగా సొత్తు చోరీ



**పారిస్, ఆగస్టు 2:** అత్యంత రదీగా ఉండే ప్రాంతంలో బాగా ఖరీదైన ఆభరణాలు, విలువైన గడియారాలతో ఉండే దుకాణం. అదే సమయంలో అక్కడికి చేరుకున్న ముగ్గురు దొంగలు పట్టపగలే భారీ లూటికి పాల్పడ్డారు. ఆయుధాలతో వచ్చి ఆ దుకాణంలో ఉన్న వారిని బెదిరించారు. అనంతరం అక్కడ ఉన్న ఆభరణాలు, వాచ్‌లను తమ బ్యాగుల్లో సర్దుకున్నారు. అనంతరం అక్కడి నుంచి క్షణాల్లో పరారయ్యారు. వాటి విలువ రూ.100 కోట్ల నుంచి రూ.180 కోట్ల వరకు ఉంటుందని అంచనావేస్తున్నారు. ఈ ఘటనతో ఖంగుతిన్న ఆ దుకాణం యజమాని పోలీసులను ఆశ్రయించి జరిగిన విషయం వెల్లడించాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన ఫ్రాన్స్‌లో చోటు చేసుకుంది. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో సినిమాటిక్ స్టైల్‌ల్లో ఓ భారీ దోపిడీ ఘటన జరిగింది. విలువైన ఆభరణాలు, విలాసవంతమైన గడియారాలు ఉండే పియాజె దుకాణంలోకి ముగ్గురు దుండగులు ప్రవేశించారు. ఈ లగ్జరీ దుకాణంలోకి వెళ్లిన ముగ్గురు వ్యక్తుల చేతుల్లో ఆయుధాలు ఉన్నాయి. వాటితో అక్కడ ఉన్న సెక్యూరిటీ సిబ్బందితోపాటు లోపల ఉన్న దుకాణ సిబ్బందిని బెదిరించారు. దీంతో వారు వెంట తెచ్చుకున్న బ్యాగుల్లో దుకాణంలోని నగలు, డబ్బు, ఇతర ఖరీదైన వస్తువులను నింపుకుని, అక్కడి నుంచి ఉడాయించారు. అయితే ఈ చోరీ సంఘటనలో దుకాణంలో ఉన్న కస్టమర్లు, సిబ్బందికి ఎలాంటి గాయాలు కాలేదని, పారిస్ పోలీసులు వెల్లడించారు. ఈ పియాజె అనే సంస్థ స్విట్జర్లాండ్‌కు చెందినది. రిచ్‌మాంట్ గ్రూప్‌కు అనుబంధంగా ఉండే ఈ పియాజె సంస్థ విలాసవంతమైన గడియారాలు, ఖరీదైన ఆభరణాలను తయారుచేసి అమ్ముతుంది. ఇందులో ఉండే ఒక్కో గడియారం ఖరీదు కనీసం రూ.9 లక్షల నుంచి రూ.10 లక్షలు ఉంటుందని పోలీసులు వెల్లడించారు. ఈ చోరీకి గురైన పియాజె దుకాణం ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్‌లోనే అత్యంత రద్దీ ప్రదేశంగా పేరు గాంచిన రూ డెలా ప్రి అనే ప్రాంతంగా జరిగింది. ఈ రూ డెలా ప్రి అనే ప్రాంతంలో మొత్తం అనేక హై ఎండ్ జ్యువెలరీ దుకాణాలు, హై ఎండ్ వాచ్‌లు విక్రయించే దుకాణాలు ఉంటాయి. ఫేమస్ టూరిస్ట్ ప్రాంతం అయిన వెండోమ్, ఈ రూ డె లా ప్రి అనే ప్రాంతానికి దగ్గర్లోనే ఉంటుంది. అయితే గత ఏప్రిల్‌లోనూ ఇలాంటి భారీ దొంగతనం ఈ ప్రాంతంలో జరిగిందని పోలీసులు తెలిపారు. బైక్‌లపై వచ్చిన ముగ్గురు దుండగులు బల్గరీ స్టోర్‌లోకి దూరి కోట్ల విలువైన వస్తువులను దోచుకుని వెళ్లినట్లు వివరించారు.

# దేశంలో కరోనా

## తాజా కేసులు - 36

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 36 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,95, 665కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,274మంది కోలుకోగా 1474 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31, 917కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,155కి చేరగా, 80,21,524మంది వరకు కోలుకున్నారు. 1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,109కి చేరింది.

## మణిపూర్ అమ్మాయిల

# బాధ్యత నాదే

## కర్ణాటక మంత్రి మంచి మనసు



**బెంగళూరు, ఆగస్టు2:** మణిపూర్ శరణార్థుల విషయంలో కర్ణాటక మంత్రి జమీర్ అహ్మద్ మంచి మనసు చాటుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా 29 మంది మణిపూర్ అమ్మాయిల బాధ్యతలను తీసుకుంటున్నట్లు ప్రకటించారు. మణిపూర్ అల్లర్ల కారణంఆనే మణిపూర్ నుంచి చాలా మంది ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లారు. ఆ రాష్ట్రం నుంచి కొందరు కర్ణాటక చామరాజ్‌పేట సెయింట్ థెరెస్సా విద్యాసంస్థల్లో ఆశ్రయం పొందుతున్నారు. వాళ్లలో 29 మంది చదువుకునే వయసున్న అమ్మాయిలు ఉన్నారు. ఆగస్టు 1వ తేదీన జమీర్ అహ్మద్ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయన అక్కడికి వెళ్లారు. ఆ అమ్మాయిలతో మాటామంతీ కలిపిన ఆయన వాళ్ల పరిస్థితికి చలించిపోయారు. తక్షణ సాయంగా రూ.2 లక్షలను ప్రకటించారు. వాళ్ల చదువులు పూర్తి కావాలంటే ఏడేళ్లు పట్టొచ్చు. ఈ ఏడేళ్ల కాలంలో వాళ్లకు అయ్యే ఖర్చంతా నేనే భరిస్తా. వాళ్లు ఇక్కడ ఉన్నంతకాలం సురక్షితంగా ఉండవచ్చు అని ప్రకటించారు. జమీర్ అహ్మద్ నేషనల్ ట్రావెల్స్ భాగస్వామ్య యజమాని. చామరాజ్‌పేట నుంచి వరుసగా అయిదు సార్లు ఎమ్మెల్యేగా నెగ్గారాయన. అందులోమూడుసార్లు జెడిఎస్ నుంచి, రెండుసార్లు కాంగ్రెస్ తరఫు నుంచి నెగ్గారు. ప్రస్తుతం హౌజింగ్, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నారాయన.



## ఉక్రెయిన్‌లో ఓడరేవు

## లక్ష్యంగా రష్యా డ్రోన్ల దాడి

**కీవ్, ఆగస్టు 2:** ఉక్రెయిన్‌లోని ఓడ రేవు, ధాన్యం ఎగుమతులు లక్ష్యంగా రష్యా డ్రోన్లతో దాడి చేసింది. బుధవారం ఉదయం ఉక్రెయిన్ తీరప్రాంతంలోని ఒడెసా నగరానికి దక్షిణంగా ఉన్న ఓడ రేవుతోపాటు ధాన్యం నిల్వ కేంద్రాలపై రష్యా డ్రోన్లతో దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, ధాన్యం నిల్వలు మంటల్లో చిక్కుకున్నట్లు ఆ ప్రాంత గవర్నర్ ఒలేహ్ కీపర్ తెలిపారు. నల్ల సముద్రం మీదుగా అంతర్జాతీయ మార్కెట్‌కు ఆహార ధాన్యాల ఎగుమతుల విషయంలో ఉక్రెయిన్, రష్యాల మధ్య కుదిరిన ఒప్పందం పొడిగింపు నుంచి కొద్ది రోజుల క్రితం రష్యా బయటికొచ్చింది. అప్పటి నుంచి ఉక్రెయిన్‌లోని వ్యవసాయ, మౌలిక వసతులు లక్ష్యంగా రష్యా దాడులను వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే తాజా డ్రోన్ దాడి జరిగినట్లు ఉక్రెయిన్ ఆరోపిస్తోంది. బుధవారం ఉదయం నల్ల సముద్రం మీదుగా వచ్చిన డ్రోన్లు డాన్‌బే నది తీరం వెంబడి ఇజ్మాయేల్ వైపు వెళ్లినట్లు ఉక్రెయిన్ మీడియా తెలిపింది. ప్రస్తుతం ఈ ఓడరేవు నుంచే రొమేనియాలోని నల్ల సముద్రం తీరంలో ఉన్న కాన్‌స్టాన్‌టా నగరానికి ఉక్రెయిన్ ధాన్యాన్ని తరలిస్తుంది. రష్యా ధాన్యం ఎగుమతుల ఒప్పందం నుంచి బయటికి వచ్చిన నేపథ్యంలో ధాన్యం రవాణా చేసే పలు విదేశీ ఓడలు ఆదివారం నల్ల సముద్రం గుండా ఇజ్మాయేల్ పోర్టుకు చేరుకున్నాయని ఉక్రెయిన్ మీడియా తెలిపింది. ఈ క్రమంలో రష్యా దాడులు చేసి వాటిని అడ్డుకోవాలని చూస్తుందని ఉక్రెయిన్ ఆరోపించింది. గత కొద్ది రోజులుగా మాస్కోపై ఉక్రెయిన్ డ్రోన్ల దాడులకు పాల్పడుతోంది. ఆదివారం ఉదయం మాస్కో విమానాశ్రయంపై డ్రోన్ల దాడి జరిగింది. ఈ ఘటనలో రెండు ఆఫీస్ టవర్లు దెబ్బతిన్నట్లు రష్యా పేర్కొంది.

# సింగపూర్ మంత్రి జీతం నిలిపివేసిన ప్రధాని లీ

**సింగపూర్,ఆగస్టు 2:** సింగపూర్‌ప్రధాని భారతీయ సంతతికి చెందిన రవాణా మంత్రి ఎస్ ఈశ్వరన్ మంత్రిపదవినుంచి తప్పించారు. అంతేకాకుండా ఆయన జీతాన్ని సైతం నిలిపివేసారు. ఆయనపై అవినీతి కేసులు దర్యాప్తుజరుగుతుండటం, ఆయనన్ను గతనెలలోనే అవినీతికి సంబంధించి అరెస్టుచేయడంతోప్రధాని లీ ఈ చర్యలు తీసుకున్నారు. సింగపూర్‌ను ఇటీవల కుదిపివేసిన అవినీతి కుంభకోణాలపై ప్రధాని లీ పార్లమెంటులోప్రసంగించారు. సింగపూర్ వాస్తవానికి అవినీతి రహిత సుస్థిర రాజకీయాలు నడిచే దేశంగా పేరుంది. ఇటీవలికాలంలో అవినీతి కుంభకోణాలు పెరిగిపోయాయి. 61 ఏళ్ల ఈశ్వరన్‌తోపాటు ఇద్దరు పార్లమెంటుసభ్యులు రాజీనామాలు కూడా అవినీతి ఆరోపణలపైనే జరిగాయి. స్పీకర్ తాన్‌చువాన్‌జిన్, చెంగ్‌లీహుయిలకు ఉన్న వివాహేతర సంబంధాలుకూడా వారి పదవకులకు ఎసరుపెట్టాయి. ఈశ్వరన్‌కు నెలకు 6300 డాలర్ల జీతం ఉంటుంది. తదుపరి ఉత్తర్వులు వెలువడేంతవరకూ ఈ జీతం నిలిపివేస్తున్నట్లు లీ చెప్పారు. వార్షిక ప్రాతిపదికన చూఏస్తే 8.20 లక్షల డాలర్లుగా ఉంది. సింగపూర్ అవినీతి నిరోధక చర్యల విచారణ బ్యూరో గతజులై 11వ తేదీ ఆయన్ను అరెస్టుచేసింది. అయితే ప్రస్తుతం ఆయన బెయిల్‌పై ఉన్నారు. అంతేకాకుండా గైర్హాజరు కింద ప్రభుత్వం పరిగణించింది. బిలియనీర్ ఆంగ్‌బెంగ్‌సెంగ్ ఫార్ములా వన్ రేసింగ్ తెచ్చిన బిలియనీర్‌తో అనేక అవకతవకలు చేసారని ఆయనపై ఆరోపణలున్నాయి. ఒక మంత్రికి ఉన్న రాజకీయ సంబంధాలు, ఒక ప్రభుత్వ ఉద్యోగికి ఉన్న సంబంధాలను దర్యాప్తుచేయాల్సి ఉందని, అందువల్లనే ఈనిర్ణయం తీసుకున్నట్లు ప్రధాని చెప్పారు. సిపిఐబి డైరెక్టర్ కూడా తనవద్దకు వచ్చి ఈశ్వరన్‌కేసు వివరాలు అందించారని, అంతేకాకుండా మంత్రి హోదాలో ఉన్నందున ఆయన్ను విచారించేందుకు అనుమతులు కూడా కోరారన్నారు. ఈశ్వరన్ సిపిఐబి 11వ తేదీ అరెస్టుచేసి తదనంతరం బెయిల్‌పై విడుదలచేసింది. విచారణపూర్తిచేసి సిపిఐబి తన నివేదికను అటార్నిజనరల్ ఛాంబర్స్‌కు అందించిన తర్వాత ఏంచేయాలన్నది నిర్ణయిస్తామని ప్రధాని వివరించారు. కనీసం పదిమందికిపైగా ఎంపిలు సిపిఐబి విచారణలపై ప్రశ్నలు గుప్పించారు. టాన్ చెంగ్ ఇతరులపై ఉన్న వివాహేతర సంబంధాల వ్యవహారాలపై విచారణలు జరిగిన తర్వాత చర్యలు తప్పనిసరి అయ్యాయన్నారు. అంతేకాకుండా వారికి ఎలాంటి ఇబ్బందులులేని నిష్క్రమణ ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు. అయితే టాన్, చెంగ్ ఇప్పటికీ వారి వ్యవహారశైలి మార్చుకోలేదని అందువల్లనే వారిపై చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని ప్రధాని వివరించారు.



# మణిపూర్‌లో 3 నెలల్లో 30 మంది మిస్సింగ్

**ఇంఫాల్, ఆగస్టు 2:** కోచింగ్ క్లాసులకు వెళ్లిన స్టూడెంట్ ఇంటికి తిరిగి రాలేదు. ఉదయం ఎప్పట్లాగే పనికి వెళ్లిన వ్యక్తి సాయంత్రం ఇంటికి చేరుకోలే, విధుల్లో భాగంగా రోడ్డెక్కిన ఓ జర్నలిస్టు ఏమైపోయాడో తెలియదు ఇలా ఒకరిద్దరు కాదు, మూడు నెలల్లో 30 మంది



కనిపించకుండా పోయారు. అల్లర్లతో అట్టుడికిన మణిపూర్‌లో జరిగిన ఘోరాలివి. మూడు నెలలుగా కొనసాగుతున్న హింసాత్మక ఆందోళనలలో చోటు చేసుకున్న ఘోరాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. రాష్ట్రంలో ఎంతోమంది కనిపించకుండా పోయారని, వారంతా ఏమయ్యారో తెలియదని అంటున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఉపయోగం లేకుండా పోయిందని బాధితులు చెబుతున్నారు. అల్లర్లకు సంబంధించి ఇప్పటి వరకు సుమారు 6వేల జీరో ఎఫ్ఐఆర్‌లు నమోదయినట్లు అధికార వర్గాల సమాచారం. కుటుంబానికి ఆధారమైన కొడుకు కనిపించకుండా పోవడంతో దిక్కులేనివారిమయ్యామంటూ ఓ జర్నలిస్టు తల్లి వాపోయారు. రెండు నెలల క్రితం స్నేహితుడితో కలిసి వెళ్లిన జర్నలిస్ట్ ఆటమ్ సమరేంద్ర సింగ్ ఇంటికి తిరిగి రాలేదు. ఇప్పటికీ అతని ఆచూకీ గుర్తించలేకపోయామని పోలీసులు తెలిపారు. నీట్ కోచింగ్ క్లాసులకు వెళ్లిన పదిహేడేళ్ల కూతురు ఇంటికి తిరిగిరాలేదని ఆమె తల్లి వాపోయింది. జులై 6న బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి వెళ్లిందని, సాయంత్రం అవుతున్నా ఇంటికి రాకపోవడంతో ఫోన్ చేశానని చెప్పింది. ఎక్కడున్నావని అడిగితే నంబోల్‌లో ఉన్నట్లు భయపడుతూ చెప్పిందని, అక్కడేం చేస్తున్నావని అడుగుతుండగానే ఫోన్ కట్ అయిందని వివరించింది. దీంతో భయాందోళనకు గురై పోలీసులను ఆశ్రయించామని ఆ తల్లి తెలిపారు. తన కూతురు బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి బైక్‌పై నంబోల్ వెళ్లినట్లు ఓ సిసిటివి ఫుటేజీలో రికార్డైందని పోలీసులు చెప్పారన్నారు. ఆపై తన కూతురు ఎక్కడుందో తెలుసుకోవడం సాధ్యం కావడంలేదని, ప్రాణాలతో ఉందో లేదో కూడా తెలియదని వాపోయారు. బాధితురాలితో పాటు వెళ్లిన యువకుడు కూడా కనిపించకుండా పోయాడని, అతడి ఫోన్‌లో వేరే సిమ్ వేసి వాడుతున్నారని సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. ఇంఫాల్ వ్యాలీ మెయిన్ రోడ్‌కు పది కిలోమీటర్ల దూరంలోని టిడ్డిమ్ రోడ్‌లో ఆ ఫోన్ లొకేషన్‌ను పోలీసులు గుర్తించారు. అయితే అక్కడికి వెళ్లేందుకు పోలీసులు భయపడుతున్నారని బాధిత యువతి తల్లి చెప్పారు. మరోవైపు అల్లర్లలో చనిపోయిన వారి మృతదేహాలను ఇంఫాల్‌లోని వివిధ ఆసుపత్రుల మార్చురీల్లో ఉన్నాయని, వాటిని సామూహిక ఖననం చేసేందుకు అనుమతివ్వాలని అధికారులను కోరినట్లు ట్రైబల్ లీడర్స్ ఫోరమ్ నేతలు చెబుతున్నారు.

# నుహ్ హింసపై ఢిల్లీలో 30 కేంద్రాల్లో భజరంగ్‌దళ్ నిరసనలు

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** హర్యానాలో జరిగిన మతఘర్షణలపై విహెచ్‌పి,భజరంగ్‌దళ్ విభాగాలు భారీ ఎత్తున నిరసనలు లేవదీసాయి. దేశరాజధాని న్యూఢిల్లీలో కనీసం 30 ప్రాంతాల్లో భారీ ఎత్తున ర్యాలీలునిర్వహించాయి. ఈర్యాలీలను గమనించిన సుప్రీంకోర్టు సిసిటివి కెమేరాలు, కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటుచేయాలని ఆదేశించింది. ర్యాలీల్లో ఎలాంటి హింసలేకుండా చర్యలు చేపట్టాలని, అంతేకాకుండా విద్వేష ప్రసంగాలను కూడా కట్టడిచేయాలని, అవసరమైతే పారామిలిటరీ సిబ్బందిని దించి చర్యలుచేపట్టాలని ఆదేశించింది. ర్యాలీల్లో ప్రతి అంశాన్ని రిపోర్టుచేసేందుకు సిసిటివి నిఘా వ్యవస్థను ఏర్పాటుచేయాలని సూచించింది. విహెచ్‌పి బజరంగ్‌దళ్ విభాగాలు ఢిల్లీలోని 30 ప్రాంతాల్లో ర్యాలీలునిర్వహించాయి. హర్యానాలో చోటుచేసుకున్న హింసపై తీవ్ర నిరసనను ప్రకటించాయి. ఈర్యాలీల్లో జాతీయ దర్యాప్తుసంస్థ విచారణచేయాలని నిరసనకారులు డిమాండ్‌చేసారు.



కాగా హర్యానా హింస సంఘటనలన్నీ సుప్రీంకోర్టువద్దకు చేరాయి. పిటిషనర్ల కౌన్సెల్ సియుసింగ్ జస్టిస్ అనిరుద్ధబోస్ బెంచ్‌వద్ద దాఖలుచేసి అత్యవసర విచారణకు కోరారు. అయితే జస్టిస్‌బోస్ పిటిషనర్‌నున చీఫ్‌జస్టిస్‌వద్దకువెళ్లాలని సూచించారు. ఈ సమయంలోనే 370వ అధికరణం రద్దుకు సంబంధించిన పిటిషన్లను ధర్మాసనం విచారణచేస్తోంది. భోజన విరామసమయంలో పిటిషనర్ చీఫ్‌జస్టిస్‌కు విజ్ఞప్తిచేయడంతో కట్టుదిట్టమైన ఆదేశాలు జారీచేసారు. పిటిషన్ల దరఖాస్తులుపరిశీలించిన చీఫ్‌జస్టిస్ విచారణకోసం ప్రత్యేక బెంచ్‌ను ఏర్పాటుచేసారు. జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ ఎస్‌విభట్టిలతో కూడిన బెంచ్ ఈ పిటిషన్‌ను విచారిస్తుందని ప్రకటించారు.

రాజధాని ఢిల్లీకి 80 కిలోమీటర్లదూరంలో ఉన్న నుహ్‌లో విహెచ్‌పి, భజరంగ్‌దళ్ రాలీలపై జరిగిన విధ్వంసంపై ఢిల్లీలో భారీ నిరసనలు వ్యక్తం అయ్యాయి. రాళ్లు రువ్వడంతో సుమారు 2500 మందివరకూ ఒక దేవాలయంలో తలదాచుకున్నారు. ఈసంఘటనలపై ఎన్ఐఎ వంటి సంస్థలు దర్యాప్తుచేసి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని పిటిషనర్‌కోరడంతో ప్రత్యేక బెంచ్ ఏర్పాటుచేసారు.

## సకల హంగులతో కోహెడ మార్కెట్

**వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి**

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** సకల హంగులతో కోహెడ మార్కెట్ నిర్మాణాన్ని చేపడతామని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడినతెలిపారు. వ్యాపారులు, ట్రేడర్లు, రైతులకు అన్ని రకాల వసతులు ఇక్కడ కల్పిస్తామన్నారు. హైదరాబాద్‌లో బుధవారం సమావేశం నిర్వహించినట్లు మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. 199 ఎకరాల్లో 403 కోట్ల రూపాయలతో నిర్మిస్తామని చెప్పారు. ఇక్కడ 48.71 ఎకరాల్లో షెడ్ల నిర్మాణం, కమీషన్ ఏజెంట్లకు దుకాణాలు, 16.50 ఎకరాల్లో కోల్డ్ స్టోరేజీలు నిర్మిస్తామని తెలిపారు. అలాగే 11.76 ఎకరాలలో పండ్ల ఎగుమతులకు ఎక్స్‌పోర్ట్ జోన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

## దివ్యాంగులకు గృహలక్ష్మిలో 5 శాతం రిజర్వేషన్

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:**తెలంగాణలో దివ్యాంగులకు రాష్ట్ర సర్కార్ తీపి కబురు అందించింది. సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోవాలనుకునే వారికి గృహలక్ష్మి పథకం కింద 3లక్షల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించిన ప్రభుత్వం ఈ పథకంలో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. కాగా ఒక్కో నియోజకవర్గానికి 3 వేల చొప్పున మొత్తం 4 లక్షల మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 3లక్షల రూపాయల ఇచ్చే ప్రక్రియ జరుపుతోంది. ఇందులో ఎస్సీలకు 20శాతం, ఎస్టీలకు 10శాతం, బిసి, మైనార్టీలకు 50శాతం రిజర్వేషన్లను అమలు చేస్తోంది. తాజాగా దివ్యాంగులకు కూడా 5శాతం రిజర్వేషన్ల ప్రాతిపదికన కేటాయించాలని నిర్ణయించింది.

## జంగమ కులస్తులను సంచార జాతుల్లో కలపాలి

**హైదరాబాద్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని జంగమ కులస్తులు ప్రస్తుతం ఎంబీసీ గ్రూప్‌లో ఉన్నారని, వారందరిని సంచార జాతుల్లో కలపాలని తెలంగాణ జంగమ సమాజం రాష్ట్ర అధ్యక్షుడు విశ్వేశ్వరయ్య డిమాండ్ చేశారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ జంగమ సమాజం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సమాజం గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు జరిగాయి. నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా విశ్రాంత అదనపు డీసీపీ జె.భద్రేశ్వర్, మఠం యెర్రి స్వామి, కోశాధికారిగా ఓమ్నీ ఆసుపత్రి జీఎం బి.విశ్వనాథంఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో 1600 మంది సభ్యులు పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల అనంతరం రాష్ట్ర జంగమ సమాజం ప్రధాన కార్యదర్శి శివకుమార్, ఉపాధ్యక్షుడు వి.నాగభూషణంతో కలిసి విశ్వేశ్వరయ్య మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ కార్యక్రమంలో జంగమ సమాజం వారికి ప్రాధాన్యత ఇవ్వాలని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ను కేటాయిం చాలని డిమాండ్ చేశారు. ఈ సమాజంలో ఉన్న వారికి ఉన్నత చదువుల కోసం విదేశాల్లో చదువుకోవడానికి వీలుగా ప్రభుత్వం రుణ సదుపాయాలను కల్పించాలన్నారు.

## జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలి

**టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంగిశెట్టి జగదీశ్**



బుధవారం హైదరాబాద్‌లో పింగళి వెంకయ్య చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంగిశెట్టి జగదీశ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 2ప్రభాతవార్త:** జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్యను భారతరత్న ఇవ్వాలని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంగిశెట్టి జగదీశ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని రామ్‌నగర్ గుండులోని పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పింగళి వెంకయ్య జయంతి వేడుకలు జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన సంగిశెట్టి జగదీశ్ పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రసంగించారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకు వచ్చిన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. ఆయన జ్ఞాపకార్థం ప్రత్యేక మ్యూజియంను ఏర్పాటు చేయాలని, నెక్లెస్‌రోడ్‌లో ఆయన స్మారక మ్యూజియం, విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ పింగళి వెంకయ్యకు ఎంతో గౌరవం కల్పించిందని గుర్తుచేశారు. టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జిఎన్.కేశవ్, శ్రీరాములు, వచన్‌కుమార్, కర్ణం సురేశ్, నవీన్‌కుమార్, శ్యామలరావు, నాయకులు పాల్గొన్నారు.

## వరద బాధితులు సాయం అందక చస్తుంటే కెసిఆర్ చారిత్రక నిర్ణయాలపై సంబురాలు చేసుకోవాలా చిన్న దొర?

**మండిపడ్డ వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**

**హైదరాబాద్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** వరద బాధితులకు సాయం అందక చస్తుంటే, కెసిఆర్ చారిత్రక నిర్ణయాలపై సంబురాలు చేసుకోవాలా చిన్న దొర అంటూ వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమండిపడ్డారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. వర్షాలకు ఇండ్లు కూలి, వరదల్లో కొట్టుకుపోయి 41 మంది ప్రాణాలు పోతే మీకు సంతోషమా అన్నారు. 10వేల ఎకరాల్లో పంటలు మునిగి అన్నదాత కన్నీరు పెడుతుంటే మీకు సంబురాలు కావాలా అన్నారు. రైతన్నలకు రూ.2వేల కోట్ల నష్టం జరిగితే మీకు సంబురమా అన్నారు. వరద బాధితులకు రూ.10వేలు ఎగ్గొటిని చరిత్ర కెసిఆర్‌ది అన్నారు. కరెంటు నుంచి రిజిస్ట్రేషన్ల వరకు రేట్లు పెంచి, ప్రజల రక్తం తాగిన చరిత్ర కెసిఆర్‌ది అన్నారు. మీ దిక్కుమాలిన నిర్ణయాలకు, దగాకోరు పాలనకు, మోసపూరిత హామీలకు కెసిఆర్‌కు చేయాల్సింది సంబురాలకు కాదు బడిత పూజ అన్నారు.

## పంటలకు సస్యరక్షణ చర్యలు చేపట్టండి

**ఇక పత్తిని సాగు చేయవద్దు**

**రైతాంగానికి వ్యవసాయ విశ్వవిద్యాలయం సూచనలు**

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రంలోని పంట చేలన్నీ వరద ముంపునకు గురియైన నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితుల్లో వెంటనే రైతులు సస్య రక్షణ చర్యలు ప్రారంభించాలని వ్యవసాయ విశ్వవిద్యాలయం సూచించింది. ఏయే పంటలలో ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలనే వాటిపై పంటల వారీగా వివరిస్తూ ఒక నివేదికను విడుదల చేసింది. రాష్ట్రంలో ఇటీవల కాలంలో 20 రోజుల్లో ఏకంగా 567.7 మిల్లీ మీటర్ల వర్ష పాతం నమోదైందని, ఇది సాధా రణం కన్నా 56 శాతం ఎక్కువని తెలిపింది. భారీ వర్షాల కారణంగా అన్ని పంటల్లో నిల్వ ఉన్న వరద నీటిని సాధ్యమైనంత త్వరగా బయటకు పంపాలని, అదే సమయంలో తర్వగా కలుపు నివారణకు చర్యలు చేపట్టాలని పేర్కొంది. పంట విత్తి 20 రోజులు దాటితే భాస్వర సంబంధిత ఎరువులు, కాంప్లెక్స్ ఎరువులను వాడొద్దని స్పష్టం చేసింది. వరద నీరు బయటకు వెళ్లిన తర్వాత సూచించిన మోతాదులో నత్రజని నేలపైన వేయకుండా మట్టిలో కలిసే ట్టుగా వేయాలని తెలిపింది. ఇక వరి నాట్లను స్వల్పకాలిక రకాలనే విత్తుకో వాలని తేల్చిచెప్పింది. నాట్లు వేసే ముందు ఎకరానికి సరిపడగా నారు మడిలో 800 గ్రాముల గుళికలను చల్లాలని సూచించింది.

వరినారు 40 రోజులు దాటిన తర్వాత నాట్లు వేయ డం వల్ల ప్రయోజనం ఉండని పేర్కొంది. కాగా ఇక పత్తికి అదను దాటి పోయినందున దాన్ని సాగు చేయవద్దని హెచ్చరించింది. పత్తి ఆకులు అధిక వర్షాలకు ఎర్రబారినా జాజు రోగంగా భావించి మెగ్నీషియం సల్ఫేట్‌ను పిచికారీ చేయాల్సిన అవసరంలేదని తేల్చిచెప్పింది. వేరుకుళ్ల తెగులు వ్యాపిస్తే ఆక్సి క్లోరైడ్ ద్రావణాన్ని పిచికారీ చేయాలని రైతులకు వ్యవసాయశాఖ సూచించింది.

# వేద ధర్మానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



బుధవారం కాచిగూడలోని తుల్జాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్,ఆగస్టు 2,ప్రభాతవార్త:** తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం భారతీయ సనాతన ధర్మాన్ని ఆచార వ్యవహారాలను పాటిస్తూనే వేద ధర్మానికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. చిరంజీవి బ్రహ్మశ్రీ ఘనాపాఠి కె.అనిరుద్ శర్మచే శుక్ల యజుర్వేద అఖండ 'కాణ్వశాఖ' ఘనపారాయణ మహోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం కాచిగూడలోని తుల్జాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత పాల్గొని వేదపండితులచే ఆశీర్వాదం స్వీరించారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర అర్చక, ఉద్యోగుల జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్రశర్మతో కలిసి ఆమె మాట్లాడుతూ బ్రాహ్మణ సమాజం తలెత్తుకుని తిరిగేలా సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారన్నారు. సబ్బండ వర్గాలకు చేయూతనిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేద బ్రాహ్మణులకు వారి స్వీయ నియంత్రణలో స్వశక్తితో అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమ పథకాలతో జీవించేలా బ్రాహ్మణ పరిషత్‌కు రూ.300కోట్లు నిధులు కేటాయించి పదివేలమందికి లబ్ది చేశారని ఆమె పేర్కొన్నారు. వేదపాఠశాల నిర్వహించేందుకు ప్రతి సంవత్సరం రూ.2.50లక్షల గ్రాంటు అందిస్తుందని, ప్రతి వేదపండితునికి నెలకు రూ.5వేల పెన్షన్ అందిస్తుందన్నారు. దేశంలో 29వ రాష్ట్రం అయిన తెలంగాణ రాష్ట్రంలో గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా వేతనాలు ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. 577 జీవో ప్రకారం 5625మంది అర్చకులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేన్నారు. సంప్రదాయాలు, సంస్కృతికి ఆలయాలే నిలయం అని ధర్మపరిరక్షణకు దేవాలయాలే మూలస్థంభం అని అలాంటి ఆలయాలను గత ప్రభుత్వాలు విస్మరించాయని, ప్రస్తుత ప్రభుత్వం ఆలయాల పునరుద్ధరణకు వేల కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తూ ముందుకు సాగుతుందన్నారు. వైదిక ఆగమానుసారంగా వైదిక కార్యక్రమాలు నిర్వహించాలని వేదపండితులను గౌరవించే ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని ఆమె పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గిరీష్‌కులకర్ణీ, ఆర్‌విఎస్‌వి ప్రసాద్, ఘనపాఠీలు ఆర్ఎల్ఎస్ మనోజ్,కుమార్, ప్రతాప్ చంద్ర, సూర్యనారాయణ,శివ, ,శ్రీరామ్, కోరం రాజ్ సీతారాం ఘనపాఠి తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టి 50శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**వీరశైవ లింగాయత్‌లను దేశవ్యాప్తంగా ఓబిసిల్లో చేర్చాలి**

**జంతర్‌మంతర్ ధర్నాలో ఆర్.కృష్ణయ్య డిమాండ్**



బుధవారం న్యూఢిల్లీలోని జంతరమంతర్‌వద్ద ధర్నా చేస్తున్న పొన్నంప్రభాకర్, లింగయ్యయాదవ్, ఆర్.కృష్ణయ్య, మస్తాన్‌రావు, విల్సన్ తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 2,ప్రభాతవార్త:**పార్లమెంట్‌లో బిసిబిల్లుపెట్టి ..చట్టసభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని..అలాగే వీరశైవ లింగాయత్‌లను దేశవ్యాప్తంగా ఓబిసిల్లో చేర్చాలని రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమండ్ చేశారు. ఈమేరకు బుధవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద వీరశైవ లింగాయత్ గౌరవాధ్యక్షులు పటోళ్ల సంగమేశ్వర్, రాష్ట్ర అధ్యక్షులు వెన్న ఈశ్వరప్పల ఆధ్వర్యంలో మహాధర్నా" నిర్వహించారు. దీనికి వైఎస్సార్‌సిపి ఎంపిలు ఆర్.కృష్ణయ్య,బీద మస్తాన్‌రావు, బిఆర్ఎస్ ఎంపి బడుగుల లింగయ్యయాదవ్, డిఎంకే రాజ్యసభ సభ్యులు విల్సన్ ,జహీరాబాద్ మాజీ ఎంపి సురేష్ షట్కర్, కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, రాపోలు అనంద భాస్కర్ తదితరులు హాజరై దీక్షకు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టి ,చట్టసభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని, జగణనలో కులగణన చేయడం తోపాటు బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. అలాగే ఏపీ,తెలంగాణలో బిసిలుగా కొనసాగుతున్న లింగా యత్‌లు దేశ వ్యాప్తంగా రాజకీయంగా, సామాజికంగా ,ఆర్థికంగా వెనబడిపో తున్నారన్నారు. అందుకు కారణం కేంద్రస్థాయిలో ఓబిసి జాబితాలో లేనందువల్ల విద్య,ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వానికి నేషనల్ బిసి కమిషన్‌నుంచి నివేదిక అంది రెండేళ్లు అవుతున్నా ఇప్పటివరకు ఓబిసి జాబితాలో చేర్చే ప్రయత్నం చేయలేదన్నారు. కావున కేంద్రప్రభుత్వం వెంటనే స్పందించి లింగాయత్‌లను ఓబిసిల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, లింగాయత్ సెంట్రల్ కమిటీ సభ్యులు అప్ప, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శెట్టి శివకుమార్, కోశాధికారి దినేష్ పాటిల్‌తోపాటు వివిధ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

## జిఓ నంబర్ 46 ప్రకారమే పోలీసు కొలువుల పోస్టులు భర్తీ చేయాలి

**ప్రత్యర్థి ఉద్యోగార్థులకు పోటీగా మరికొందరు కానిస్టేబుల్ ఉద్యోగార్థుల ఆందోళన**




**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** పోలీసు కొలువుల భర్తీలో జిఓ నంబర్ 46ను రద్దు చేయాలని కొందరు కానిస్టేబుల్ ఉద్యోగార్థుల ఆందోళనకు వ్యతిరేకంగా మరో గ్రూపు ఉద్యోగార్థులు సర్కారుకు అనుకూలంగా ఆందోళన చేబట్టడం సంచలనం రేపింది. జిఓ నంబర్ 46కు వ్యతిరేకంగా రెండు వారాల క్రితం కానిస్టేబుల్ ఉద్యోగార్థులు మొదట డిజిపి కార్యాలయాన్ని ఆ తరువాత సచివాలయాన్ని ముట్టడించడం తెలిసిందే. దీంతో రెండు చోట్ల నిరసనకారులను అదుపు చేసేందుకు పోలీసులు ఉరకు లు, పరుగులు పెట్టాల్సి వచ్చింది. ఈ విషయమై అప్పట్లో ఆందోళన చేసిన కానిస్టేబుల్ ఉద్యోగార్థులు ఇప్పటికీ తమ పోరాటం వదిలేది లేదని చెబుతుండగా వీరి పోరాటానికి వ్యతిరేకంగా మరో గ్రూపుకు చెందిన కానిస్టేబుల్ ఉద్యోగార్థులు బుధవారం నాడు సర్కారుకు అనుకూలంగా జిఓ నంబర్ 46ను యధాతథంగా కొనసాగించాల ని డిమాండ్ చేస్తూ ట్యాంక్‌బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆందోళన చేబట్టారు. ప్రభుత్వానికి అనుకూలంగా జరిగిన ఈ ఆందోళన బందోబస్తు నిమిత్తం వ చ్చిన పోలీసులను కొంతసేపు షాక్‌కు గురిచేసింది. జిఓ నంబర్ 46ను రద్దు చేయాలని గతంలో కొందరు కానిస్టేబుల్ ఉద్యోగార్థులు ఆందోళన చేయడం ఎంతమాత్రం స రికాదని, ఇందులో వారి స్వార్థం వుందని తాజాగా ఆందోళన చేసిన అభ్యర్థులు వెల్లడించారు. 2018 ప్రకారం కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేస్తే అన్ని జిల్లాలకు చెందిన అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని వారు తెలిపారు. 2022లో చేబట్టిన భర్తీలో జిఓ నంబర్ 46ను తీసుకువచ్చిందని, దీనివల్ల 33 జిల్లాల అభ్యర్థులకు న్యాయప రంగా దక్కాల్సిన పోస్టులు లభిస్తాయని ఆందోళన చేబట్టిన అభ్యర్థులు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాలకు చెందిన కొందరు అభ్యర్థులు జిఓ నంబర్ 46ను రద్దు చేయాలని కోరుతున్నారని, వారి డిమాండ్‌లో ఎంతమాత్రం న్యాయం లేదని ఆందోళనకారులు చెప్పారు. జిఓ నంబర్ 46ను సర్కారు రద్దు చేయనుందని వారు దుష్ప్రచారం చేస్తున్నారని, ఇందులో నిజంలేదని ఆందోళన నిర్వహించిన అభ్యర్థులు తెలిపారు. సర్కారు నిజంగా దీనిని రద్దు చేస్తే అన్ని ప్రాంతాల వారు నష్టపోయే ప్రమాదం వుందని, ఇలా జరిగితే తాము చూస్తూ ఊరుకోబోమని వారు హెచ్చరించారు.

## తెలంగాణలో పర్యటించనున్న ఇతర రాష్ట్రాల బిజెపి ఎమ్మెల్యేలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు2:** తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీకి ధీటుగా బదులు చెప్పగల సరైన ప్రత్యామ్నాయం తామే అని కమలం పార్టీ నేతలు చెబుతున్నారు. ఈసారి ఇతర రాష్ట్రాలకు చెందిన బిజెపి ఎమ్మెల్యేలను కమలం పార్టీ అధిష్ఠానం రంగంలోకి దించుతుంది. ఇతర రాష్ట్రాల బిజెపి ఎమ్మెల్యేలు తెలంగాణలో పర్యటించేందుకు వస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలో 119 నియోజకవర్గాలకు 119 మంది ఎమ్మెల్యేలు వారం రోజుల పాటు పర్యటన చేయనున్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఎమ్మెల్యేలు ఈనెల 20వ తేదీ నుంచి పర్యటనలను చేయనున్నారు.

## ఎస్టీ జాబితా నుంచి లంబాడాలను తొలగించడం సాధ్యం కాదు

**కేంద్ర మాజీ మంత్రి బలరాంనాయక్**

**హైదరాబాద్, ఆగస్టు 2,ప్రభాతవార్త :** ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొల గించడం సాధ్యం కాదని బిజెపి ఎంపి సోయం బాబురావు చట్టాల గురించి తెలుసుకోవాలని కేంద్రమాజీ మంత్రి బలరామ్ నాయక్ హితవు చెప్పారు. బుధవారం గాంధీ భవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ రాజ్యాంగ సవరణ చేసి లంబాడీలను ఎస్టీ జాబితాలో కలిపారని వారిని ఆ జాబితా నుంచి తొలగించాలంటే 21 రాష్ట్రాలనుంచి ప్రతిపాదనలు రావాలని అదే విధంగా అసెంబ్లీలు తీర్మాణం చేయాలని ఆయన గుర్తుచేశారు. సోయం బాబురావు మాటలువిద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయి. ఎంపిగా సోయం బాబు గిరిజనుల కోసం ఏం చేశారో తెలుపాలని ఆయన సవాల్ చేశారు. కేంద్ర సబ్‌ప్లాన్‌నుంచి నిధులు ఎన్ని ఎస్టీలకు వచ్చాయో తెలపాలని కెసిఆర్‌ను సోయంబాబు రావు ప్రశ్నించగలరా అని బలరామ్ నాయక్ నిలదీశారు. లంబాడీలు కొయకమ్యూనిటి వేరువేరుకాదు.సోయం బాబురావు చట్టాలను ముందుగా తెలుసుకోవాలని ఆయన హితవు చెప్పారు.

## స్థాయీ సంఘంలో ఏడు అంశాలకు ఆమోదం

**హైదరాబాద్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** స్థాయి సంఘం సమావేశంలో ఏడు అంశాలకు కమిటీ సభ్యులు ఆమోదం తెలిపారు. బుధవారం మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశంలో సభ్యులు శాంతిసాయిజెన్ శేఖర్, సయ్యద్ సోహెల్ ఖాద్రీ, సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, మహ్మద్ అబ్దుల్ ముక్తర్, మహ్మద్ మాజీద్ హుస్సేన్, రషీద్ ఫరాజుద్దిన్, రాజ్‌కుమార్, సంగీతయాదవ్, నరేందర్‌యాదవ్, సతీష్ బాబు, రాజ్ జితేంద్రనాథ్, సునిత, మహేశ్వరిలతో పాటు కమిషనర్ రోనాల్ రోస్, ఈవిడిఎం ప్రకాష్‌రెడ్డి, అధికారులు జియాఉద్దిన్, అదనపు కమిషనర్లు స్నేహ శబరీష్, యాదగిరిరావు, సరోజ, జయరాజ్ కెనడీ, గీతా రాధిక, ఉపేందర్‌రెడ్డి, సిపిపి రాజేంద్రప్రసాద్, సిఈ దేవానంద్, అకౌంట్స్ అధికారి వెంకటేశ్వర్లు,రాంబాబు,సురేష్‌కుమార్ జోనల్‌కమిషనర్ వెంకటేష్, రవికిరణ్, పంకజ, శ్రీనివాస్‌రెడ్డి, మమత,వెంకన్నతో పాటు సెక్రటరీ లక్ష్మిలు పాల్గొన్నారు.

- జిహెచ్ఎంసి చీఫ్ అకౌంట్స్ ఎగ్జామినర్ మార్చి ఏప్రిల్, మే 2023 మాసాలు ఆదాయం, వ్యయం వివరణకు కమిటీ ఆమోదం.
- జిహెచ్ఎంసి ఆరు జోన్ల పరిధిలో గల చెరువులో 1170 సిసి కెమెరాలు రెండు సంవత్సరాలు పాటు ఇన్స్టాలేషన్, టెస్టింగ్, కమిషనింగ్, ఆపరేషన్, మెయినెన్స్ నిర్వహణ 18శాతం, జిఎస్‌టి లేకుండా రూ.3,34,95,600 18శాతంజిఎస్‌టితో రూ.3,75,81,089రూపాయలు చెల్లించేందుకు ఆమోదం.
- మెదక్ రోడ్డు సాయినగర్ నుంచి మెట్టుగాని గూడెం వరకు 18 మీటర్ల రోడ్డు వెడల్పు చేసేందుకు 139 ఆస్తుల సేకరణ ఆమోదం.
- రియాసత్‌నగర్ ఇందిరానగర్‌లో అహ్మద్‌కేఫ్ నుండి కైసర్ కిరణ్ స్టోర్ వరకు12ఫీట్లరోడ్లు వెడల్పుచేసేందుకు 42ఆస్తులసేకరణకు కమిటీ ఆమోదం.
- వివిధ ప్రతిభావంతులు, సీనియర్ సిటిజన్స్‌లకు, పరికరాలు, సహాయ కార్యదర్శి పరికరాలు, ఆర్టిఫిషియల్ లింబ్స్, ఎల్‌బినగర్, ఖైతరాబాద్, సికింద్రాబాద్, కుకట్‌పల్లి జోన్‌లకు సరఫరా చేసిన అలీమ్ కో సంస్థ 313 లబ్దిదారులకు 1,82,28,654 చెల్లించేందుకు, మిగిలిన జోన్‌లలో 159 మందికి రూ.14,28,879 చెల్లించేందుకు కమిటీ ఆమోదం.
- జూన్‌నెలకు సంబంధించి ఆదాయ, వ్యయం వివరాలు సమర్పించిన అకౌంట్స్ విభాగం
- శేరిలింగపల్లి జోన్ ఖాజాగూడ సర్వేనెంబరు 27/2లో పాత 120 ఫీట్ల లింక్ రోడ్డు ఫుట్‌పాత్ నిర్మాణం, ఫెన్సింగ్, గ్రీనరీ, సైక్లింగ్ ట్రాక్, సైన్ బోర్డు తమ సొంత నిధులతో సోహిని బిల్డర్స్ ఎల్ఎల్‌పిసి ఎన్ఆర్ పద్ధతిలో మూడు సంవత్సరాలు నిర్వహించేందుకు శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌తో ఒప్పందం చేసుకునేందుకు అనుమతి.




## ఆర్టీసి ఆస్తులపై కన్నేసి విలీనం

**కాంగ్రెస్ అధికార ప్రతినిధి సామా రామ్మోహన్‌రెడ్డి**

**హైదరాబాద్, ఆగస్టు2 ప్రభాతవార్త:**తెలంగాణలో కెసిఆర్ పాలన ప్రారంభమైన నాటి నుంచి ఆర్టీసి కార్మికులు శ్రమదోపిడికి గురైనారని బస్సు డిపోల సంఖ్య 85కు తగ్గినాయని కాంగ్రెస్ అధికార ప్రతినిధి సామా రామ్మోహన్‌రెడ్డి నిందించారు. బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ కెసిఆర్ అధికారంలోకి వచ్చినాక ఆర్టీసిలో ఒక్క ఉద్యోగాన్ని కూడా నియామకం చేయలేదని ఆరోపించారు. ఆర్టీసిలో కారుణ్యనియామకాలను ఎందుకు కెసిఆర్ ఇన్ని రోజులు నిర్లక్ష్యం చేశారని ఆయన నిలదీశారు. బడ్జెట్‌లో వెయ్యికోట్లు పెట్టి ఆర్టీసికి విడుదల చేయలేదని విమర్శలు చేశారు.ఆర్టీసి కార్మికుల సమ్మె సమయంలో కెసిఆర్ ఇచ్చిన ఏ హామి అమలు కాలేదని ఆయన దుయ్యబట్టారు, 2018లో ఆర్టీసి విలీనం మా మానిఫెస్టోలో వుందని అపుడు విలీనం సాధ్యంకాదని అన్న కెసిఆర్ ఇపుడు ఎన్నికల లబ్దికోసం ఈ నిర్ణయం తీసుకున్నారు అని ఆయన అన్నారు. ఆర్టీసి నష్టాలకు కెసిఆర్ కారణమని శ్రీరంగం సత్యం పిసిసి అధికార ప్రతినిధి దుయ్యబట్టారు.ఆర్టీసి ఆస్తులపై కన్నేసి విలీనం చేశాడని ఆయన ఆరోపించారు. ఇది ఎన్నికల స్టంట్ అన్నారు. మరో అధికార ప్రతినిధి కల్వ సుజాత కెసిఆర్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైనది అని ఆరోపంచారు, దళితులకు గిరిజనులకు డబుల్‌బెడ్‌రూమ్‌లలో రిజర్వేషన్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు, మూడెకరాలు దళితులకు ఇవ్వలేదని దళితబంధులో 10లక్షలు ఇచ్చి మూడు లక్షలు తీసుకుంటున్నారని ఆరోపించారు.

## ఆర్టీసి కార్మికులు కెసిఆర్ కుట్రకు బలికావొద్దు: రాములు నాయక్

**హైదరబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త :** ఆర్టీసి పై కెసిఆర్‌ది కపట ప్రేమ, ఆర్టీసి కార్మికులను మరోసారి మోసం చేసేందుకు కెసిఆర్ విలీన ప్రకటన చేశారు, కెసిఆర్ కుట్రలకు బలికావొద్దని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నేత రాములు నాయక్ హితవు చెప్పారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ఆర్టీసి కార్మికులు తనకు వ్యతిరేకంగా వున్నారని హడావిడిగా ప్రకటన చేశారని ఆయన అభివర్ణించారు. గతంలో ఆర్టీసి విలీనం చేయడం సాధ్యం కాదని కెసిఆర్‌చెప్పారని, విలీనండిమాండ్ అసంబద్ధమైనదని అన్నారని ఇపుడు ఎన్నికల కోసం యు టర్న్ తీసుకున్నారని ఆయన విమర్శలు చేశారు. ఇదే నిర్ణయంముందే తీసుకొని ఉంటే ఆర్టీసి సమ్మెకాలంలో 38మంది కార్మికులు చనిపోయేవారు కాదని ఆవేదనచెందారు. కెసిఆర్ విలీనం ప్రకటన విని కార్మికులుపాలాభిషేకం చేయలేదు,స్థానిక ఎమ్మెల్యేలు హడావిడి చేశారు. సబ్‌కమిటీలో కార్మికులకుఎందుకు స్థానంకలిపించలేదు. డీజిల్‌పై రాష్ట్రప్రభుత్వం వేసే పన్ను ఎందుకు ఎత్తి వేయడంలేదు అని ఆయన ప్రశ్నించారు. ఆర్టీసి విలీనం 2018 కాంగ్రెస్ మెనిఫెస్టోలో వుంది అది మా పేటెంటే అని ఆయన అన్నారు.

## స్కూటీని ఢీకొట్టిన స్కూల్ బస్సు కుమార్తె మృతి, తండ్రికి గాయాలు

**హైదరాబాద్ (నిజాంపేట), ఆగస్టు 2 ప్రభాతవార్త :**అతివేగంతో వచ్చిన స్కూల్ బస్సు స్కూటీని ఢీకొట్టడంతో తండ్రికి గాయాలవగా కుమార్తె అక్క డికక్కడే మృతిచెందిన సంఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాచుపల్లిలోని ఇంద్రప్రస్థ అపార్ట్‌మెంట,ప్రణీత్ అంటిల్లా వద్దఉండే కిషోర్ కుమార్తె దీక్షిత(8) ఢిల్లీపబ్లిక్ స్కూల్లో మూడవ తరగతి చదువుతోంది. రోజులాగే కిషోర్ తన యాక్టివా స్కూటీపై కుమార్తెను స్కూల్లో దింపడానికి బయలుదేరాడు. మార్గమధ్యం లో రెడ్డిల్యాబ్స్ కంపెనీ వద్ద రోడ్డుక్రాస్ చేస్తుండగా అతివేగంతో దూసుకు వచ్చిన ఢిల్లీపబ్లిక్ స్కూల్‌కు చెందిన బస్సు వారి స్కూటీని వెనుకాల నుండి ఢీకొట్టింది. ఈప్రమా దంలో వెనుకాల కూర్చున్న దీక్షిత ఎగిరి కిందపడ డంతో బస్సు వెనుకాల చక్రాలు చిన్నా రిపై నుండి దూసుకెళ్ళడంతో అక్కడికక్కడే మృతిచెందగా మరోవైపు పడి పోయిన కిషోర్ చేయివిరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు కిషోర్ చికి త్సకోసం స్థానిక వైద్యశా లకు తరలించగా మృతిచెందిన చిన్నారిని పోస్టుమార్టం కోసం గాంధీకి తరలించి బస్సు డ్రైవర్ రహీమ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



## కోళ్లను మింగిన కొండచిలువ

**అశ్వారావుపేట రూరల్/ప్రభాతవార్త:** భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామంలో ఓ పెద్ద కొండచిలువ బుధవారం హల్‌చల్ చేసింది. స్థానిక చికెన్‌సెంటర్ యజమాని ఇర్ఫాన్ ఉదయం 7గంటల సమయంలో తన దుకాణాన్ని తెరవగానే, ఇది ప్రత్యక్షమవడంతో కంగారు పడిపోయాడు.అది అప్పటికే రెండు కోళ్ళను మింగి ఎటూ కదలలేని స్థితిలో ఉన్నది.సుమారు పదడుగులున్న ఈ పైథాన్ చూడటానికి చాలా భయంకరంగా ఉన్నది. యజమాని ఇర్ఫాన్ ఈ విషయాన్ని సంబంధిత అటవీశాఖాధికారులకు తెలయజేయడంతో, వారక్కడికి చేరుకున్నారు. మింగిన కోళ్ళను రెంటినీ కక్కించి, సమీప అటవీప్రాంతంలో ఆ కొండచిలుకను వదలిపెట్టారు. దీన్ని చూడటానికి జనం ఎగబడ్డారు.



బుధవారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న బాలగౌని బాలరాజ్‌గౌడ్, అయిలి వెంకన్నగౌడ్ తదితరులు

## కల్లుగీత సొసైటీలకు 30శాతం వైన్‌షాపులను కేటాయించాలి

**తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్**

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 2ప్రభాతవార్త:** రాష్ట్రంలో కల్లుగీత సొసైటీలకు 30శాతం వైన్‌షాపు లైసెన్సులను కేటాయించాలని, అందుకు తగిన జీవోను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్ డిమాండ్‌చేశారు. చిక్కడపల్లిలోని కమిటీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టెవిజయకుమార్‌గౌడ్, వైస్‌చైర్మన్ గడ్డమీది విజయకు మార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బాలగౌని వెంకటేశ్‌గౌడ్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. మునుగోడు ఎన్నికల సందర్భంగా నిర్వహిం చిన గౌడ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రులు కెటిఆర్, వి.శ్రీనివాస్‌గౌడ్‌లు ఇచ్చిన హామీ మేరకు కల్లుగీత సొసైటీలకు లైసెన్సులు, బార్లు, వైన్స్ షాపులలో 30శాతం కోటా కేటాయించాలని కోరారు. తక్షణమే 2023-25 వైన్‌షాపు టెండర్లలో ఈ హామీని అమలు చేయాలని, వీరితోపాటు ఎస్సీలకు 20శాతం, ఎస్టీలకు 10శాతం, ఆరెకటికలకు 5శాతం వైన్స్‌లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ టెండర్ల ప్రక్రియలో కల్లుగీత సొసైటీలకు న్యాయం జరగని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని, రానున్న ఎన్నికల్లో గౌడ్‌ల తడాఖా చూపిస్తామని హెచ్చరించారు.

# ఎపి రైతు బజారులో టమాటా రూ.50కే

## విజయవాడలో టమాటాల కోసం బారులు తీరుతున్న జనం



**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** టమాటాధరలు ఆకాశంవైపు దూసుకుని పోతుంటే వినియోగదారులు అల్లాడుతున్నారు. మార్కెట్లో రూ.120 నుంచి రూ.160 టమాటా ధర ఉంటే, కార్పోరేట్ మాల్స్‌లో రూ.200లు అమ్ముతు న్నారు.ఈ క్రమంలో మార్కెటింగ్ శాఖ ద్వారా ప్రభుత్వం రూ.50కే విక్రయిస్తుంది.రైతు బజారుల్లో రాయితీపై ఇచ్చే ఈ టమాటాల కోసం వినియోగదారులు తెగ ఎగబడుతున్నారు. విజయ వాడలో ఉదయం ఏడు గంటల నుండే జనం రైతు బజా రుల వద్ద టమాటాల కోసం బారులు కట్టి ఉంటున్నారు.మాములు మార్కెట్లో టమాటా ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ నేప థ్యంలో రైతుబజారుల్లో టమాటాలు రూ.50కే ఇవ్వడంతో క్యూలుకట్టి కొనుగోలు చేస్తున్నారు.

# సంక్షేమం, అభివృద్ధిపై సర్కార్ దృష్టి

**● కొత్త, పాత పథకాల అమలు తప్పనిసరి ● నిధుల సమీకరణ కోసం యత్నాలు ● ఇప్పటికే అడ్వాన్స్‌లు, ఓవర్ డ్రాఫ్ట్‌లు**

**హైదరాబాద్,ఆగస్టు 2, ప్రభాతవార్త:** శాసన సభ సాధారణ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో సంక్షేమ, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలపై దృష్టిసారించిన తెలంగాణ సర్కార్ అందుకు అవసరమైన నిధుల సమీకరణ కోసం పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తోంది. ప్రధానంగా రాష్ట్రంలో అమలు చేయబోతున్న కొత్త, ఇప్పటికే అమలు చేస్తున్న పాత పథకాల నిమిత్తం పెద్ద ఎత్తున నిధులను ఖర్చు చేయాల్సిన పరిస్థితి తప్పనిసరి అయింది. అయితే అందుకు అనుగుణంగా నిధులు లేకపోవడంతో వాటిని సమీకరించే విషయంపై దృష్టిసారించింది. ఇప్పటికే ప్రతీ నెలా ఉద్యోగులకు వేతనాలు, రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెన్షన్ సొమ్ములను సకాలంలో ఇచ్చేందుకే ప్రభుత్వానికి గగనమవుతోంది. రాష్ట్ర ఖజానాకు ఆదాయం ఆశాజనకంగా ఉన్నప్పటికీ ఎక్కువ మొత్తం తీసుకొచ్చిన అప్పులు, వాటి కిస్తీలు, వడ్డీలు, పెండింగ్ బిల్లులు, ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లు, సామాజిక పెన్షన్లు తదితర వాటికే సరిపోతోంది. ప్రభుత్వానికి నెల నెలా సగటున పన్నులు, పన్నేతర ఆదాయం కింద దాదాపు 11 వేల కోట్ల రూపాయల వరకూ వస్తోంది. వీటికితోడు అప్పులు సగటున 3 నుండి 4 వేల రూపాయల వరకూ చేస్తోంది. అలాగే సంక్షేమ కార్యక్రమాల అవసరాలను తీర్చడానికి వస్తున్న ఆదాయం సరిపోవడం లేదు. దీంతో వివిధ అవసరాలను తీర్చడానికి రిజర్వ్ బ్యాంక్ అందించే ఆర్థిక సహకారంపైన కూడా నిధులకు సంబంధించి తెలంగాణ ఆధారపడి ఉంది. ప్రత్యేక డ్రాయింగ్ సౌకర్యం, అడ్వాన్స్‌లు, ఓవర్ డ్రాఫ్ట్ తదితర వాటిని వినియోగించుకుంటోంది. ఈ విధంగా నెలనెల రాష్ట్రానికి దాదాపు 15వ వేల కోట్ల రూపాయలు సమకూరుతుండగా, ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లకు 4 వేల కోట్లు, అప్పులు, వాటి కిస్తీలకు మరో 4 వేల కోట్ల రూపాయలు, అప్పులకు చెల్లించాల్సిన వడ్డీల కింద ఇంకో 1,800 కోట్ల రూపాయలు, సామాజిక పెన్షన్లకు 1,200 కోట్ల రూపాయలు విధిగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఇలా నిధుల సమస్య కారణంగా ప్రస్తు వానాకాలం సీజనుకు సంబంధించి రైతు బంధు నిధులు కూడా పూర్తి స్థాయిలో రైతులకు జమ చేయకుండా పెండింగ్‌లో ఉంచింది. ఇటీవల ప్రారంభించిన రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం కూడా దాదాపు నిలిచిపోయింది. దళిత బంధు పథకం కూడా అమలు పెండింగ్‌లో పడిపోయింది. వ్యవసాయ రుణాల మాఫీ గత రెండేళ్ల నుండి అమలు చేయకుండా నిలిపివేసింది. తాజాగా వృత్తిదారులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం కూడ ఆగింది. స్థలాలు ఉన్న వారికి ఇళ్ల నిర్మించుకునేందుకు అవసరమైన నిధులు కూడా లేకుండా పోయింది. అలాగే కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సమ్మక సాగర్ తదితర సాగు నీటి ప్రాజెక్టుల పనులను కొంత వరకూ అయినా చేపట్టాల్సి ఉంటుంది. గత ఎన్నికల్లో ఇచ్చిన లక్ష రూపాయల వరకూ పంట రుణాల మాఫీ ఇప్పటి వరకూ పూర్తి చేయలేకపోయింది. ఇప్పటికే దీనిపై విమర్శలు ఎదుర్కొనాల్సి వస్తోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్నికల లోపుగా పూర్తి చేయాలని భావిస్తోంది. అయితే వార్షిక బడ్జెట్‌లో రుణ మాఫీకి కేవలం 6,385 కోట్ల రూపాయలనే కేటాయించింది. ఇది రుణ మాఫీకి మూలకూ సరిపోదు. రుణ మాఫీ కావాలంటే దాదాపు 20 వేల రూపాయల వరకూ అవసరం ఉంటుందని అంచనా. అలాగే దళిత బంధు పథకాన్ని 118 నియోజకవర్గాల్లోని 1.30 లక్షల మంది లబ్దిదారులకు అమలు చేయాలంటే భారీగా నిధులు అవసరం ఉంది. అంతేకాకుండా సొంత జాగా ఉన్నవారికి ఇండ్లు కట్టుకునేందుకు గృహలక్ష్మి, మరోపక్క పీఆర్సీ విషయంలో సంబంధించి రాష్ట్ర ఖజానాకు మరింత నిధుల అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఏదో విధంగా ఆదాయం తీసుకురావలని వివిధ శాఖలకు లక్ష్యాలను నిర్ధారించినట్లు తెలియవచ్చింది. ఈ విధంగా అసెంబ్లీ ఎన్నికల నాటికి వీటన్నింటిని పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు అవసరమైన నిధులను సమకూర్చు నేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది.

# రేపు డయల్ యువర్ ఇఓ

**తిరుమల, ఆగస్టు 2 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులు స్వామివారి దర్శనం, వసతి,లడ్డూప్రసాదాలు తదితర వాటిపై కలిగిన అనుభవాలు, మెరుగుపరచాల్సిన అంశంపై సూచనలు చేసేందుకు నిర్వహించే "డయల్ యువర్ ఇఓ"కార్యక్రమం (రేపు)శుక్రవారం 04వతేదీ ఉదయం జరగనుంది. ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు తిరుమల అన్నమయ్యభవనంలో జరగనున్న ఈ కార్యక్రమానికి భక్తులు 0877- 2263261 నంబర్‌కు కాల్‌చేసి ఇఓ ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

# కమీషన్ల కోసమే వారందరు

**ఎపిలోని జమ్మల మడుగు, పులివెందుల నియోజకవర్గాల్లోని పెండింగ్ పనులను పరిశీలించిన చంద్రబాబు , వచ్చే ఎన్నికల్లో టిడిపి జెండా ఎగురవేస్తాం**

**జమ్మలమడుగు, ఆగస్టు 2, ప్రభాతవార్త:**బుధవారం పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పరిశీలన కార్యక్రమంలో భాగంగా మాజీ సిఎం చంద్రబాబునాయుడు జమ్మలమడుగు, పులివెందుల నియోజక వర్గాల్లో రోడ్డుషో క్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మలమడుగు పట్టణంలో రోడ్డుషో కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే కేవలం కమీషన్లు తినేందుకే పని చేస్తున్నారని తోపుడు బండి వ్యాపారం చేసుకునే వారి దగ్గర నుంచి చికెన్ సెంటర్ నడుపుకునే వారి వరకు ఒక్కొక్కరి వద్ద కమీషన్ల కోసమే పని చేస్తున్నారన్నారు. వారి ఆస్తులు పెంచుకునేందుకే వారి పనితీరు ఉందన్నారు. భూపేష్‌రెడ్డి అలా కాదని జమ్మలమడుగు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.

కావునా జమ్మలమడుగు నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచే భూపేష్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం తథ్యమని టిడిపి తల్లులు, ఆడపడుచులు మహిళలకు టిడిపి మేనిఫెస్టో ఎంతో ఉపయోగ పడుతుందని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెండుగా కల్పిస్తామన్నారు. ప్రతి కుటుంబానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని తెలిపారు. తల్లికి వందనం పథకంతో ప్రతితల్లి ఖాతాలో రూ.15వేలు వేయడం జరుగుతుం దని పేర్కొన్నారు. టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్ని రకా లుగా అభివృద్ధి చెందుతుందన్నారు.

**వైఎస్సార్సీ నాయకుల రాకతో కాసేపు ఉత్కంఠ**

చంద్రబాబు నాయుడు పర్యటించనున్న నేపథ్యంలో పులివెందుల పూలంగళ్ల వద్ద వైఎస్సార్సీకి చెందిన కొంతమంది వైఎస్సార్సీ జెండాలు పట్టుకొని కేకలు వేయడంతో టిడిపి వర్గీయులుమధ్య ఘర్షణవాతావరణం ఏర్పడింది. చంద్రబాబు పులివెందుల పర్యటన సందర్భంగా టిడిపి శ్రేణులు పులివెందుల పూలంగళ్ల వద్ద భారీగా చేరుకున్నారు.

అయితే వైఎస్సార్సీ శ్రేణులు రెండు వాహనాల్లో వైఎస్సార్సీ జెండా చేతబట్టి జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ ఇక్కడికి రావడంతో, దీంతో కోపోద్రిక్తులైన టిడిపి శ్రేణులు వారిని వెంబడించారు. దీంతో కొద్దిసేపు పట్టణంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది క్రింద పడిన వైఎస్సార్సీ జెండాను టిడిపి కార్యకర్తలు కాల్చాలని చూస్తున్న తరుణంలో అక్కడే ఉన్న ఒక వైఎస్సార్సీ కార్యకర్త జెండాపై నీళ్లు చల్లారు. అక్కడే ఉన్న పోలీసులు వారిని చెదరగొట్టి వైఎస్సార్సీ కార్యకర్తను అక్కడి నుంచి పంపించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.



బుధవారం జమ్మలమడుగు పట్టణం రోడ్డుషోలో పాల్గొన్న చంద్రబాబు

# అన్ని విద్యాసంస్థల్లో సనాతన ధర్మప్రచారం

**6న అన్నవరం దేవస్థానం నుంచి ప్రారంభం: ఎపి మంత్రి సత్యనారాయణ**



**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో అన్ని విద్యాసంస్థల్లో సనాతన ధర్మ ప్రచారం చేస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి (దేవాదాయశాఖ) కొట్టు సత్యనారాయణ తెలిపారు ఉపముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ పాఠశాలల నుంచి కళాశాలల వరకు ఈ ప్రచారాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. దీనివల్ల విద్యార్థుల్లో రుజువర్తనం, మౌలిక, నైతిక విలువలను పెంపొందిస్తా మన్నారు.ఈ నెల 6వ తేది నుంచి అన్నవరం దేవస్థానం నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తా మన్నారు. నెలరోజుల పాటు చుట్టుపక్కల ఉన్న దేవాల యాలు, పాఠశాలలు, కళాశాలల్లో ఆధ్యాత్మిక, తాత్విక, ధర్మ ప్రవచనాలతో పాటు చట్టుపక్కల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు. స్థానిక కళాకారులను ఇందులో భాగస్వాములను చేసి,వారి ప్రతిభకు గుర్తింపుగా పారితోషకం అంది స్తామన్నారు. సనాతన ధర్మప్రాశస్త్యాన్ని నేటి తరానికి తెలియజేయాలనే లక్ష్యంతో ధర్మప్రచార పరిషత్‌ను త్వరలో ఏర్పాటుచేయనున్నట్లు ప్రకటిం చారు.తిరుపతి హథీ రాంజీ మఠానికి గతంలో మహాతుగా ఉన్న అర్జున్‌దాస్ పలు అక్రమాలకు పాల్ప డినట్లు త్రిసభ్య కమిటీ ధ్రువీకరించింద న్నారు. అతనిపై తదుపరి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ధార్మిక పరిషత్ నిర్ణయించింద న్నారు.శ్రీవాణి ట్రస్టు నిధులతో చేప ట్టిన 1917 దేవాలయాల నిర్మాణాలు నవంబరు నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులను కలు షితం చేయడానికి చంద్రబాబు,ఆయన దత్త పుత్రుడు ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రతి చిన్న విష యాన్ని రాద్ధాంత చేయాలని ప్రయత్నిస్తున్నార న్నారు.రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాల అమలును అడ్డుకోవాలని నానా తిప్పలు పడుతున్నారన్నారు.

# కిడ్నీ మార్పిడి కేసులో వీడిన మిస్టరీ

**నలుగురు నిందితుల అరెస్ట్, తప్పుడు పత్రాలతో అర్జీ పెట్టుకున్నట్లు వెల్లడి**

**విజయవాడ క్రైం,ఆగస్టు 2,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విజయవాడ కిడ్నీ మార్పిడి కేసులో భవానీపురం పోలీసులు భవానీపురం, హెచ్‌బి కాలనీకి చెందిన కాటి కార్తీక్,కాటి నాగమణి,తమ్మిశెట్టి వెంకయ్య, బాలభాస్కర్‌నగర్ ప్రాంతానికి చెందిన వనమాల కనకలక్ష్మి అలియాస్ బంగారి లను అరెస్ట్ చేశారు. ఈ కేసు గురించి మధ్యాహ్నం 2 గంటలకు భవానీపురం పోలీస్ స్టేషన్‌లో పశ్చిమ ఎసిపి డాక్టర్ కె.హనుమంతరావు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 27న భవానీపురం తహసీల్దార్ భవానీపురం పోలీసులకు ఒక ఫిర్యాదు చేశాడని తెలిపారు. అందులో ఒక మహిళ తన బంధువుకు కిడ్నీ సమస్య ఉందని తన కిడ్నీని అతనికి దానమివ్వడానికి నిర్ణయించుకున్నానని, దీని నిమిత్తం ఫ్యామిలీ స్ట్రక్చర్ వాస్తవిక,రెసిడెన్స్ సర్టిఫికెట్ కోసం అర్జీ పెట్టుకున్నామని,సదరు అర్జీని విచారించగా సదరు మహిళ డబ్బు కోసం తప్పుడు పత్రాలతో అర్జీ పెట్టుకున్నట్లు విచారణలో తేలిందని, దీనిపై తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు. దానిపై భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. అంతేకాక సదరు తహసీల్దారుపై వ్యక్తులు కిడ్నీ డొనేట్ చేయడా నికి ఫ్యామిలీ స్ట్రక్చర్,వాస్తవిక,రెసిడెన్స్ సర్టిఫికెట్ కోసం అర్జీ పెట్టుకుందని మరొక ఫిర్యాదును దాఖలు చేయగా దానిపై కూడ భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయంపై సిపి క్రాంతి రాణా టాటా తీవ్రంగా స్పందించి, ఆయన ఇచ్చిన ఆదేశాల మేరకు డిసిపి విశాల్ గున్ని పర్యవేక్షణలో పశ్చిమ ఎసిపి హనుమంతరావు,భవానీపురం సిఐ అబ్దుల్ సలాం వారి సిబ్బందితో కలిసి పలు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి అనుమానితులపై నిఘాను ఏర్పాటు చేసామని వెల్లడించారు. బుధవారం భవానీపురం షాదీఖానావద్ద పై నిందితులు నలుగురిని అరెస్ట్ చేసి నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కేసు వివరాలను వెల్లడిం చారు. కాటి కార్తీక్ తాపి పనిచేస్తుంటాడు. కరోనా అనంతరం తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురుద్దేశ్యంతో తనకు తెలిసిన వారి ద్వారా కిడ్నీ మార్పిడిలో మధ్యవర్తిగా వ్యవహరించే బాబూరావు అను వ్యక్తి పరిచయం కాగా,బాబూరావు వద్ద కొన్ని రోజులు రోజు వారి జీతం క్రింద పనిచేస్తూ బాబూరావు చెప్పిన వ్యక్తులను ఆస్పత్రికి తీసుకెళ్లడం,పరీక్షలు చేయించడం, తీసుకురావడం వంటి పనులను చేసేవాడు.

# ఇంకా చీకటిలోనే గ్రామాలు

**నత్తనడకగా విద్యుత్ పునరుద్ధరణ పనులు**

**పేరుకే అత్యవసర సేవలు**

**క్షేత్ర స్థాయిలో అధికారుల అలసత్వం**

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ, కుండ పోత వర్షాలకు తెలంగాణలోని పలు గ్రామాలు, కాలనీల ప్రజలు ఆగమాగం అయ్యారు. వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వర్షాలు తగ్గి దాదాపు నాలుగైదు రోజులు అవుతున్నా విద్యుత్ సరఫరా కాక ఇప్పటికీ పలు గ్రామాలు, కాలనీలు, ఏజెన్సీ గూడేలు అంధకారంలో కొట్టుమిట్టాడుతున్నాయి. విద్యుత్ శాఖ అత్యవసర సర్వీసుల కిందకు వచ్చినా అధికారుల పట్టించుకోకపోవడంతో క్షేత్ర స్థాయిలో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు నత్తనడకగా సాగుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. యుద్ధ ప్రాతిపదిక చేయాల్సిన విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు కొన్ని చోట్ల ముందుకు సాగడం లేదని స్థానికులు అంటున్నారు. సాంకేతక కారణాలను సాకుగా చూపి విద్యుత్ మరమ్మతు పనుల్లో జాప్యం చేస్తున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల కురిసిన కుండపోత వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా 22,040 విద్యుత్ స్తంభాలు, 140 సబ్ స్టేషన్లు, 34 ట్రాన్స్‌ఫర్మర్లు దెబ్బతిన్నాయి. దీంతో పాటు భారీ వర్షాలు, వర ముంపునకు 59/33 కేవీ ఫిడర్లు, 383/11 కేవీ ఫీడర్లు దెబ్బతిన్నాయి. దాదాపు 742 గ్రామాల్లో విద్యుత్ సబ్ స్టేషన్లు, ట్రాన్స్‌ఫర్మర్లు, స్తంభాలు దెబ్బతిన్న కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ స్తంభాలకు సంభవించిన నష్టాలను మినహాయించి, ఫీడర్లు, ట్రాన్స్‌ఫర్మర్లు, సబ్ స్టేషన్లతో సహా వివిధ విద్యుత్ సరఫరా పనులు పునరుద్ధరించినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే వాస్తవంగా విద్యుత్ పునరుద్ధరణకు సంబంధించి నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్పీడీసీఎల్) పరిధిలో 19,270 విద్యుత్ స్తంభాలు దెబ్బతినగా ఇప్పటి వరకూ కేవలం 3,433 స్తంభాలను మాత్రమే పునరుద్ధరించారు. ఇంకా 15,837 స్తంభాలను సరిచేయాల్సి ఉంది. బలమైన గాలులు తదితర వాటి కారణంగా 33 కెవికి సంబంధించి 432 స్తంభాలు, 11 కెవి 7,423 స్తంభాలు, 11,415 లో టెన్షన్ స్తంభాలు వంగిపోయాయి. వీటిలో 33 కెవి స్తంభాలు 82, 11 కెవి 1,425 స్తంభాలు, 1,962 లో టెన్షన్ స్తంభాలను పునరుద్ధరించారు. మిగిలిన విద్యుత్ స్తంభాలు నీట మునిగి ఉండటంతో వాటిని పునరుద్ధరించలేకపోయినట్లు అధికారులు చెబుతున్నారు. ఇక సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎస్పీడీసీఎల్) పరిధిలో 2,770 విద్యుత్ స్తంభాలు, 34 ట్రాన్స్‌ఫర్మర్లను పునరుద్ధరించారు. అధికారుల వివరాల ప్రకారం 742 గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడగా, 738 గ్రామాల్లో పునరుద్ధరించబడిందని అంటున్నారు.

మిగిలిన 4 గ్రామాలకు మాత్రం ఇప్పటి వరకూ విద్యుత్ సరఫరా లేకుండా చీకటిలో మగ్గుతున్నాయి. ఈ నాలుగు గ్రామాలకు విద్యుత్ సరఫరా చేసే 11 కెవి స్తంభాలు నీట మునగడంతో కరెంటు సరఫరాను పునరుద్ధరించడం కష్టంగా మారిందని అధికారులు చెబుతుండటం పట్ల సర్వత్రా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. అదేవిధంగా భారీ వర్షాల కారణంగా దాదాపు 1,802 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫర్మర్లు పాడవ్వగా, మరో 1,418 నీట మునిగాయి. వీటిలో 268 దెబ్బతిన్నవి, 394 నీట మునిగిన వాటిని పునరుద్ధరించినట్లు పేర్కొంటున్నారు. మిగిలిన వాటిని ఎప్పటి పునరుద్ధరిస్తారు, ఎన్ని రోజులకు విద్యుత్ సరఫరా అవుతుందనేది అధికారులు చెప్పలేని పరిస్థితుల్లో ఉండటం విశేషం.


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
రెవిన్యూ (భూ.సే) విభాగము

**ఫారం-VII**

జిల్లా కలెక్టర్ గారి కార్యాలయం, వరంగల్.
(చూడుము సబ్‌రూల్-1 రూల్-25, సెక్షన్-19 (1) చట్టం-30/2013)

కలెక్టర్ ఫైల్ నెం.జి/1072/2021. తేది: 29.06.2023
ఆర్.డి.ఓ.ఫైల్ నెం.ఎ/232/2019 తేది: .06.2023
రాజపత్రం నెం. 20/2023 తేది:04.07.2023

**రూఢీ ప్రకటన**

వరంగల్ జిల్లా, దుగ్గొండి మండలము, తొగర్రాయి గ్రామ పరిధిలో ఈ దిగువ షెడ్యూలు నందు చూపబడిన భూమి విస్తీర్ణము (2.14) ఎకరముల భూమి సర్వే నెంబర్ 40, 41, 42, & 43 లో ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కొరకైమకుల, సబ్ మైనర్- 3R, మేజర్-14 LTE యొక్క మెయిన్ కాల్వ నిర్మాణం నిమిత్తం అవసరమున్నదని తెలంగాణ ప్రభుత్వము/జిల్లా కలెక్టర్ వరంగల్ గారు భావిస్తున్నారు. కావున ఇట్టి రూఢీ ప్రకటన జారీ చేయనైనది.

అందువల్ల పైన పేర్కొన్న ప్రాజెక్ట్ కోసం భూమి తొగర్రాయి, గ్రామం, దుగ్గొండి మండలం, నర్సంపేట్ డివిజన్, వరంగల్ జిల్లా (2.14) ఎకరములు ఎక్కువ లేదా తక్కువ స్టాండర్డ్ కొలత గల భూమి అవసరమై ఉన్నదని భావించి, ఇట్టి రూఢీ ప్రకటన చేయబడుతుంది.

**షెడ్యూలు**

గ్రామము: తొగర్రాయి మండలం: దుగ్గొండి జిల్లా: వరంగల్

| క్ర. సం. | సర్వే నెం. | భూమి రకము (మెట్ట/ తరి) | భూమివిధం (పట్టా/ ప్రభుత్వ/ ఇనాం) | భూసేకరణ చేయు విస్తీర్ణం | పట్టాదారు మరియు అనుభవదారు పేరు | కట్టడములు/ చెట్లు/ బావులు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 40 | మెట్ట | పట్టా | 0.10 | పట్టాదారు మరియు అనుభవదారు<br>తౌరి నరసమ్మ, భర్తమొండయ్య | లేవు |
| 2 | 40 | మెట్ట | పట్టా | 0.03 | రోడ్డు | లేవు |
| 3 | 41 | మెట్ట | పట్టా | 0.06 | పట్టాదారు మరియు అనుభవదారు<br>హన్మకొండ బాబు,తండ్రిముత్తయ్య | లేవు |
| 4 | 41 | మెట్ట | పట్టా | 0.14 | పట్టాదారు మరియు అనుభవదారు<br>యార మహేందర్, తండ్రిబుచ్చయ్య | లేవు |
| 5 | 41 | మెట్ట | పట్టా | 0.15 | పట్టాదారు మరియు అనుభవదారు<br>యార రమేష్, తండ్రిబుచ్చయ్య | లేవు |
| 6 | 42 | మెట్ట | పట్టా | 0.02 | పట్టాదారు మరియు అనుభవదారు<br>బూసారి రజిత, భర్త: రాజు | లేవు |
| 7 | 42 | మెట్ట | పట్టా | 0.07 | పట్టాదారు మరియు అనుభవదారు<br>సింగరబోయిన అనిల్,<br>తండ్రి:బుచ్చయ్య | లేవు |
| 8 | 42 | మెట్ట | పట్టా | 0.08 | పట్టాదారు మరియు అనుభవదారు<br>సింగరబోయిన కుమారస్వామి,<br>తండ్రి: బుచ్చయ్య | లేవు |
| 9 | 42 | మెట్ట | పట్టా | 0.01 | పట్టాదారు మరియు అనుభవదారు<br>రాస కొమురెల్లి, తండ్రి: కట్టయ్య | లేవు |
| 10 | 42 | మెట్ట | పట్టా | 0.17 | పట్టాదారు మరియు అనుభవదారు<br>సార గోపాల్, తండ్రి: చిన్న పోచయ్య | లేవు |
| 11 | 42 | మెట్ట | పట్టా | 0.01 | పట్టాదారు<br>గట్టికొప్పుల మల్లికాంబ, భర్తమల్లయ్య<br>యార బుచ్చయ్య, తండ్రి: మల్లయ్య<br>రాస కొమురెల్లి, తండ్రి: కట్టయ్య<br>హన్మకొండ మల్లయ్య, తండ్రిఅగయ్య<br>సార గోపాలు, తండ్రి: చిన్నపోశాలు<br>సింగరబోయిన కుమారస్వామి<br>తండ్రి: బుచ్చయ్య<br>బూసాని రజిత, భర్త: రాజు<br>రోడ్డు<br>సింగరబోయిన అనిల్,<br>తండ్రి: బుచ్చయ్య<br>సింగరబోయిన బుచ్చయ్య<br>తండ్రి: నర్సయ్య<br>నల్ల సుశీల, భర్త: బాబు<br>యార పద్మ, భర్త: మహేందర్<br>గట్టికొప్పుల లక్ష్మి, భర్తయాకయ్య<br>అనుభవదారు మరియు<br>ప్రస్తుతం మోఖపై వున్నవారు<br>ఒడేటి నరేందర్, తండ్రి: రంగయ్య | లేవు |
| 12 | 43 | మెట్ట | పట్టా | 0.01 | పట్టాదారు మరియు అనుభవదారు<br>సార గోపాల్, తండ్రి: చిన్న పోచయ్య | లేవు |
| 13 | 43 | మెట్ట | పట్టా | 0.06 | పట్టాదారు<br>అబ్బరబోయిన మల్లయ్య,తండ్రినర్సయ్య<br>ఒడేటి సమ్మయ్య, తండ్రి:రాజారాం<br>తౌరి రాజయ్య, తండ్రి: దూదయ్య<br>ఒడేటి బుచ్చిరెడ్డి, తండ్రి: రంగారెడ్డి<br>అబ్బరబోయిన స్వామి, తండ్రిమల్లయ్య<br>బూసాని నర్సయ్య,తండ్రి: మల్లయ్య<br>రోడ్డు<br>లక్క అనిల్‌కుమార్, తండ్రిశంకరయ్య<br>సిలివేరు ఐలయ్య, తండ్రికట్టయ్య<br>ఒడేటి మధురమ్మ, భర్తబుచ్చిరెడ్డి<br>అబ్బరబోయిన ఐలయ్య తండ్రిమల్లయ్య<br>అనుభవదారు మరియు<br>ప్రస్తుతం మోఖపై వున్నవారు<br>ఒడేటి నరేందర్, తండ్రి: రంగయ్య | లేవు |
| 14 | 43 | మెట్ట | పట్టా | 0.02 | రోడ్డు | లేవు |
| 15 | 43 | మెట్ట | పట్టా | 0.01 | పట్టాదారు మరియు అనుభవదారు<br>తౌరి రాజయ్య, తండ్రి: దూదయ్య | లేవు |
| | | | మొత్తం | 2.14 | | |

ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) భూసేకరణలో సముచిత పరిహారము మరియు పారదర్శకత, పునరావాస, పునరావాస హక్కు చట్టం, 2013 (నెం.30/2013)లో సెక్షన్-15 అనుసరించి భూసేకరణపై ఆసక్తి గల వ్యక్తులు దాఖలు చేసిన అభ్యంతరములు/ఆక్షేపణలు విచారించిన మీదట ఈ ప్రకటన జారీ చేయడమైనది మరియు చట్టం నెం. 30/2013లోని U/s 15 ఆందించిన ప్రకారం ఆసక్తి గల వ్యక్తుల అభ్యంతరాలను విన్న తరువాత మరియు తగిన విచారణ తరువాత ఈ ప్రకటన చేయబడింది.భూసేకరణ కారణంగా పునరావాసం పొందే అవకాశం ఉన్న కుటుంబాల సంఖ్య NIL.

భూసేకరణ చేపట్టబడిన భూమిలో బొగ్గు,ఇనుము, సున్నపురాయి మరియు ఖనిజములు, ఇట్టి భూములలో లేదా కొంత భాగము లభ్యమైనచో ఆ ఖనిజములు ప్రాజెక్ట్ నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును. లేని యెడల స్వీకరించబడవు.

పైన చూపిన భూసేకరణ చేయు భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్ వరంగల్ మరియు రెవిన్యూ డివిజినల్ అధికారి, నర్సంపేట గారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు భూసేకరణ సంబంధించిన భూముల ప్లానును కార్యాలయము పనిచేయు దినములలో తనిఖీ చేసుకోవచ్చును.

సం/- భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, నర్సంపేట. సం/-అదనపు కలెక్టరు వరంగల్ (రెవిన్యూ) సం/-జిల్లా కలెక్టర్ వరంగల్

DIPR. RO.NO:513/LA/PP/Advt/Pub/2023-24



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
**ఫారం -6**

(చట్టం-30/2013లోని సెక్షన్ 11(1)లోని సబ్ రూల్-1 రూల్ 19 ప్రకారం)
కలెక్టర్, వరంగల్ వారి ప్రాథమిక ప్రకటన (Preliminary Notification)

వరంగల్ జిల్లా, గెజిట్ నెం: 30/2023 తేది: 19.07.2023
జిల్లా కలెక్టర్, వరంగల్ ఫైల్ నెం: G/690/2023 తేది: 19.07.2023
ఫైల్ నెం: A/194/2023 తేది: .06.2023

కార్యనిర్వాహక డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ సౌత్ సెంట్రల్ రైల్వేగారి రిక్విజిషన్ ప్రకారం ఈ దిగువ నిర్దిష్టపరిచిన వరంగల్ జిల్లాలోని నెక్కొండ మండలం, నెక్కొండ గ్రామములో ఉన్న భూమి విస్తీర్ణం (0.16) గుంటల భూమి ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా రైల్వే థర్డ్‌లైన్ మరియు ఎలక్ట్రిఫికేషన్ రైల్వే ట్రాక్ నిర్మాణం నిమిత్తం ఈ దిగువ చూపిన భూమి అవసరం అయి ఉన్నదని భావించినందున, భూసేకరణలో సముచిత పరిహారము మరియు పారదర్శకత, పునరావాస, పునరావాసయ హక్కు చట్టము-2013లోని సెక్షన్ -11(1) అనుసరించి ప్రకటన జారీ చేయనైనది.

భూసేకరణలోని సముచిత పరిహారము మరియు పారదర్శకత, పునరావాస, పునరావాసయ హక్కు చట్టం-2013 (నెం.30/2013)లోని సెక్షన్ 6(2) మరియు 10(4) అనుసరించి మినహాయించదగిన పరిధిలో ఉన్నందున చాప్టర్-2 లోని సామాజిక ప్రభావం అధ్యాయన నివేదిక మరియు చాప్టర్-3లోని ఆహార భద్రత పరిరక్షణ వంటి అంశములు వర్తించవు.

కావున ఈ ప్రాజెక్ట్ క్రింద వరంగల్ జిల్లా, నెక్కొండ మండలం, నెక్కొండ గ్రామములోని విస్తీర్ణం (0.16) గుంటల భూమి ఈక్రింద చూపిన విధంగా భూసేకరణలో ఉన్నదని ప్రాథమిక ప్రకటన జారీ చేయనైనది.

**షెడ్యూల్**

గ్రామము : నెక్కొండ మండలం : నెక్కొండ జిల్లా : వరంగల్

| క్రమ సం. | సర్వే నెం. | భూమి రకము (మెట్ట/ తరి) | భూమి విధం (పట్టా/ ప్రభుత్వ/ ఇనామ్) | భూ సేకరణ చేయు విస్తీర్ణం ఎ.గుం. | పట్టాదారు మరియు అనుభవదారు పేరు | కట్టడములు /చెట్లు /బావులు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 114 /ఇ | మెట్ట | పట్టా | ఎ.0.09 1/2 గుం. సమానంగా 1149 చ.గజాలు | పట్టాదారు<br>చల్లా శ్రీనివాస్ రెడ్డి<br>తండ్రి : రాం రెడ్డి<br>అనుభవ దారు<br>చల్లా గోదాం<br>ప్రస్తుతం మోఖపై వున్నవారు<br>చల్లా శ్రీనివాస్ రెడ్డి<br>తండ్రి: రాం రెడ్డి | కాంపౌండ్ వాల్ |
| 2 | 115 /ఆ/1 | మెట్ట | పట్టా | ఎ.0.05 1/2 గుం. సమానంగా 666 చ.గజాలు | పట్టాదారు<br>చల్లా శ్రీనివాస్ రెడ్డి<br>తండ్రి : రాం రెడ్డి<br>అనుభవ దారు<br>చల్లా గోదాం<br>ప్రస్తుతం మోఖపై వున్నవారు<br>చల్లా శ్రీనివాస్ రెడ్డి<br>తండ్రి: రాం రెడ్డి | కాంపౌండ్ వాల్ |
| 3 | 116 /ఆ | మెట్ట | పట్టా | 0.01 సమానంగా 121 చ.గజాలు | పట్టాదారు<br>అనుమాండ్ల సరిత<br>భర్త : వేణుగోపాల్<br>అనుభవ దారు<br>చల్లా గోదాం<br>ప్రస్తుతం మోఖపై వున్నవారు<br>చల్లా శ్రీనివాస్ రెడ్డి<br>తండ్రి: రాం రెడ్డి | కాంపౌండ్ వాల్ |
| | | | మొత్తం | ఎ.0.16గుం. సమానంగా 1936చ. గజాలు | | |

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణలో సముచిత పరిహారము మరియు పారదర్శకత పునరావాస పునరావాసయ హక్కు చట్టం 30/2013లోని నియమములోని సెక్షన్ 11(1) ప్రకారం సంబంధిత భూయజమానులకు సరైన భూ నష్టపరిహారము చెల్లించుటకుగాను నోటిఫికేషన్ జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, వరంగల్ మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, నర్సంపేట్ గారి కార్యాలయములో వుంచనైనది, సంబంధిత వ్యక్తులు ఏదైన పని దినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకొనవచ్చును. జిల్లాకలెక్టర్, వరంగల్ గారు భూసేకరణ అధికారి/రెవిన్యూ డివిజనల్ అధికారి, నర్సంపేట్ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూ సేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారము పై తెలిపిన భూములలో ఏదైన ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూ సేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, వరంగల్ గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేది నుండి ఆ ప్రకటనలో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయములో సంబంధించిన భూ యజమానులు ఏవైన అభ్యంతరములు వున్న యెడల చట్టములోని 15 విభాగం ప్రకారం జిల్లా కలెక్టర్, వరంగల్ లేదా భూ సేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, నర్సంపేట్ గారికి లిఖితపూర్వకముగా తెలియ జేయవలసి వున్నది.

ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినముల లోపల ఏమైన అభ్యంతరములు ఉన్న యెడల వారు తమ అభ్యంతరములు లిఖితపూర్వకముగా తెలియజేయవలసి ఉన్నది.

సం/-భూసేకరణ అధికారి & రెవిన్యూ డివిజనల్ అధికారి నర్సంపేట సం/- అదనపు కలెక్టర్, వరంగల్ (రెవిన్యూ) సం/- జిల్లా కలెక్టర్ వరంగల్

DIPR NO:506 /LA/PP/Advt/Pub/2023-24

## సెట్స్‌లో మృణాల్ ఠాకూర్ బర్త్‌డే సెలబ్రేషన్స్

గీత గోవిందం వంటి బ్లాక్‌బస్టర్ సినిమాను అందించిన విజయ్ దేవరకొండ, పరశురామ్ కాంబో మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సంగతి తెలిసిందే.. విజయ్ దేవరకొండ హీరోగా మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా పరశురామ్ తెరకెక్కిస్తున్న మూవీని దిల్‌రాజు నిర్మిస్తున్నారు.. విజయ్ దేవరకొండ (‘విడి13) పదమూడో చిత్రంగా శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో (ఎస్‌విసి 54) 54వ చిత్రంగా ఈ ప్రాజెక్టు తెరకెక్కుతోంది... ఈ మధ్యే మూవీని అధికారికంగా పూజా కార్యక్రమా



లతో లాంఛనంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే.. దిల్‌రాజు, శిరీష్ వంటి వారు ఈచిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర బ్యానర్‌పై నిర్మిస్తుండగా, వాసు వర్మ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈసినిమాతోనే దిల్‌రాజు, శిరీష్‌లో వాసు వర్మచేతులు కలిపారు.. ఈ సినిమాను భారీ ఎత్తున నిర్మిస్తున్నారు.. రీసెంట్‌గా సినిమా టీం అంతా కలిసి లొకేషన్స్ వేటను పూర్తిచేశారు.న సినిమా లొకేషన్ల రెక్కీ పూర్తయిన సంగతిని మేకర్స్ ప్రకటించి, త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానుందని అప్‌డేట్ ఇచ్చారు.. మొత్తానికి ఇపుడు షూటింగ్ మాత్రం శరవేగంగా జరుగుతోంది.. మృణాల్‌ఠాకూర్ ప్రస్తుతం తెలుగు ప్రేక్షకులకు ఎంతో దగ్గరయ్యారు.. సీతారామం సినిమాలో సీత పాత్రలో నటించి మెప్పించారు.. ఇపుడు విజయ్ దేవరకొండ హీరోగా వస్తున్న ఈసినిమాలో నటిస్తున్నారు. తాజాగా మృణాల్‌ఠాకూర్ పుట్టిన రోజు సందర్భంగా ఆమె బర్త్‌డేను గ్రాండ్‌గా సెలబ్రేట్ చేశారు.. సెట్‌లోఆమె చేత కేక్ కట్ చేయించారు. అనంతరం ఫొటోలకు ఫోజులు ఇచ్చారను. ఆ ఫొటోల్లో మృణాల్‌ఠాకూర్ నవ్వులు చిందిస్తూ ఉన్నారు.. విజయ్ దేవరకొండ లుక్స్ సరికొత్తగా ఉన్నాయి..

## పెళ్లి ప్రచారంపై తరుణ్ క్లారిటీ



టాలీవుడ్‌లో బాలనటుడిగా సినీరంగ ప్రవేశం చేసిన తరుణ్ లవర్ బాయ్ ఇమేజ్‌తో తెలుగులో అనేక సినిమాలు చేశారు. తరుణ్ కొన్నా ళ్లుగా సినిమాలకు గ్యాప్ ఇచ్చిన విషయం తెలి సిందే.. అయితే తరుణ్ అవివాహితుడు కావటంతో ఎప్పటికపుడు ఆయన వివాహం త్వరలో జరగబో తోందని టాక్‌వస్తోంది.. ఇపుడు కూడ తరుణ్ వివాహం ఫిక్స యింది.. అంటూ సోషల్ మీడియా లో ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఈ విషయం మీద ఆయన క్లారిటీ ఇచ్చారు.. ఈ ప్రచారం గురించి ఆయన మాట్లాడుతూ, ఈ ప్రచారం నిజం కాదు అని తేల్చి చెప్పారు.. నిజంగా తాను ఏదైనా శుభవార్త చెప్పాలనకుంటే నిరభ్యంతరగా సోషల్ మీడియా వేదికగా లేదా మీడియా ముఖంగా ఆ విషయం చెబుతానని, తనపెళ్లి విషయంలో ఈ పుకార్లు ఎందు కు పుట్టు కొస్తున్నాయో తెలియటం లేదని అన్నారు.

## చక్కటి కుటుంబ కథా చిత్రం ‘కృష్ణగాడు అంటే ఒక రేంజ్’

దిష్వి తిమ్మరాజు, విస్మయశ్రీ హీరోహీరోయిన్లుగా రూపొందిన చిత్రంకృష్ణగాడు అంటే ఒక రేంజ్ శ్రీతేజ్ ప్రొడక్షన్స్ ప్రై.లి. బ్యానర్‌పై పెట్లా కృష్ణమూర్తి, పెట్లా వెంకట సుబ్బమ్మ, పిఎస్‌కె శ్రీలత పెట్లా రఘురామ్ మూర్తి సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించారు..రాజేష్ దొండపాటి తెరకెక్కించిన ఈచిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తిచేసుకుని యుబైఎ సర్టిఫికెట్ పొందింది.. ఆగస్టు 4న ఈ లవ్ అండ్ ఫ్యామిలీఎంటర్‌టైనర్‌ను గ్రాండ్ లెవల్‌లో రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, టిఎఫ్‌సిసి



సెక్రటరీ కె.ఎల్.దామోదర్ ప్రసాద్, బెక్కం వేణుగోపాల్, రైటర్ ప్రసన్నకుమార్ వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈచిత్రంకు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. చక్కటి కుటుంబ కథా చిత్రంగా సినిమాను విజయవంతంగా పూర్తిచేసిన టీంకు శుభాకాంక్షలు అని అన్నారు.. టిఎఫ్‌సిసి సెక్రటరీ నిర్మాత కెఎల్ దామోదర్‌ప్రసాద్ మాట్లాడుతూ, కంటెంట్‌ఉంటే సినిమాలు ఆడుతాయని, కంటెంట్‌ను మాత్రమే కాకుండా కాస్ట్ ఫెయిల్యూర్ కాకుండాచూసుకోవాలని అన్నారు. అవి రెండూ ఉంటే సినిమా బ్లాక్‌బస్టర్ అవుతుందన్నారు.. కార్యక్రమంలో బెక్కం వేణుగోపాల్, నిర్మాత పెట్లా రఘురామ్ మూర్తి, దర్శకుడు రాజేష్ దొండపాటి, రిష్మి తిమ్మరాజు, విస్మయశ్రీ, లిరిక్ రైటర్ వరికుప్పల యాదగిరి, రైటర్ ప్రసన్న కుమార్ తదితరులు మాట్లాడారు.

## ‘తిరగబడరసామీ’ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్

యంగ్ అండ్ ప్రామిసంగ్ హీరో రాజ్‌తరుణ్ హీరోగా సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ ఎ.ఎస్.రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్నచిత్రం తిరగబడరసామీ... సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. మాల్వీ మల్హోత్రా చోప్రా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ప్రస్తుతం ఈచిత్రం షూటింగ్ రామానాయుడు స్టూడియోలో జరుగుతోంది.. హీరో,హీరోయిన్, రాజారవీంద్రపై కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు.. ఈసంద



ర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. హీరో రాజ్‌తరుణ్ మాట్లాడుతూ, ఈచిత్రంమంచి కమర్షియల్ ఎంటర్‌టైనర్ అన్నారు. రవికుమార్ చౌదరిగారి గత సినిమాల్లోనే యాక్షన్ కామెడీ రొమాన్స్ ఎక్కడా తగ్గకుండా ఉంటాయన్నారు.. ఇవాళ రేపటితో షూటింగ్ పూర్తవుతుందని, పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు కూడ చివరి దశలో ఉన్నాయన్నారు. అతి త్వరలో సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోందన్నారు.. ఈ నెలాఖరు లేదా వచ్చే నెలలో ఈసినిమాను ప్రేక్షకులముందుకు తీసుకొస్తున్నామని అన్నారు. సినిమాను కచ్చితంగా ఎంజాయ్ చేస్తారన్నారు. కార్యక్రమంలో దర్శకుడు ఎఎస్ రవికుమార్, నిర్మాత మల్కాపురం శివకుమార్, మాల్వీమల్హోత్రా మాట్లాడారు.



## ‘జైలర్’ట్రైలర్‌ను రిలీజ్ చేసిన నాగచైతన్య

సూపర్‌స్టార్ రజనీకాంత్, దర్శకుడు నెల్సన్ తొలిసారి కలిసి చేస్తున్న క్రేజీ ప్రాజెక్టు జైలర్.. కోసంప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.. యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందు తున్నఈచిత్రంలో రజనీకాంత్ టైటిల్ రోల్‌లో కన్పించనున్నారు. ఈచిత్రాన్ని సన్ పిక్చర్స్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన ఈసినిమా ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. కావాలయ్యా, హుకుం పాటలు చార్ట్‌బస్టర్స్‌గా నిలిచాయి.. ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న జైలర్ థియేట్రికల్ ట్రైలర్‌న యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య లాంచ్ చేశారు.. రజనీ కాంత్ పవర్‌ఫుల్ ప్రెజెన్స్, పెర్ఫామెన్స్,స్వాగ్ అద్భుతంగాఉంది.. రజనీ తనదైన మార్క్‌తో కట్టి పడేశారు. ఆసక్తికరమైన కథాంశంతో ఆకట్టుకునే విజువల్స్‌తో ప్రేక్షకులకు సీట్ ఎడ్జ్ థ్రిల్‌ను అందిస్తూ మెస్మరైజ్ చేసి క్యూరియాసిటీని పెంచింది ట్రైలర్. ఈచిత్రం ఆగస్టు 10న విడుదల కానుంది... ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రై.లి. ఈసినిమా తెలుగు వెర్షన్‌ను విడుదలచేస్తోంది.




## ‘భోళాశంకర్’ ఫుల్ ప్యాకేజ్ మాస్ ఎంటర్‌టైనర్

మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ మెగా మాస్‌యాక్షన్ ఎంటర్‌టైనర్ భోళాశంకర్.. స్టైలిష్‌మేకర్ మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తునన ఈచిత్రంలో తమన్నా భాటియా కథానాయికగా నటిస్తోంది.. చిరంజీవి సోదరిగా కీర్తిసురేష్ నటిస్తున్నారు.. రామబ్రహ్మం సుంకర ఈ భారీ బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తున్నారు.. ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు ట్రెమెండస్ రెస్పాన్స్ వస్తోంది. ఇటీవలే విడుదలైన ట్రైలర్ టాప్ ట్రెండింగ్‌లో ఉంది.. భోళాశంకర్ ఆగస్టు 11న విడుదల కానున్న



నేపథ్యంలోచిత్రానికి సినిమాటోగ్రఫీ అందించిన డడ్లీ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే ..దర్శకుడు మోహర్ రమేష్, నేను పదేళ్లుగా మంచి స్నేహితులం.. లాక్‌డౌన్ పిరియడ్‌లోఓ రోజు కాల్‌చేసి కలిసి ఒక ప్రాజెక్టు చేస్తున్నామని అన్నారు.. హీరో ఎవరని అడిగాను.. గెస్‌చేయమని చెప్పారు.. మెగాస్టార్ చిరంజీవిగారు అని ఆయనే రివీల్ చేశారు. నాకు చాలా షాక్ సర్‌ప్రైజింగ్ అన్పించింది.. వెంటనే ముంబై నుంచి వచ్చి మిగతా వాటి గురించి చర్చించాం.. అలా ఈ జర్నీ మొదలైంది.. చిరంజీవిగారి గురించి ఒక్క మాటలోచెప్పాలంటే ఆయన ఎన్‌సైక్లోపీడియా.. పర్ఫెక్షనిస్ట్ ..ఆల్ ఇన్‌వన్ ప్యాకేజ్ ఆయన పంక్చువాలిటీని ఎవరూ మ్యాచ్ చేయలేరు.. ఏడు గంటల షాట్ అని చెబితే మేకప్‌తో సరిగ్గా ఏడుగంటలకు కెమెరా ముందు ఉంటారు.. క్యారవాన్‌లో కూడ వెళ్లరు. నేరుగా సెట్స్‌లోకి వస్తారు. ఇది మెగాస్టార్ స్టైల్‌లోఉంటుంది. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ వండర్‌ఫుల్ ప్రొడ్యూసర్స్ సినిమాకు కావాల్సిన ప్రతిది ఎక్కడా రాజీపడకుండా సమకూర్చారు. చాలాగ్రాండ్‌గా నిర్మించారు.. కలకత్తా ,స్విట్జర్లాండ్‌లో కూడ చిత్రీకరణ జరిపాం. యాక్షన్ సాంగ్స్ అద్భుతంగా ఉంటాయన్నారు. ఇది ఫుల్ ప్యాకేజ్ ఆఫ్ మాస్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుంది.. మెగాస్టార్ చిరంజీవి, తమన్నా, కీర్తిసురేష్ లాంటి స్టార్స్‌తో వర్క్‌చేయటం చాలా ంతోషంగా ఉందన్నారు.. మెగాస్టార్ నుంచి ప్రతిరోజు ఏదో ఒక కొత్త విషయం నేర్చుకున్నానని, ఆయనది గొప్ప ప్రయాణం అన్నారు.. ఆ ప్రయాణంలో ఎన్నో విషయాలు పంచుకున్నారని అన్నారు.

## ప్రతిక్యారెక్టర్ యూనిక్‌గా ఉంటుంది: జేడీ చక్రవర్తి



జేడీ చక్రవర్తి, ఈషా రెబ్బా, నంబీషన్ రమ్య, కమల్ కామరాజ్ తదితరులు ముఖ్యపాత్రలో నటించిన ‘దయా’ వెబ్‌సిరీస్ ఈనెల 4న డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది.. శ్రీకాంత్ మొహతా, మహేంద్ర సోని నిర్మిస్నుత్న ఈ వెబ్‌సిరీస్‌ను దర్శకుడు పవన్ సాదినేని తెరకెక్కించారు.. ఈ వెబ్‌సిరీస్‌లో నటించిన జేడీ చక్రవర్తి మీడియాతో మాట్లాడారు. కంటెంట్ ఈజ్ ప్రిన్స్, డైరెక్టర్ ఈజ్ కింగ్ అనే నమ్మేవాడిని నేను. దయా అనే కథను దర్శకుడు చెప్పిన విధానం ఆకట్టుకుంది.. అందుకే ఈ వెబ్ సిరీస్‌లో నటించేందుకు అంగీకరించాను.. కథ మనకున్న స్థలం లాటిదైతే, అందులో అందమైన ఇల్లు కట్టడం డైరెక్షన్ లాంటిది.. సినిమా అనే సౌధాన్ని అందంగా దర్శకుడి ప్రతిభ మీద ఆధారపడి ఉంటుంది.. ఇందులో ప్రతి క్యారెక్టర్ యూనిక్‌గా ఉంటుంది.. నటీనటులకు గుర్తింపు తెచ్చే పాత్రలు ఇందు లో ఉంటాయి.. నా మొదటి సినిమా శివతోనే నేను జేడీ అయిపోయా.. అలాగే బాహుబలిలోసత్యరాజ్‌ను కట్టప్పగానే గుర్తుంచుకుంటాం.. ఇలా స్ట్రాంగ్ క్యారెక్టర్స్ ఉన్న వెబ్‌సిరీస్ దయా లొకేషన్స్ క్యారె క్టర్స్, స్క్రిప్ట్ అన్నీబాగా కుదిరిన సిరీస్ ఇది.. ఇందులో నేను వ్యాన్‌డ్రైవర్ ను.. చేపలను ఒక ఊరి నుంచి మరోఊరికి తీసుకెళ్లటం నా పని.. దయా వరల్డ్‌ను ప్రారంభం నుంచి 10,12 నిముషాల పాటు ఎస్టాబ్లిష్ చేస్తూ వచ్చాడు..ఆ ఫ్రీజర్, వ్యాన్‌డ్రైవర్‌కు ఒకరోజు అమ్మాయి శవం కన్పిస్తుంది.. పోలీసులకు చెపే ్పంత ధైర్యం అతనిలో ఉండదు.. ఈభయంలో ఉండగానే ఇంకో శవం దొరుకుతుది.. సాదాసీదాగా జీవితం గడిపే ఆ డ్రైవర్ జీవితాన్ని ఈఘటనలు ములుపు తిప్పుతాయి.. ఆ ఎమోషన్స్‌అన్నీ దయాలోచూస్తారు. బాలీవుడ్ నాకు పొరుగిల్లు లాంటిది. అందుకే కొంతకాలం అటువైపు వెళ్లి వచ్చా.. అయితే నా బలం తెలుగు చిత్ర పరిశ్రమ. అందుకే మళ్లీ ఇక్కడ ప్రాజెక్టులు చేస్తున్నా.. ఇండస్ట్రీలో డిమాండ్ అండ్ సప్లై గురించి మీకు తెలుసు. నా కోసం విపరీతంగా ఆఫర్స్‌వస్తున్నాయి.. నేను చేయటం లేదని చెప్పటం అబద్ధమే అవుతుంది.. కానీ కొన్ని క్యారెక్టర్స్ నాకు నచ్చక వదిలేస్తున్నవీ ఉన్నాయి..

## ఐశ్వర్యరాజేష్ ‘డియర్’ షూటింగ్ కంప్లీట్

జివి ప్రకాష్ కుమార్, ఐశ్వర్య రాజేష్, ప్రధాన పాత్రల్లో ఆనంద్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్న ‘డియర్’ చిత్రం షూటింగ్ పూర్తిచేసుకుంది... పోస్ట్‌ప్రొడక్షన్ పనులు శరవేగంగా పూర్తవుతున్నాయి..డియర్ ప్రాజెక్టుకి సంబంధించిన అనౌన్స్‌మెంట్ వచ్చినప్పటి నుంచి అంచనాలు పెరిగాయి.. దానికి కారణం మ్యూజికల్ కింగ్ జివి ప్రకాష్ కుమార్, అద్భుతమైన నటి ఐశ్వర్య రాజేష్ తొలిసారి కలిసి నటించటం.. నట్ మెగ్ ప్రొడక్షన్స్ పతాకంపై వరుణ్ తిరిపురేణి, అభిషేక్ రామ్‌శెట్టి, పృధ్వీరాజ్



నిర్మిస్తున్న ఈచిత్రానికి విమర్శకుల ప్రశంసలు అందుకున్న సేతమ్ అయిరమ్ పోన్ ఫేం అనంద్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు.. అద్భుతమైన స్క్రిప్టును రూపొందించటంలలో ఆనంద్ రవి చంద్రన్ దర్శకత్వ ప్రావీణ్యం, మంచి ఎగ్జిక్యూషన్ పంట్ల నిర్మాతలు సంతోషంగా ఉన్నారు.. ప్రీపొడక్షన్ దశలోనే అనుకున్న ప్రకారం కేవలం 35రోజుల్లోనే సినిమా షూటింగ్ పూర్తయింది. డియర్ చిత్రాన్ని చెన్నై, ఇడుక్కి, కూనూర్ తదితర ప్రాంతాల్లో చిత్రీకరించారు.. ఈచిత్రం ఆడియో ట్రైలర్, ప్రపంచ వ్యాప్తంగా థియేట్రికల్ విడుదలైన త్వరలోనే అఫీషియల్‌గా అనౌన్స్‌మెంట్ చేస్తారు. ఈచిత్రంలో జివి ప్రకాష్‌కుమార్, ఐశ్వర్యరాజేష్‌తోపాటు కాళి వెంకట్, ఇళవరసు, రోహిణి తదితరులు నటిస్తున్నారు.

## ఎక్స్‌ట్రా ఆర్డినరీ మేన్...

నితిన్ హీరోగా వక్కంతం వంశీ డైరెక్షన్, హరీస్ జైరాజ్ సంగీత సారథ్యంలో రూపొందుతున్న ఎంటర్‌టైనర్ ఎక్స్‌ట్రా ఆర్డినరీ మేన్..డేంజర్ పిల్ల లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు.. అరె బ్లాక్ అండ వైట్ సీతాకోక చిలుకనా... చీకట్లో తిరగని తళుకున ఒక ముళ్లు కూడ లేనే లేని రోజా పువ్వా.. అవి మనసుకి నచ్చిన అమ్మాయి గురించి రెచ్చిపోయి పాట పాడేస్తున్నారు.. మన హీరో నితిన్, ఇంతకీ అంతలా ఆయన మనసుని దోచుకున్న అమ్మాయి ఎవరో తెలుసా... శ్రీలీల ఓ వైపు ప్రేయసి అందాన్ని పొగుడుతూనే డేంజర్ పిల్ల అని కూడ స్వీటుగా తిడుతున్నాడు మరి.. అసలు వీరిమధ్య అసలు వ్యవహారం తెలుసుకోవాలంటే ఎక్స్‌ట్రా ఆర్డినరీ మేన్ సినిమా చూడాల్సిందే అంటున్నారు. డైరెక్టర్ వక్కంతం వంశీ,నిర్మాతలు సుధాకర్‌రెడ్కిడ, నికితారెడ్డి. టాలెంటెడ్ యాక్టర్



నితిన్, బ్యూటీ డాల్ శ్రీలీల హీరోహీరోయిన్లుగా రూపొందుతున్న అవుట్‌అండ అవుట్ ఎంటర్‌టైనర్ ఎక్స్‌ట్రా ఆర్డినరీ మేన్.. రైటర్ డైరెక్టర్ వక్కంతం వంశీ ఈసినిమాను తెరకెక్కిస్తున్నారు. సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. ఇప్పటికే 60శాతానికి పైగాచిత్రీకరణ పూర్తయ్యింది.. బుధవారం ఈసినిమా నుంచిడేంజర్ పిల్ల అనే లిరికల్ సాంగ్‌ను యూనిట్ విడుదల చేసింది. నితిన్ ఇప్పటి వరకు చేయనటువంటి పాత్రలో ఆకట్టుకోబోతున్నారని కచ్చితంగాఆయన అభిమానులనే కాదు.. ప్రేక్షకులను కూడ నితిన్ తన బ్రిలియంట్ పెర్ఫామెన్స్‌తో మెప్పించనున్నారు.. క్యారెక్టర్ బేస్డ స్క్రిప్టుతో కిక్ తర్వాత ఆ రేంజ్ జోన్‌లోతెరకెక్కుతోంది.. ఆడియెన్స్‌కి రోలర్ కోస్టర్‌లాంటి ఎక్స్‌పీరియన్స్‌నిస్తూ నవ్విస్తూనే. సర్‌ప్రైజ్‌లతో సినిమా మెప్పించనుంది.. అని డైరెక్టర్ వక్క ంతం వంశీ అన్నారు. శ్రేష్ఠ మూవీస్, ఆదిత్య మూవీస్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్స్, రుచిర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై సుధాకర్‌రెడ్డి, నికితారెడ్డి ఈ మూవీని నిర్మిస్తున్నారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతం



ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా..

తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం.. సకల పోషకాల మిళిత మైన ఈ పాలు పసిపిల్లల్ని బాలారిష్టాల నుంచి రక్షించడంలో తోడ్పడతాయి. అయితే కొంతమంది తల్లులు ఉద్యోగం, ఇతర కారణాల రీత్యా చంటి పిల్లలకు పాలివ్వడం కొన్ని నెలల్లోనే ఆపేసి డబ్బా పాలను ఆశ్రయి స్తుంటారు. ఇది ఆరోగ్యపరంగా అటు బిడ్డకు, ఇటు తల్లికి మంచిది కాదు. అందుకే బిడ్డకు తల్లిపాల ఆవశ్యకత గురించి మహిళల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఏటా ఆగస్టు మొదటి వారంలో తల్లిపాల వారోత్సవాలు జరుగుతాయి. ఈ క్రమంలో తల్లిపాల వల్ల పిల్లలకు, పాలివ్వడం వల్ల తల్లికి కలిగే కొన్ని ముఖ్యమైన ప్రయోజనాల గురించి తెలుసుకుందాం..

**బిడ్డకు కలిగే ప్రయోజనాలివే..** ఎంతో తాజాగా... ఏ వయసు వారైనా సరే.. ఆహార పదార్థాలు ఎంత తాజాగా తీసుకుంటే అంత ఆరోగ్యంగా ఉంటారు. ఇది పసిపిల్లలకూ వర్తిస్తుంది. తల్లిపాలు బిడ్డకు ఎప్పటికప్పుడు తాజాగా, వారికి కావాల్సిన ఉష్ణోగ్రత వద్ద లభిస్తాయి. అంతేకాదు. వాటిలో ఎలాంటి హానికరమైన సూక్ష్మక్రిములు ఉండవు. కాబట్టి తల్లిపాలు తాగడం వల్ల పిల్లలు సురక్షితంగా, ఆరోగ్యంగా ఎదుగుతారు.

**జీర్ణవ్యవస్థ పదిలం ....** బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత నాలుగైదు రోజుల వరకూ తల్లి వక్షోజాల్లో ఉత్పత్తయ్యే పాలను ముర్రు పాలు అంటారు. ఇవి పాపాయికి ఎలాంటి అలర్జీ, ఇన్ఫెక్షన్లు సోకకుండా కాపాడతాయి. అలాగే ఈ పాలు బిడ్డ జీర్ణవ్యవస్థకు ఎలాంటి హాని కలగకుండా రక్షిస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. కాబట్టి పాపాయికి ఈ పాలు పట్టించడం వారి ఆరోగ్యానికి, ఎదుగుదలకు చాలా అవసరం.

**అపార తెలివితేటలు...** తల్లిపాలు తాగి పెరిగిన పిల్లల మెదడు చురుగ్గాపనిచేస్తుందని అలాంటి వారు చదువులో బాగా రాణిస్తారని పలు పరిశోధనల్లో వెల్లడైంది. కాబట్టి పిల్లలు బాగా చదవాలన్నా భవిష్యత్తులో అభివృద్ధి సాధించాలన్నా పుట్టిన పాపాయికి కొన్ని నెలల తల్లిపాలను అందించడం తప్పనిసరి.

**పోషకాల ఖజానా....** తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం. ఈ పాలలో విటమిన్లు, ఖనిజాలు, ప్రొటీన్లు, కార్బొహైడేట్లు.. వంటి ఎన్నో పోషకాలతో పాలు పాపాయి శరీరానికి అవసరమైన కొవ్వులు కూడా పుష్కలంగా లభిస్తాయి. ఇవన్నీ బిడ్డ ఆరోగ్యంగా ఎదగడానికి తోడ్పడతాయి. అలాగే తల్లిపాలు సులభంగా జీర్ణమవడంతో పిల్లలకు మలబద్ధకం, జీర్ణసంబంధిత సమస్యలు ఎదురుకాకుండా జాగ్రత్త పడచ్చు.



**వయసుకు తగ్గ బరువు...** ఎదిగే బిడ్డ వయసుకు తగ్గ బరువు ఉండేలా చూడ డంలోనూ తల్లిపాలు కీలకపాత్ర పోషిస్తాయి. కేవలం ఇప్పుడే కాదు. పెద్దయ్యాక కూడా అధిక బరువు స్థూలకాయం.. వంటి సమస్యల బారిన పడకుండా కూడా కాపాడతాయి.

**ఆర్నెళ్ల తర్వాత కూడా...** బిడ్డకు ఆరు నెలల వయసొచ్చే వరకు తల్లిపాలే సంపూర్ణ ఆహారం. ఆరు నెలలు దాటిన తర్వాత చాలామందిపిల్లలకు ఘనాహారం ఇస్తుంటారు. ఈ క్రమంలో తల్లిపాలు ఇవ్వడం ఆపేస్తుంటారు. ఫలితంగా పిల్లలకు అన్ని రకాల పోషకాలు అందకుండా పోయే అవకాశం ఉంది. కాబట్టి ఆరు నెలలు దాటిన తర్వాత కూడా పిల్లలకు ఘనాహారంతోపాటు మధ్యమధ్యలో తల్లిపాలు కూడా ఇవ్వడం మంచిది కనీసం సంవత్సరం వరకైనా వీటిని కొనసాగించడం తల్లీబిడ్డలిద్దరికీ శ్రేయస్కరం.

**దృఢమయ్యే అనుబంధం..** తల్లి బిడ్డకు పాలివ్వడం వల్ల తల్లీబిడ్డలిద్దరి మధ్య ఉండే బంధం మరింత దృఢమవుతుందని చెబుతున్నారు. నిపుణులు. పిల్లలు తల్లిపాలు తాగుతున్న క్రమంలో తల్లిప్రేమ, ఆప్యాయతను చవిచూస్తారు. అలాగే తల్లిఒడిని మించిన సురక్షితమైన ప్రదేశం మరెక్కడా లేదనే భావన వారిలో కలుగుతుంది. ఈ భావాలన్నీ పిల్లలకు తల్లిపై, తల్లికి పిల్లలపై ఉండే ప్రేమను మరింతగా పెంచి వారిద్దరి మధ్య బంధాన్ని పటిష్ఠం చేస్తాయి.

**ప్రయోజానాలు మరెన్నో...** తల్లిపాలు తాగడం వల్ల క్యాన్సర్లు, గుండె సంబంధిత సమస్యల ముప్పు చాలావరకు తగ్గుతుందనేది నిపుణుల అభిప్రాయం. . తల్లిపాలు పిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంచడంలోకీలక పాత్ర పోషిస్తాయి. తల్లిపాలు తాగి పెరిగిన పిల్లల శరీరంపై అన్ని రకాల వ్యాక్సిన్లు బాగా జీవిచేస్తాయని కొద్ది పరిశోధనల్లో వెల్లడైంది. తల్లిపాలు తాగిన పిల్లలకు పెరిగి పెద్దయ్యాక మధుమేహం బారిన పడే ముప్పు తక్కువేనంటున్నారు కొన్ని అధ్యయనాలు.

**తల్లికీ ఎంతో మంచిది....** తల్లిపాలు తాగడం వల్ల పాపాయికే కాదు. పాలిచ్చే తల్లికీ ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి అమేటంటే...

- బిడ్డ రొమ్ము పుట్టినప్పుడు తల్లి మెదడు నుంచి సంకేతాలు వెలువడి. ఆక్సిటోసిస్ హార్మోన్ విడుదలవుతుంది ఆది పాలు పడడానికి కాకుండా గర్భాశయం త్వరగా సంకోచించడానికి దోహదం చేస్తుంది. దీంతో కాన్పు తర్వాత రక్తస్రావమూ తగ్గుతుంది ఎందుకంటే మాతృ మరణాల్లో చాలావరకు రక్తస్రావం అగకపోవడమే ప్రధాన కారణం.
- కాన్పు తర్వాత ఎదురయ్యే ఒత్తిడి, ఆందోళన కుంగుబాటు.. వంటివి బిడ్డకు పాల్విడం వల్ల తగ్గుముఖం పడతాయి.
- బిడ్డకు పాలివ్వడం వల్ల ప్రెగెన్సీలో పెరిగిన బరువును సైతం సులభంగా తగ్గచ్చు. అదెలాగంటే పాపాయికి పాలు పట్టే క్రమంలో తల్లి శరీరంలోని క్యాలరీలు ఎక్కువగా ఖర్చవుతాయి. తద్వారా తల్లులు ఈజీగా బరువు తగ్గేయచ్చు.
- పాలు పట్టడం వల్ల తల్లి మధుమేహం, అధిక రక్తపోటు బారిన పడే అవకాశం చాలావరకు తగ్గుతుంది.
- పాలివ్వడం వల్ల నిద్ర కూడా హాయిగా పడుతుంది. చక్కటి మానసిక ఆరోగ్యానికీ, భావోద్వేగాల నియంత్రణకూ ఈ ప్రక్రియ తోడ్పడుతుంది.
- బుజ్జాయికి పాలు పడుతున్నప్పుడు నెలసరి కాస్త ఆలస్యంగా వస్తుంది. తద్వారా ఆ వెంటనే గర్భం ధరించే అవకాశమూ చాలావరకు తగ్గుతుంది.
- బిడ్డకు పాలిచ్చే మహిళలకు రొమ్ము క్యాన్సర్/ గర్భాశయ కేన్సర్ ముప్పు తక్కువని, గుండె జబ్బులు, ఎముకలు గుల్లబారే అవకాశం కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ❑



# మిస్ టీన్ విజేతగా యశస్విని

ఎలమంచిలి మండలం కట్టుపాలెం గ్రామానికి చెందిన పండూరి యశస్విని మిస్ టీఎన్ ఆంధ్రప్రదేశ్ టైటిల్ సాధించింది.

స్టార్ ఆంధ్రప్రదేశ్ 2023 ఫ్యాషన్ షో గ్రాండ్ ఫినాలేకు రెండు విభాగాల్లో రాష్ట్రవ్యాప్తంగా 68 మంది మహిళలు, చిన్నారులు హాజరయ్యారు. వీరిలో ఫైనల్‌కు చేరిన వారి మధ్య ఉత్సాహభరితంగా సాగిన పోటీలో స్టార్ ఆంధ్రప్రదేశ్ విభాగంలో యశస్విని విజేతగా నిలిచింది. ముఖ్య అతిథులుగా బిగ్‌బాస్ ఫేమ్ అనిల్ రాథోడ్, న్యాయ నిర్ణేతగా మిస్టర్ ఒలింసియా అరుణ్‌పాల్, మిస్ ఇండియా 2022 సంతోషిని హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. స్టార్ ఆంధ్రప్రదేశ్ సీజన్ పోటీల్లో 5వేల మంది అడిషన్స్‌లో పాల్గొన్నారు. వీరిలో 68 మంది మాత్రమే ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. తన కుమార్తె విజయంపై యశస్విని తండ్రి పండూరి గోవిందరావు హర్షం వ్యక్తం చేశారు. ❑

# అందమైన నల్లపూసలకీ బిళ్లల కళ

పక్కబిళ్లతో వచ్చిన మంగళసూత్రాల చెయిన్లపై మన ఆడాళ్లు ఎంతలా మనసు పారేసుకున్నారో కదా! హిట్టయిన ఈ ట్రెండ్‌తో మరోసారి మగువల మనసు దోచుకోవాలనుకున్నారు తయారీదారులు. అందుకే నల్లపూసలతో జత చేసేశారిలా.. ఈ జోడి మీకెలా తోచింది మరి.















# సౌందర్యానికి చిట్కాలు

అందంగా కనిపించాలని.. దొరికిన సౌందర్య ఉత్పత్తులన్నీ వాడటం వల్ల వాటిలోని రసాయనాలు హాని చేసే ప్రమాదం ఉంది. బదులుగా ఇంటి చిట్కాలను పాటిస్తే అందమూ ఆరోగ్యమూ మీ సొంతమవుతాయి.

- పాల మీగడలో రెండు చుక్కల నిమ్మ రసం కలిపి స్నానానికి వెళ్లే ముందు రాసుకోవాలి. కాసేపయ్యాక కాస్త పెసర పిండిలో గులాబీ నీళ్ల కలిపి ఒంటికి పట్టించి నలుగు పెట్టుకుని స్నానం చేస్తే.. మచ్చలు, మొటిమలు వంటివి తగ్గి ముఖం కాంతులీనుతుంది.
- కీరదోస, నిమ్మరసాన్ని సమపాళ్లలో తీసుకుని చిటికెడు పసుపు కలపాలి. ఈ మిశ్రమాన్ని ఉదయాన్నే ముఖానికి రాసుకుని పదిహేను నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసు కోవాలి. ఇలా రోజూ చేస్తుంటే క్రమంగా చర్మఛాయ మెరుగుపడు తుంది.
- రెండు చెంచాల నిమ్మరసంలో చెంచా తీనె, గుడ్డులోని తెల్లసొన వేసి బాగా గిలకొట్టాలి. దీన్ని ముఖం, మెడ, చేతులకు రాసుకుంటే.. నలుపు తగ్గు తుంది. చర్మం బిగుతుగా మారుతుంది.
- చుండ్రు ఇబ్బంది పెడుతున్నప్పుడు నిమ్మరసంలో రెండు చుక్కల ఆలివ్ నూనె కలిపి తలకు పట్టించి మర్దన చేయాలి. ఆపై ఆవిరి పట్టి గాఢత తక్కుగా ఉండే షాంపూతో తలస్నాం చేస్తే సరి. వెంట్రుకలు నిగనిగలాడతాయి. సమస్య దూరమవుతుంది. ❑



## చెలి చిట్కా

పావుకప్పు గులాబీ నీళ్లలో చెంచా బేకింగ్ సోడా కలిపి అందులో ముంచిన దూదితో హ్యాండ్‌బ్యాగ్ లోపల తుడవండి. క్రిములు దూరమవుతాయి. మంచి సువాసనా వస్తుంది. ❑

# కోకోనట్ ఖీర్



కావలసినవి : చిక్కటి పాలు-2 కప్పులు (కాచి, చల్లార్చుకోవాలి) కొబ్బరి బొండాం మీగడ-అరక కప్పు( ఇందులో కాచి చల్లార్చిన పాలలొంచి పావు కప్పు పాలు కలిపి, మిక్సీ పట్టుకోవాలి) కొబ్బరు కోరు - 1 కప్పు, నెయ్యి-2 టేబుల్ స్పూన్లు, పంచదార - పావు కప్పు. ఏలకులపొడి- పావు కప్పు, ఏలకులపొడి - టీ స్పూన్, ఫుడ్‌కలర్ -కొద్దిగా (అభిరుచిని బట్టి), జీడిపప్పు ముక్కలు, పిస్తా ముక్కలు, కిస్మిస్-గార్నిష్‌కి సరిపడా (అభిరుచిని బట్టి, నచ్చినవి మరిన్ని కలుపుకోవచ్చు. అయితే అన్నిటినీ నేతిలో దోరగా వేయించుకోవాలి)

**తయారీ విధానం :** ముందుగా నేతిలో కొబ్బరి కోరు వేసుకుని గరిటెతో దోరగా వేయించుకుని.. అందులో పంచదార వేసుకుని తిప్పుతూ ఉండాలి. పంచదార పూర్తిగా కరిగిన అనంతరం పాలు, కొబ్బరి మీగడ మిశ్రమం వేసుకుని దగ్గరపడేవరకూ తిప్పుతూ ఉండాలి. అభిరుచిని బట్టి ఫుడ్ కలర్ వేసుకుని, ఒకసారి కలిపి, చివరిగా ఏలకుల పొడి నేతిలో వేయించి పెట్టుకున్న డ్రైఫ్రూట్స్ ముక్కలు వేసుకుని బాగా కలిపి స్టవ్ ఆఫ్ చేసుకుని వేడి వేడిగా ఉన్నప్పుడే నచ్చిన విధంగా సర్వ్ చేసుకోవచ్చు. ❑

# కౌన్సెలింగ్ చేయించడం మంచిది

వ్యథ



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

ప్రశ్న: మా అమ్మాయి విచిత్రంగా ప్రవర్తిస్తోంది. పదవ తరగతిలో జిల్లాలో మొదటి ర్యాంకు సాధించింది. అయితే ఇప్పుడు యే కాలేజీ నచ్చలేదని మొండికి వేస్తున్నది. మా మండల కేంద్రంలో ఉన్న ఒక ప్రైవేటు జూనియర్ కాలేజీలో అయితేనే చదువుతానని పట్టుపడుతున్నది. ఇక్కడే చదివి ఐఐటిలో సీటు తెచ్చుకుంటానని చెపుతున్నది. బలవంతంగా బయట చదివించే ప్రయత్నం చేస్తే ఆత్మహత్య చేసుకుంటానని బెదరిస్తోంది. మా అమ్మాయి ఆరునుంచి పదవతరగతి వరకు ప్రభుత్వం నిర్వహించే ఆదర్శ పాఠశాలలో చదివింది పదవతరగతిలో జిల్లాలో మొదటి స్థానం తెచ్చుకున్నది. దీనితో జిల్లా కలెక్టరు కూడ ప్రభుత్వం తరపున 50 వేలు బహుమతిగా ఇచ్చారు. ఇంకా చాల సంస్థలు సన్మానం చేశారు. దీంతో రాష్ట్ర స్థాయిలో పేరున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించాము. అయితే వారం రోజులు కూడ అక్కడ ఉండలేక తిరిగి వచ్చేసింది. పోనీలే అనుకుని మాకు దగ్గరలోని పట్టణంలోఉన్న పేరున్న విద్యాసంస్థలో చేర్పించాము. అక్కడి నుంచి రెండో రోజే వచ్చేసింది. ఎంత బ్రతిమిలాడినా అక్కడ చదవనని మొండికేసింది. కారణం అడిగితే ఆ కాలేజీలో లెక్చరరు సరిగా పాఠాలు చెప్పరని చెప్పింది. అలాగే హాస్టల్లో ఉన్న విద్యార్థునులు ఎవరి లోకంలో వారు ఉన్నారని, తాను వారితో కలిసి ఉండలేనని చెప్పింది. తరువాత మరొక ప్రైవేటు జూనియర్ కళాశాలలో చేర్పిస్తే మూడు రోజులకే ఇంటికి వచ్చేసింది. ఇంటి నుంచి రోజు వెళ్ళ రావడానికి వేలుగా ఉన్న మా మండల కేంద్రంలోని జూనియర్ కాలేజీలో చదువుతానని అంటోంది. అక్కడ సరైన వసతులు లేవు. మంచి లెక్చరర్లు కూడ లేరంటే తాను స్వయంగా చదువుకుని ఐఐటిలో సీటు సంపాదించు కుంటానని చెపుతున్నది. లెక్చరర్లు చెప్పి చదివిస్తేనే ర్యాంకులు రావడం కష్టం కదా? అలాంటిది స్వంతంగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవడం కష్టం కదా అంటే వితండవాదం చేస్తున్నది. తాను ఏకలవ్యునిలాగా చదివి ర్యాంకులు సాధిస్తానంటున్నది. ఎవరు ఎన్ని చెప్పినా వినడం లేదు. ఈ నెల రోజుల్లో రెండు కిలోల బరువు తగ్గింది ఇప్పుడు ఆమె బరువు 37 కిలోలు ఉంది. రుతుక్రమంలో సమస్యలు ఉన్నాయి. అనవసరంగా భయపడుతున్నది. ఏదో గ్రహదోషం ఉంటుందని భావించి శాంతి చేయించాము అయినా ఆమెలో మార్పు రాలేదు. ఈ దశలో మాకు తెలిసిన ఒక లెక్చరరు సైకాలజిస్టుకు చూపమన్నారు. ఆ మాటవిని తనకు మానసిక సమస్యలు ఏవీ లేవని, అలా లోపంఉంటే జిల్లాలో మొదటిస్థానం ఎలా వస్తుందని అంటున్నది. ఆమె అభిప్రాయం నిజమే కదా అనిపిస్తున్నది. మానసిక సమస్యలు ఉన్నవారు చదువులో వెనుక బడతారని విన్నాను. ప్రథమ శ్రేణి విద్యార్థిలో కూడ మానసిక సమస్యలు ఉంటాయి అంటే నమ్మలేకపోతున్నాము. ఈ పరిస్థితులలో ఏమి చేస్తే మంచిదో సరైన సలహా ఇవ్వండి . **- ఒక సోదరి, ఎపి**



**జవాబు :** అమ్మా! మీ సమస్య అర్థమయ్యింది. మీ అమ్మాయి అనవసరమైన భయం, ఆందోళనకు గురవుతున్నదని భావించక తప్పదు. ఆమె ఎక్కడా ఉండలేక పోతున్నది. బరువు తగ్గింది. రుతుక్రమంలో తేడాలు ఉన్నాయి. ఈ ప్రాథమిక అంశాలను విశ్లేషిస్తే ఆమెలో హార్మోన్ల అసమతుల్యత, మానసిక ఒత్తిడి, భయం, ఆందోళన ఉందని భావించక తపపదు. ఆమె మంచి విద్యార్థి అనడంలో సందేహం లేదు. జిల్లాలో మొదటి ర్యాంకు తెచ్చుకున్న ఆమెలాంటి చాలమంది చదివే కాలేజిలో చదవడానికి భయపడుతుండవచ్చు. ఇప్పుడు తనకంటే బాగా చదివేవారు, తనతో సమానమైన వారితో పోటీపడవలసి ఉంటుందన్న సంకోచం ఆమెను భయానికి గుర్తి చేస్తుండవచ్చు. అందరు బాగ చదివే పిల్లలతో పోటీపడి ప్రథమ శ్రేణిలో నిలవడం కష్టమని ఆమె భావిస్తుండ వచ్చు. అలాగే గ్రామీణ ప్రాంతానికి చెందిన తాను చాల డబ్బున్న పిల్లల మధ్య ఉండటానికి సంకోచిస్తుండవచ్చు. వారితో సమానంగా బట్టలు, డబ్బు లేదన్న అంశం ఆత్మన్యూనతకు దారితీసి ఉండవచ్చు. ఆమె నిద్రాహారాలు తగ్గించి రాత్రి పగలు కష్టపడి చదివి ర్యాంకు తెచ్చుకుని ఉంటుంది. దీనివల్ల ఆమెలో దీర్ఘకాళిక ఒత్తిడి కొనసాగి డిప్రెషన్‌కు దారితీసి ఉండవచ్చు. ఇవన్నీ కలసి ఆమెలో పోటీ నుంచి తప్పుకునే మానసిక స్థితిని కల్పించి వుండవచ్చు. క్రీడాకారులుకూడ కొంతమంది క్లిష్టమైన సమయాలలో ఇలా వ్యవహరిస్తుంటారు. ఇలాంటి సమస్యను 'విత్ డ్రాయల్ సింద్రోమ్' అంటారు. అంటే ఉపసంహరించుకోవడం లేదా వెనుదిరిగి పారిపోయే మానసిక లక్షణం అన్నమాట. కాబట్టి అనుభవం ఉన్న సైకాలజిస్టును కలిసి కౌన్సెలింగ్ చేయించడం, ఉత్తమం. సైకాలజిస్టు అనునయంతో అన్ని విషయాలు రాబట్టి,విశ్లేషించి సమస్యలను తెలుసుకుంటారు. తగిన విధంగా మానసిక చికిత్స అందిస్తారు. ఆమెలో ఉన్న అనవసర భయాలను తొలగించి ఆత్మవిశ్వాసం కలిగిస్తారు. ఇక మీరు భావించినట్టు మంచి మార్కులు తెచ్చుకునే వారిలో మానసిక సమస్యలు ఉండవని భావించడం పొరపాటు. తెలివి తేటలు, మేథస్సుకు మానసిక సమస్యలకు సంబంధం లేదు. సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులు కూడ, డిప్రెషన్‌కు గురై ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. కాబట్టి తక్షణం ఆమెకు కౌన్సెలింగ్ చేయించండి. కొద్ది రోజులు ఆలస్యమైనప్పటికి మానసికంగా కోలుకున్న తరువాత కాలేజీకి పంపండి. లేదా ఐఐటి లాంటి పెద్దలక్ష్యం పెట్టుకోకుండా మీ మండలంలోని కాలేజికి పంపండి. అయినా కౌన్సెలింగ్ తప్పనిసరి అని గుర్తించండి. ❑

ఆధ్యాత్మికం

# కూలీ రెండు రూపాయలు



**సాయి సచ్ఛరితలోకనబడే** పేరు వామన్ గోండ్‌కర్. సాయిబాబా భిక్ష స్వీకరించిన ఐదు గృహాలలో ఒకటి. ఈయన గృహంలోనేరాధాకృష్ణమాయి కొంతకాలం నివసించింది. ఆమె అనేక సాయి మహిమలను ఈ గృహంలోనే చూపించింది. సాయిబాబా భిక్ష చేసే ఈ గృహం ద్వారా కొన్ని విశేషాలను గ్రహించవచ్చును. సాయిబాబా ఈ గృహాన్ని ఒక వైపు నుంచి ఎక్కి రెండవ వైపు నుంచి దిగాడు నిచ్చేన ద్వారా. అందువలన రాధాకృష్ణమాయికి జ్వరం తగ్గటం సాయి మహిమగా పేర్కొంటారు. ఇది ఒక వింత మార్గము,జలుబ్బును నయం చేసేందుకు. గృహన్ని ఎక్కటం, దిగటం ఒక నిచ్చెన ద్వారా చేశాడు సాయి. ఆ నిచ్చెన తెచ్చిన వ్యక్తికి అణానో, బేడో ఇవ్వక రెండు రూపాయలు ఇవ్వటం అందరినీ ఆశ్చర్య పరచింది. సాయి చెప్పారు 'సేవను ఉచితంగా ఎవరూ పొందరాదు. కష్టమునకు తగిన ప్రతిఫలాన్ని ఇవ్వాలి. ఇక్కడ తగిన ప్రతి ఫలము లేదా కూలీ అంటే, సేవ చేయించుకున్నవాడు ఆ సేవకు ఇవ్వ గలిగిన దానికంటే కొంచెం ఎక్కువగానే అనుకోవాలి. ఆ రెండు రూపాయల విషయంలోని అసలు రహస్యాన్ని శ్రీ శివనేశన్ స్వామి గారు తెలిపారు. ఆ నిచ్చెన తెచ్చినది వెంకూ షింపే కాంబ్లేకర్. అతనికి సంతానం లేదు. సాయి ఇచ్చిన రెండు రూపాయలను మహా ప్రసాదంగా స్వీకరించాడు. వాటిని పూజా మందిరంలో పెట్టుకుని పూజించాడు. రెండు రూపాయలు ఇద్దరి కుమారులకు ప్రతీక కాబోలు. ఇరువురు పుత్రులు జన్మించారు వెంకూషింపే కాంబ్లేకర్‌కే. అతని కోర్కె అలా తీర్చారు గోండ్కర్ గృహం ముందు రెండు రూపాయ లిచ్చి. సాయిబా కష్టానికి తగిన కూలీ నివ్వటమే గాక కాంబ్లేకర్ కోరుకున్ననను అతని ఇచ్చును నెరవేర్చాడు. ఈ సంఘటన జరిగింది వామన్ గోండ్కర్ ఇంటి వద్ద. గోండ్కర్ షిరిడీలో భూస్వామి. అతనే లెండీ బాగ్‌ను మారేశ్వర్ ప్రధాన్‌కు విక్రయించాడు సాయి బాబా కోసం. ప్రధాన్ దానిని సంస్థానానికి సమర్పిం చాడు. వామన్ గోండ్కర్ 15 మార్చి 1964న సమాధి చెందాడు. వామన్ గోండ్కన్ వలె సాయికి సేవ చేస్తూ భక్తులకు సహాయ పడుదుము గాక.

**- యం.పి.సాయినాథ్**



# వన్డే విక్టరీ జోష్‌తో మరో టి20 సిరీస్!

## నేటి నుంచి భారత్ విండీస్ మధ్య ఐదు టి20 సిరీస్


**ట్రినిడాడ్,ఆగస్టు 2:** ప్రయోగాలుచేసి మరీ విండీస్‌పై వన్డేసిరీస్ సొంతంచేసుకున్న టీమిండియా రెండురోజుల వ్యవధిలోనే మరో సిరీస్‌కు సిద్ధం అయింది. ఈసారి వెస్టిండీస్‌తో టి20 సిరీస్‌లో తలపడుతోంది. హార్దిక్ పాండ్య నాయకత్వంలోని భారత్ బరిలోని దిగుతుండగా కీలక ఆటగాళ్లను ఎంపికచేసుకుని మరీ విండీస్ సిద్ధం అయింది. కుర్రాళ్లకు సదవకాశం వచ్చిన ఈసిరీస్‌ను వినియోగించుకుంటే వచ్చే ఏడాది జరిగే పొట్టికప్ సంగ్రామంలో ఆడే అవకాశం వచ్చింది. ఇకకొత్తసిరీస్‌లో ఐదు టి20ల సిరీస్ వచ్చింది. యువ బౌలర్లు అర్షదీప్‌సింగ్; ఉమ్రాన్ మాలిక్, ఆవేశ్‌ఖాన్,ముకేష్‌కుమార్, చాహల్, రవిబిష్ణోయ్, అక్షర్‌పటేల్‌తోకూడిన భారతబౌలింగ్‌దళం బరిలోకి వస్తున్నది. రోవ్‌మన్‌పావెల్, కేల్ మేయర్స్, రోస్టన్‌ఛేజ్, హెట్‌మేయిర్, పూరన్, హోల్డర్ వంటి హేమాహేమీలైన టి20 బ్యాటర్లను తట్టుకుని పరుగులు కట్టడిచేయాలి. భారత్ వెస్టిండీస్‌లమధ్య టి20 సిరీస్ మ్యాచ్‌లు తొలిటి20 గురువారం జరుగుతుంది. రెండో టి20 ఆరోతేదీ, మూడు ఎనిమిది, నాలుగో టి20 12వ తేదీ ఐదో టి20 మ్యాచ్ ఆగస్టు 13 జరుగుతుంది.రాత్రి ఎనిమిది గంటలకు ఈమ్యాచ్‌లన్నీ ప్రారంభం అవుతాయి. ఇక భారత్ జట్టులో హార్ధిక్ పాండ్య, సూర్యకుమార్‌యాదవ్, ఇషాన్‌కిషన్, శుభ్‌మన్‌గిల్, యశస్విజైస్వాల్, తిలక్‌వర్మ,సంజుశాంసన్, అక్షర్‌పటేల్, చాహల్, అర్షదీప్‌సింగ్,ముకేష్‌కుమార్‌లుంటారని అంచనా. విండీస్‌నుంచి రోవ్‌మన్‌పావెల్, కేల్‌మేయర్స్, జాన్సన్ ఛార్లెస్, రోస్టన్ ఛేజ్,షిమ్రోఎన్ హెట్‌మెయర్, నికోలస్‌పూరన్; రొమారియో షెపర్డ్, ఒషానె థామస్, జాసన్ హోల్డర్, అకీల్ హుసేన్, అల్జారీజోసఫ్‌లను బోర్డునిర్ణయించింది.

# వన్డే ర్యాంకింగ్స్‌లో ఇషాన్, కుల్దీప్‌లు టాప్!

**ట్రినిడాడ్:** వెస్టిండీస్‌తో జరిగిన వన్డేసిరీస్‌ను 2:1తో టీమిండియా సాధించిన సంగతి తెలిసిందే. తాజాగా ఐసిసి బుధవారం ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో ఇషాన్‌కిషన్, కుల్దీప్ యాదవ్‌లు తన స్థానాలను మెరుగుపరుచుకున్నారు. బ్యాటింగ్ విభాగంలో ఇషాన్‌కిషన్ 43వ ర్యాంక్, బౌలర్లలో కుల్దీప్ 14వ ర్యాంకును సొంతంచేసుకున్నారు. విధ్వంసక ఓపెనర్ ఇషాన్ రెండో టెస్టు,మూడు వన్డేల్లో వరుసగా నాలుగు అర్ధసెంచరీలు కొట్టాడు. దాంతోఈ లెఫ్ట్ హ్యాండర్ 14 స్థానాలు ఎగబాకి 45వ ర్యాంకు సొంతంచేసుకున్నాడు. కుల్దీప్‌కూడా ఏకంగా 8స్థానాలు మెరుగుపడి 14వ ర్యాం కులో నిలిచాడు. ఈ సిరీస్‌లో కుల్దీప్‌మూడు వన్డేల్లోను ఏడు వికెట్లు తీసాడు.వన్డేసిరీస్‌లో రెండు, మూడు వన్డేలకు దూరంగా ఉన్న కోహ్లీ, రోహిత్‌లు ఒక్కో స్థానం కోల్పోయారు. అంతకుముందు టాప్10లో హిట్‌మ్యాన్ ఉంటే 11వస్థానం, 8వ స్థానంలో ఉన్న కోహ్లీ 9వ ర్యాంకుకు పడిపోయారు. ఇక బౌలింగ్ రాంకింగ్స్‌లో గాయంతో వన్డే సిరీస్‌కు దూరంఅయిన మహ్మద్‌సిరాజ్ ఒకస్థానం దిగజారి 677 పాయింట్లతోనాలుగో స్థానంలోనిలిచాడు. పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజం టాప్‌రాంక్ కాపాడు కున్నాడు. 886 పాయింట్లతో బాబర్ ఆజమ్ తొలిస్థానంలో ఉండగావండర్‌డుసెన్777 పాయింట్లతో రెండు,755 పాయింట్లతో ఫకర్‌జమాన్ మూడోస్థానంలో ఉన్నాడు. టీమిండియానుంచి శుభ్‌మన్‌గిల్ 724 పాయింట్లతో ఏడోస్థానంలో ఉన్నాడు. ఇకబౌలర్ల విభాగంలో జోష్ హేజిల్‌వుడ్ 705 పాయింట్లతో టాప్‌లో ఉంటే 686 పాయింట్లతో మిచెల్‌స్టార్క్, 682 పాయింట్లతో రషీద్‌ఖాన్‌లు రెండుమూడుస్థానాల్లో నిలిచారు.





# ఆస్ట్రేలియా ఓపెన్ సూపర్‌లో.. సింధు, ప్రణయ్,శ్రీకాంత్‌ల బోణీ

**సిడ్నీ:** భారత స్టార్ షట్లర్ పివిసింధు, ప్రణయ్; కిడాంబిశ్రీకాంత్‌లు ఆస్ట్రేలియా ఓపెన్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్నీలో బోణీచేసారు. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ తొలిరౌండ్‌లో మాజీ వరల్డ్ ఛాంపియన్ పివిసింధు 21-18, 21-13 తేడాతో భారత్‌కే చెందిన అష్మితా చాలిహాపై గెలుపొందింది. తనకంటే జూనియర్ అయిన అష్మితాపై పివిసింధు పూర్తి ఆధిపత్యం చెలాయించింది. రెండుగేమ్స్‌ను వరుసగా గెలిచి రెండోరౌండ్‌కు దూసుకువెళ్లింద.ఇ తొలిరౌండ్‌లో కాస్తపోరాడిన అస్మితా రెండో రౌండ్‌లో సింధు స్మాష్‌లైన్‌గేమ్‌కు చేతులెత్తేసింది. పురుషుల సింగడిల్స్‌లో ఆరోసీడ్ హెచ్‌ఎస్‌ప్రణయ్ 21-18, 16-21, 21-15 తేడాతో హాంకాంగ్ షట్లర్ లీచూక్‌యీని ఓడించాడు. ఈ విజయం కోసం ప్రణయ్ ఎక్కువ శ్రమించాడు. హాంకాంగ్‌ప్లేయర్ గట్టిపోటీ ఇవ్వడంతోమూడు గేమ్స్‌లోనూ ప్రణయ్ ఎంతోకష్టపడాల్సి వచ్చింది. రెండో గేమ్ ఓడినా మూడో గేమ్‌లో పుంజుకుని హాంకాంగ్ ప్లేయర్‌ను మట్టికరిపించాడు. ఇక మరో మ్యాయచ్‌లో కిడాంబి శ్రీకాంత్ 21-18, 21-7 తేడాతో జపాన్ ప్లేయర్ కేంటా నిషిమోటోను చిత్తుచేసాడు. శ్రీకాంత్ ఆడుతూ పాడుతూ ఈగేమ్ గెలిచాడు. ముందురోజు ప్రారంభం అయిన ఈ టోర్నీలో కామన్వెల్త్ గేమ్స్ రజత పతకధారులు డబుల్ షట్లర్లు పుల్లెల గాయిత్రి ట్రీసీ జాలీలు శుభారంభంచేసారు. 17వ ర్యాంకర్ గాయత్రి ట్రీసా 21-16, 21-17 తేడాతో 29వ ర్యాంకర్ కేథరిన్ చోయిజోసెపైన్‌వు జోడీని మట్టికరిపించారు.

# వర్సిటీ గేమ్స్‌లో అథ్లెట్ పరుగు విడియో వైరల్!




**బీజింగ్:** చైనాలో జరుగుతున్న వేసవి వరల్డ్ యూనివర్సిటీగేమ్స్‌లో మహిళల 100 మీటర్ల రేసు విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. కొత్త రికార్డులేమీ కాదు కానీ ఈ టోర్నీలో ఒక అథ్లెట్‌ప్రదర్శన విస్తుపోయేలాచేసింది. అంతర్జాతీయ టోర్నీలో పాల్గొన్న ఈ అథ్లెట్ కనీస పోటీ కూడా ఇవ్వలేదు. నిబంధనల ప్రకారం ఆటకు ముందు వార్మప్ మూవ్‌మెంట్స్‌కూడా చేయ లేకపోయింది. ఆమెప్రవర్తన అక్కడున్నవారిని ఆశ్చర్యపోయేలాచేసింది. చెంగ్డూవేదికగా జరుగుతున్న 31వ సమ్మర్ వరల్డ్‌వర్సిటీగేమ్స్ జరుగుతున్నాయి.మహిళల 100 మీటర్ల రేస్ నిర్వహించగా సోమాలియా తరపున నస్రా అబుకర్ ఆలీ అనే అథ్లెట్‌పాల్గొంది. రేసుప్రారంభానికి ముందు ఆటగాళ్లంతా పోటీకి సిద్ధం అవుతూ వార్మప్‌మూవ్‌మెంట్స్ చేస్తుంటే నస్రా వాటిని చేయలేకపోయింది. ఈ పోటీకి ఆమె ఏమాత్రం ఫిట్‌గా లేదు. ప్రారంభం కాగానే అథ్లెట్లు చిరుతల్లా దూసుకుపోతుంటే నస్రా మాత్రం చాలా నిదానంగా పరిగెత్తుతూ కనిపించింది. మిగిలినవారంతా 12 సెకన్లలోపే రేసును పూర్తిచేస్తే నస్రామాత్రం పార్కులో పరుగెడుతున్నట్లు బాధ్యతా రాహిత్యంగా ఉంది. ఈరేస్ వీడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయింది. కాగా ఈ అథ్లెట్ నస్రా సోమాలియా అథ్లెటిక్ ఫెడరేషన్ అధ్యక్షుడు మేనకోడలు కావడం ఈ వివాదానికి మరింత ఆజ్యంపోసింది. బంధుప్రీతి కారణంగానే కనీస అర్హతకూడా లేని ఈమెను పోటీలకు ఎంపికచేసారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి.

# భద్రత రీత్యా భారత్ పాక్ మ్యాచ్ రీషెడ్యూల్!




**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా అక్టోబరునుంచి ప్రారంభం అవుతున్న వన్డేప్రపంచకప్ కోసం అన్ని జట్లు సిద్ధం అవుతున్నాయి. భారత్ పాక్ మ్యాచ్‌తేదీపై మాత్రం ఇప్పటికీ అనిశ్చితి కొనసాగుతోంది. భద్రతా కారణాల రీత్యా ఈమ్యాచ్ తేదీ మార్పుపై బిసిసిఐ, ఐసిసి అధికారిక ప్రకటన చేస్తాయని తెలుస్తోంది. తేదీమార్పుపై అటు పాక్‌క్రికెట్‌బోర్డుకూడా అంగీకరించినట్లు తెలుస్తోంది. ముందుగా విడుదలచేసిన షెడ్యూలుప్రకారం భారత్ పాక్ మ్యాచ్ అక్టోబరు 15న అహ్మదాబాద్ వేదికగా జరగాలి. అయితే నవరాత్రి ఉత్సవాల ప్రారంభంరోజునే ఈమ్యాచ్ ఉండటంతో భద్రతా సంస్థలు మ్యాచ్‌తేదీనిమార్చాలని బిసిసిఐకి సూచించాయి. దీనితో మ్యాచ్‌తేదీని ఒకరోజు ముందుకు అంటే 14వ తేదీకి మార్చాలని నిర్ణయించినట్లు సమాచారం. పిసిబి కూడా ఈ తేదీకి అంగడీకరించింది. పాకిస్థాన్ తలపడే రెండు మ్యాచ్‌ల తేదీలమార్పులకు సంబంధించి ఐసిసి, బిసిసిఐ చేసినప్రతిపాదనలకు పిసిబి అంగీకరించిందని తెలుస్తోంది. అక్టోబరు 14న తెలోమ్యాచ్ అంతకుముందు శ్రీలంకతోజరిగే మ్యాచ్ తేదీ కూడా మార్చాలనినిర్ణయించినట్లు సమాచారం. బాబర్ ఆజమ్ సేనశ్రీలంకతో హైదరాబాద్‌లో అక్టోబరు 12న మ్యాచ్ ఆడాలి. అయితే మొదటిమ్యాచ్ తేదీ మారుతుండటంతో ఈమ్యాచ్‌ను కూడా రెండురోజులముందుకు అంటే అక్టోబరు పదవ తేదీకి జరుపుతారని సమాచారం. దీనితో భారత్‌తోమ్యాచ్‌కుముందు పాకిస్థాన్‌కు మూడు రోజుల వ్యవది లభిస్తుంది. రెండుమ్యాచ్‌ల తేదీలను మార్చేందుకు ఐసిసి, బిసిసిఐలు పిసిబిన ఇసంప్రదించాయి. మరికొన్ని జట్లుకూడా మ్యాచ్‌లను రీషెడ్యూలుచేయాలనికోరుతున్నాయి. దీనితో త్వరలో అప్‌డేటెడ్ షెడ్యూలును ప్రకటించేందుకు బిసిసిఐ సిద్ధం అవుతోంది.

# వాణిజ్యం

# స్టాక్ మార్కెట్లకు ఫిట్చ్ రేటింగ్స్ ఎఫెక్ట్

**ముంబై, ఆగస్టు 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లతో పాటు దేశీయ మార్కెట్ సూచీలు భారీగా పతనమయ్యాయి. అమెరికా సార్వభౌమ రేటింగ్‌ను ఫిట్చ్ రేటింగ్ ఏజెన్సీ తగ్గించడం ఇందుకు కారణం. ఎఎఎగా ఉన్న రేటింగ్‌ను ఎఎప్లస్‌కు తగ్గించడంతో పాటు రానున్న మూడేళ్లలో అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థ మరింత క్షీణిస్తుందని సంకేతాలిచ్చింది. పెరుగుతున్న రుణ భారాన్ని ఇందుకు కారణంగా చూపింది. 2011లోనూ ఇలానే స్టాండర్డ్ అండ్ పూర్ రేటింగ్ ఏజెన్సీ అమెరికా రేటింగ్‌ను తగ్గించింది. అప్పట్లో ప్రపంచ మార్కెట్లూ ఇలానే స్పందించాయి. ఇప్పుడూ అదే తరహాలో స్పందించడంతో సూచీలు పతనమయ్యాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్లు సహా దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలూ నష్టాల బాటపట్టాయి. దేశీయ సూచీల నష్టానికి కొన్ని ఇతర కారణాలూ తోడయ్యాయి. మొత్తానికి ఫిట్చ్ ఎఫెక్ట్‌తో సెన్సెక్స్ ఓ దశలో 1000కిపైగా నష్ట పోయింది. తర్వాత కోలుకుంది. ఆసియా మార్కెట్లన్నీ నష్టాల్లో ముగియగా, యూరోపియన్ మార్కెట్లు కూడా నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఉదయం 66,064.41 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కొనసాగించింది. ఓ దశలో వెయ్యికిపైగా పాయింట్లు క్షీణించి 65,431.68 వద్ద కనిష్టానికి చేరింది. చివరికి కాస్త కోలుకుని 676.53పాయింట్లు నష్టపోయి 65,782.78 పాయింట్లవద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 207 పాయింట్లు క్షీణించి 19,526.55 పాయింట్ల వద్ద నిలిచింది. నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా మినహా మిగిలిన అన్ని షేర్లూ క్షీణించాయి. దలాల్ స్ట్రీట్‌లో గత కొన్ని రోజులుగా విదేశీ ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగుతున్నారు. మంగళవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో రూ.93 కోట్ల విలువైన షేర్లను విక్రయించినట్లు డేటా చెబుతోంది.



# కింగ్‌ఫిషర్‌తోనే మాల్యా పతనం: కిరణ్ మజుందార్

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** ప్రముఖ పారిశ్రామికవేత్త విజయ్ మాల్యా గురించి తెలియని వారు చాలా తక్కువ మందే ఉంటారు. ఎందుకంటే బ్యాంకులకు రూ.9వేల కోట్లకుపైగా రుణాలు ఎగేసి, విదేశాలకు పారిపోయిన వ్యక్తిగా ఆయన ఆరోపణలు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం బ్రిటన్‌లో తలదాచుకుంటున్న ఆయన్ను భారత్‌కు తీసుకు వచ్చే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడిగా ఆయనపై ముద్ర పడింది. దీనంతటికీ కారణం ఆయన స్థాపించిన కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ అనే చెప్పుకోవాలి. 2008 వరకు విజయ్ మాల్యా దేశంలో లిక్కర్ కింగ్‌గా గొప్ప పేరు ప్రఖ్యాతులు పొందిన వ్యాపారవేత్త. మెక్ డొవెల్, యునైటెడ్ బ్రూవరీస్ సంస్థలకు అధినేతగా ఉన్నారు.



కానీ చివరకు వ్యాపారాలన్నీ అమ్ముకుని, కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ మూసేసుకుని విదేశానికి పారిపోయే పరిస్థితికి దారి తీసిన కారణాన్ని మరో ప్రముఖ వ్యాపారవేత్త బయోకాన్ చైర్ పర్సన్ కిరణ్ మజుందార్ షా వెల్లడించారు. జెరోదా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహించిన పాడ్ కాస్ట్‌లో తన అభిప్రాయాలను ఆమె పంచుకున్నారు. మాల్యా తనకు మంచి స్నేహితుడిగా ఆమె పేర్కొన్నారు. తనను సోదరిగా ఆయన పిలిచే వారని చెప్పారు. యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ అధినేతగా ఉన్న మాల్యా కొత్త వ్యాపారాల్లో ప్రయత్నాలు చేశారని, ఆ క్రమంలో 2003లో కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ స్థాపించడమే ఆయన చేసిన పెద్ద తప్పు అని కిరణ్ మజుందార్ షా పేర్కొన్నారు. 2008లో ఎయిర్ డెక్కన్‌ను కొనుగోలు చేసిన తర్వాత నుంచి మాల్యా పతనం మొదలైనట్లు చెప్పారు. 'వేగంగా అంతర్జాతీయ సర్వీసుల్లోకి వెళ్లడమే పెద్ద తప్పిదం. ఎయిర్ డెక్కన్‌ను కొనుగోలు చేసిన నాటి నుంచి ఆయన సామ్రాజ్య క్షీణత మొదలైంది. ఎయిర్‌లైన్స్ ఆర్థికంగా లాభసాటి కాలేదు. బీర్ వ్యాపారం వెలిగిపోతోంది. దానికే పరిమితమై ఉంటే అతడు ఇప్పటికీ గొప్ప విజయవంతమైన వ్యాపారవేత్తగా కొనసాగే వారు అని కిరణ్ మజుందార్ షా వివరించారు.

# క్షీణించిన అమెరికా క్రెడిట్ రేటింగ్స్

**వాషింగ్టన్, ఆగస్టు 2:** అమెరికా ఆర్థిక పరిస్థితి ఏ మాత్రం బాగో లేదు. చైనా తర్వాత యుఎస్ పరిస్థితి సన్నగిల్లిందని రేటింగ్ ఏజెన్సీ చర్యలు హెచ్చరిస్తున్నాయి. ఇది నిజంగా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థకు షాకింగ్ న్యూసే. ప్రముఖ రేటింగ్ సంస్థ ఫిట్చ్ అమెరికా క్రెడిట్ రేటింగ్ తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఇటీవలి సంవత్సరాల్లో యుఎస్ ఆర్థిక, రుణాల పరిస్థితి మరింత దిగజారిందని ఏజెన్సీ పేర్కొంది. 2011 తర్వాత అమెరికా క్రెడిట్ రేటింగ్ పడిపోవడం ఇదే తొలిసారి. ఈ క్రమంలో ఫిట్చ్ అమెరికా రేటింగ్‌ను ఎఎఎ నుంచి ఎఎప్లస్‌కి తగ్గించింది. పెరుగుతున్న అప్పుల భారం దృష్ట్యా తాజా తగ్గింపు జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అమెరికా అప్పులు జిడిపిలో 98శాతంగా ఉన్నాయి. గత 20యేళ్లలో అమెరికాలో పాలనా స్థితి మరింత దిగజారిందని ఫిట్చ్ పేర్కొంది. ఫిట్చ్ అనేది దేశాలు లేదా కంపెనీల క్రెడిట్ యోగ్యతను అంచనా వేసే ప్రపంచం లోని మూడు ప్రధాన స్వతంత్ర ఏజెన్సీల్లో ఒకటి. అయితే యుఎస్ ఆర్థిక మంత్రి జానెట్ యెల్లెన్ దీనిని ఏజెన్సీ తాజా చర్యను ఏకపక్షమైనదిగా పేర్కొన్నారు. 2018-2020 మధ్యకాలానికి సంబంధించిన పాత డేటా ఆధారంగా ఏజెన్సీ ఈ రేటింగ్‌ను ఇచ్చిందని ఆయన అన్నారు. రానున్న కాలంలో రేటింగ్ మరింతగా దిగజారే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పెట్టు బడిదారులు క్రెడిట్ రేటింగ్‌లను ఇన్వెస్ట్‌మెంట్ నిర్ణయాలు తీసుకోవటానికి బెంచ్‌మార్క్‌గా పరిగణిస్తారు. కంపెనీ లేదా ప్రభుత్వ సాధనాల్లో డబ్బు పెట్టుబడి పెట్టడంలో ఎంత రిస్క్ ఉంటుందో ఇది చూపిస్తుంది. యుఎస్ ప్రభుత్వ సాధనాల్లో పెట్టుబడి పెట్టడం సురక్షితమైనదిగా పరిగణించబడుతుంది. ఎందుకంటే దాని ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోని అతిపెద్ద పరిమాణాన్ని కలిగిఉంది. ఇతర దేశాల కంటే స్థిరంగా ఉంది. అయితే ఈ యేడాది ప్రభుత్వం తీసుకున్న రుణంపై భారీ రాజకీయ ప్రతిష్టంభన నెలకొంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ దిగజారితే అది పరోక్షంగా ప్రపంచదేశాల ఆర్థికాలను దెబ్బతీస్తుంది.




# ఇండిగో నికరలాభం రూ.3091 కోట్లు

**ముంబై,ఆగస్టు 2:** దేశీయ విమానయాన సంస్థ ఇండిగో అత్యధిక లాభాలను నమోదుచేసింది. మొదటి త్రైమాసికంలో రూ.3091 కోట్ల నికరలాభం ఆర్జించింది. రాబడులు కూడా 30శాతం పెరిగాయి. క్రమానుగతంగా లాభాలు 236శాతం లాభాలు ఆర్జించాయి. అంతకుముందు ఆర్థికసంవత్సరంలో ఇదే కాలంలో చౌకధరల విమానయానసంస్థ 1064.2 కోట్లనష్టం చవిచూసింది. ఏడాది గడిచేసరికి ఒక్కసారిగా లాభాల్లోకి దూసుకువచ్చింది. అదేవిధంగా మార్చి త్రైమాసికంలలో నికరలాభం కూడా 236శాతం పెరిగింది. 919.8 కోట్ల మేర నమోదయి లాభం ఒక్కసారిగా రూ.3091 కోట్లకు చేరింది. టికెట్ల ధరలు పెంచడం, పోటీ నీరసించడంతో ఇండిగో నికరంగా 16,683 కోట్ల అమ్మకాలుచేసింది. గత ఏడాదితోపోలిస్తే 29.7శాతం వృద్ధిని నమోదుచేసింది. 12,855.3కోట్లు గత ఏడాది తొలిత్రైమాసికంలో నమోదుచేసింది. మార్చి త్రైమాసికంతో పోలిస్తే 17.8శాతం పెరిగింది. ఇక రాబడులపరంగాచూస్తే 17160 కోట్లరూపాయలు ఆర్జించింది. నిర్వహణ పనితీరు, సేవల అమలు, మార్కెట్‌సానుకూల పరిస్థితులే రాబడులను పెంచినట్లు సిఇఒ పీటర్ ఎల్బర్స్ వెల్లడించారు. అంతేకాకుండా ఈత్రైమాసికంలోనే కొత్తగా 500విమానాలను ఆర్డర్‌చేసామని సిఇఒ తెలిపారు.

# హార్లే డేవిడ్‌సన్ ధరలు పెంపు!




**ముంబై, ఆగస్టు 2:** హార్లే డేవిడ్‌సన్ ప్రియులకు భారీ షాక్. హీరో మోటోకార్ప్ హార్లే డేవిడ్‌సన్ బైక్స్ లేటెస్ట్ బైక్ ధరలను భారీగా పెంచేసింది. ఏకంగా రూ.,10,500మేర ధరలను పెంచింది. ఈ పెరుగుదల అన్ని వేరియంట్లకు వర్తిస్తుందని హీరోమోటోకార్ప్ ధృవీకరించింది. ధర పెంపు తర్వాత, హార్లే డేవిడ్‌సన్ ఎక్స్ 440 బైక్ ధర రూ.2,39,500 నుంచి ప్రారంభమవుతుంది. ప్రస్తుత ప్రారంభ ధర ఆగస్టు 3 వరకు అందుబాటులో ఉంటుంది. ఆసక్తి గల కొనుగోలుదారులు రూ.5వేల టోకెన్ మొత్తాన్ని చెల్లించి బైక్‌ను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు. హీరో మోటోకార్ప్ గత నెలలో విడుదల చేసిన హార్లే డేవిడ్‌సన్ ఎక్స్ 440 కొత్త ధరను ప్రకటించింది. హీరో మోటోకార్ప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నిరంజన్ గుప్తా మాట్లాడుతూ, హార్లీ డేవిడ్‌సన్ ఎక్స్ 440 ప్రారంభించినప్పటి నుంచి మంచి ఆదరణ లభించిందనీ, ఆన్‌లైన్ బుకింగ్‌ల తదుపరి విండోకు వర్తించే కొత్త ధరను ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. హీరో మోటో భాగస్వామ్యంతో, అమెరికా ప్రీమియం ఆటోమొబైల్ హార్లే డేవిడ్‌సన్ భారత మార్కెట్‌లో తన పోర్ట్‌ఫోలియోను అందుబాటులోకి తెస్తోంది. డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతున్నట్లు హీరో మోటోకార్ప్ ధృవీకరించింది.

# బిఎఫ్ఎస్ఐ రంగాల్లో లాభాల వృద్ధి

## మోతీలాల్ ఓస్వాల్ అంచనా

**ముంబై, ఆగస్టు 2:** దేశంలోని బ్యాంకింగ్, ఫైనాన్స్, సర్వీసెస్ రంగాల పనితీరు అంచనాలకు అనుగుణంగానే ఉందని ప్రముఖ ఆర్థికసేవల సంస్థ మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ ప్రకటించింది. దేశీయ బ్రోకరేజి సంస్థ ఈ త్రైమాసికంలో ఈ రంగాల సేవలు 120 విభిన్న కంపెనీల సేవలను పరిగణనలోనికి తీసుకుని అంచనా వేసింది. వీటి అంచనాలు ఏటికేడాది చొప్పున చూస్తే 47శాతం పెరిగినట్లు వివరించింది. నిఫ్టీ 12 నెలల గరిష్టంగాను, ఐదు శాతం డిస్కౌంట్‌లో సుదీర్ఘ కాలంపు సగటులో నడిచినట్లు మోతీలాల్ ఓస్వాల్ వివరించింది. ప్రత్యేకించి బిఎఫ్ఎస్ఐ, ఆటో రంగాలు 42 శాతం వార్షిక వృద్ధితో ఉన్నాయి. ఆటోమొబైల్ రంగం 10,200 కోట్లు లాభాలు ఆర్జించింది. అదే గత ఏడాది తొలి త్రైమాసికంలో 2900 కోట్లు నష్టం చవిచూసింది. నిఫ్టీ 50సూచీలో ఉన్న 43 కంపెనీలు 43శాతం లాభాల్లో వృద్ధిని నమోదు చేసాయి. టాటామోటార్స్ బిపిసిఎల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకులున్నాయి.




బ్యాంకుల రాబడుల వృద్ధి కూడా స్థిరంగా ఉంది. యూనియన్ బ్యాంకు 15 బేసిస్ పాయింట్లు పెరిగినట్లు మోతీలాల్ ప్రకటించింది. ఇక ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలపరంగా చూస్తే గత ఏడాది నుంచి చూస్తే మొదటి త్రైమాసికంలో రూ.24,300 కోట్లు లాభదాయకతను నమోదు చేసాయి. అంతకుముందు ఏడాది ఇదేకాలంలో రూ.8300 కోట్లు నష్టం చవిచూసిన కంపెనీలు ఈ సారి లాభాలు పెంచుకోగలిగాయి. ఇక ఐటి సేవలరంగపరంగా కంపెనీల పనితీరు నీరసించింది.

# ఆటో సేల్స్ రివర్స్‌గేర్!

**ముంబై, ఆగస్టు 2:** దేశీయంగా ఆటో అమ్మకాలు జులైలో నెమ్మదించాయి. మారుతి సుజుకీ, హ్యుందాయ్ మోటార్స్ కంపెనీల విక్రయాలు ఒక అంకె వృద్ధికి పరిమితమయ్యాయి. మారుతి సుజుకీ గత ఆర్థిక సంవత్సరం జులైలో మొత్తం 1,75,916 వాహనాలను విక్రయించగా, జులైలో ఈ సంఖ్య స్వల్పంగా 3శాతం పెరిగి 1,81,630 యూనిట్లకు చేరింది. 'ఈ జులైలో మా ఎస్‌యువి అమ్మకాలు 42,620 యూనిట్లు. కేరళ ఓనమ్ పండుగతో ప్రారంభం కానున్న పండుగ సీజన్ నుంచి ఆటో పరిశ్రమ అమ్మకాల్లో వృద్ధి ఆశించవచ్చు' అని కంపెనీ మార్కెటింగ్ సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శశాంక్ శ్రీవాస్తవ తెలిపారు. హ్యుండాయ్ మోటార్స్ ఇండియా ఈ జులైలో 66,701 యూనిట్లను విక్రయించింది. గతేడాది ఇదే ఏప్రిల్‌లో అమ్మిన 63,851 వాహనాలతో పోలిస్తే నాలుగు శాతం అధికం. 'స్పోర్ట్ యుటిలిటీ వెహికల్ వాహనాలకు డిమాండ్ లభించడంతో జులైలో దేశీయంగా 60వేలకుపైగా అమ్మకాలను సాధించగలిగాము' అని కంపెనీ సిఒఒ తరుణ్ గార్గ్ తెలిపారు.



టాటా మోటార్స్ స్వల్పంగా అమ్మకాలు తగ్గాయి. గతేడాది జులైలో 81,790 వాహనాలను విక్రయించగా, ఈ జులైలో నాలుగుశాతం తగ్గుదలతో 80,633 యూనిట్లకు పరిమితమయ్యాయి. మహీంద్రా అండ్ మహీంద్రా అమ్మకాల్లో 18శాతం వృద్ధి సాధించింది. గతేడాది జులైలో మొత్తం 56,148 యూనిట్లకు విక్రయించగా, ఈ జులైలో 66,124 వాహనాలను అమ్మింది. ముఖ్యంగా ప్యాసింజర్ విభాగంలో 29శాతం వృద్ధిని నమోదు చేసింది. ద్విచక్ర వాహన విక్రయాలకు డిమాండ్ కొనసాగడంతో చెప్పుకోదగిన స్థాయిలో విక్రయాలు జరిగాయి. బజాజ్ ఆటో 10శాతం తగ్గుదలను నమోదు చేసింది. రాయల్ ఎన్‌ఫీల్డ్ 12శాతం, హీరోమోటోకార్ప్ 32శాతం, టివిఎస్ మోటార్స్ 4శాతం అమ్మకాలు చొప్పున పెరిగాయి. మొత్తంగా వార్షిక ప్రాతిపదికన ప్యాసింజర్ వాహనాల విక్రయాలు 3శాతం స్వల్ప పెరుగుదల నమోదు చేశాయి. ఈ జులైలో వీటి విక్రయాలు 3,52,492 యూనిట్లకు చేరాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.